ప్రకటనల కోసం సంప్రదించండి
9848328698


తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 22.03.2024 | సంపుటి : 10 సంచిక : 252 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
RNI NO.APTEL / 2013 /50370
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి ఇది ప్రజల చానల్
JANAMSAKSHI TV


# బడిదొంగ టీచర్లు

## డుమ్మా ఉపాధ్యాయులతో ప్రభుత్వ విద్యావ్యవస్థకు తీవ్రనష్టం



**'జనంసాక్షి' పరిశీలనలో సుమారు 25-30శాతం మంది తీరిది**

**చిట్టీలు, రియల్ఎస్టేట్, పార్ట్‌నర్‌షిప్, దందాలపైనే మక్కువ**

**పలుచోట్ల ఇతరులను పెట్టి అధికారులను మేనేజ్ చేస్తున్న వైనం**

**కాంగ్రెస్ సర్కార్ సీరియస్‌గా దృష్టిపెట్టి 'దొంగ' టీచర్లను ఏరిపారేయాలి**

నెట్‌వర్క్ యంత్రాంగం / జనంసాక్షి: సర్కారు విద్యను బలోపేతం చేస్తాం.. ప్రతి విద్యార్థికీ విద్యాఫలాలు అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఏ పాలకులైనా ఊకదంపులు ఉపన్యాసాలివ్వడం తెలిసిందే. అందులో భాగం గా టీచర్లను భర్తీచేసి సర్కారు బడులను కార్పొరేట్ విద్యావ్యవస్థలకు దీటుగా తీర్చిదిద్దుతామని స్టేట్‌మెంట్లు తరచూ వస్తూంటాయి. ఈ ప్రకటనలు వెలువడినన్ని క్షణాలు పేద, మధ్య తరగతి ప్రజానీకంలో ఆశలు చిగురింపజేసినా ఉపాధ్యాయుల తీరుతో కథ మళ్లీ మొదటికొస్తుందనే చెప్పాలి. విద్యార్థులకు నిత్యం వెన్నంటి ప్రోత్సహించాల్సిన టీచర్లు సొంత కార్యకలాపాల మోజులో పడి తమ కర్తవ్యాన్ని విస్మరిస్తున్నారు. 'జనంసాక్షి' చేసిన పరిశీలనలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25 నుంచి 30 శాతం మంది ప్రభుత్వ టీచర్లు వివిధ వ్యాపారాల్లో తలమునకలై ఉన్నారు. తమ సబ్జెక్టులను కూడా పూర్తిచేయకుండా మమ అనిపిస్తున్నారు. బెల్లు కొట్టక ముందే ఇంటిగంట వినిపించి పాఠశాల నుంచి పరుగులు పెడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రమారమి 27వేల పాఠశాలలుండగా.. ప్రైమరీ, జెడ్పీహెచ్‌ఎస్ స్కూళ్లల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో కొందరు అధిక సంపాదనకు అలవాటు పడ్డారు. కరీంనగర్, నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్ సహా ఇతర జిల్లాలు, మండలాల్లోనూ పలువురు టీచర్లే లక్షల రూపాయల చిట్టీల దందా నడుపుతున్నారు. వాటిలో సభ్యులను చేర్చుకోవడం, దానిని నిర్వహణ చేయడంపైనే దృష్టిసారించి ప్రథమ కర్తవ్యమైన బోధనను పక్కదారి పట్టిస్తున్నారు. భూముల అమ్మకం, కొనుగోలు వ్యాపారాల్లోనూ తలదూర్చి సెకండ్ ఇన్‌కమ్ పొందుతున్నారు. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్లలో ప్లాట్లు అమ్మేందుకు సేల్స్‌మెన్లుగా

మిగతా 2లో..

ప్రపంచంలో ఎన్ని వృత్తులున్నా వారి తయారుచేసేది ఉపాధ్యాయ వృత్తే.. అందుకే నాకు గౌరవం అన్నారు అబ్దుల్ కలాం. ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే దానికి ఆధారమైన దారం గురువు అని సర్వేపల్లి ఉద్బోధించారు. సమాజంలో ఉపాధ్యాయులకున్న విలువ మరే ఉద్యోగికి ఉండదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇదంతా నాణేనికి ఒకవైపు..! తెలంగాణ రాష్ట్ర విద్యావ్యవస్థలో వర్తమానంలో జరుగుతున్న పరిస్థితులు సర్కారు పాఠశాలలనే ప్రశ్నార్థకంలో పడేస్తున్నాయి. వేలు, లక్షల రూపాయల వేతనాలు పొందుతున్న ఉపాధ్యాయులు (టీచర్లు) మెరుగైన విద్యాబోధనను తోసిరాజని చర, స్థిరాస్తులను ప్రోదిచేసుకోవడంపై దృష్టిపెట్టారు. శ్రేష్టమైన సమాజాన్ని తీర్చిదిద్దేందుకు దోహదపడాల్సిందిపోయి, పిల్లలకు పాఠాలు చెప్పకుండా కొంతమంది బోధకులు సైడ్ బిజినెస్‌ల మీద పడటం విద్యార్థుల భవితను ఆందోళనలో పడేస్తోంది. ఉన్నతాధికారులతో మచ్చికగా ఉంటూ రెండుచేతులా 'మనీ' చేసుకుంటున్నట్టు బహిరంగంగానే స్పష్టమవుతోంది.



**మల్కాజ్‌గిరి,కొడంగల్‌లను**

# మోడల్ నియోజకవర్గాలుగా అభివృద్ధి చేస్తాం:సీఎం రేవంత్

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేశారు

హోలీ పండగలోపు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటిస్తాం

మల్కాజిగిరి నుంచే కేసీఆర్ పతనం:సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ఎట్టి పరిస్థితుల్లో మల్కాజిగిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.తాను సీఎంగా ఉన్నానంటే.. ఆ గొప్పతనం మల్కాజిగిరి కార్యకర్తలదేనన్నారు. ఆనాడు కొందరు నాయకులు అమ్ముడుపోయినా.. కార్యకర్తలు భుజాలపై మోసి గెలిపించి తనను దిల్లీకి పంపించారని గుర్తు చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి గురువారం సమావేశమయ్యారు."దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి. నాటి గెలుపు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసింది. కేసీఆర్ పతనం 2019లో మల్కాజిగిరి నుంచే మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. 100 రోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేశాం. మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిది. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం. మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా.. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కావాలన్నా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలి.అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా తుపాను వచ్చినట్లు గెలిచినా.. మల్కాజిగిరి

మిగతా 2లో..

# కేజ్రీవాల్ అరెస్ట్

**ఢిల్లీ సీఎంను ఆయన నివాసంలోనే ప్రశ్నించిన ఈడీ**

**అనంతరం అదుపులోకి తీసుకున్నట్లు ప్రటకన**



న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ మద్యం కేసులో ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో విచారణకు హాజరు కావాలని ఇప్పటి వరకూ తొమ్మిదిసార్లు కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు సమన్లు జారీ చేసినా ఆయన హాజరు కాలేదు. ఒక కుంభకోణం కేసులో సీఎం పదవిలో ఉండగానే ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన తొలి రాజకీయ నేత అరవింద్ కేజ్రీవాల్ కావడం ప్రాధాన్యం సంతరించుకున్నది. ఈ కేసులో ఇది నాలుగో అరెస్ట్.ఈ కేసులో ఇప్పటి వరకూ ఆప్ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, తదితరులను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కేజ్రీవాల్ ను రెండున్నర గంటల పాటు ఆయన నివాసంలోనే ఈడీ అధికారులు ప్రశ్నించారు. కాగా,



మిగతా 2లో..



## ఈ దశలో ఈసీ నియామకంపై స్టే ఇవ్వలేం

**జోక్యం చేసుకుంటే గందరగోళానికి దారితీయగలదు**

**కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం తప్పని భావించలేం**

**పిటిషన్లపై విచారణలో ధర్మాసనం వెల్లడి**

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఇసిల నియామకం అంశంలో స్టే ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించింది. ఇద్దరు కమిషనర్ల నియామకాన్ని కూడా తప్పుపట్టలేమని తేల్చి చెప్పింది. లోక్‌సభ ఎన్నికల ముందు ఈసీల నియామకం అంశం చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం నూతనంగా తీసుకొచ్చిన చట్టాన్ని నిలిపివే

మిగతా 2లో..

# ధరణి అక్రమాలను బయటపెడతాం

**పోర్టల్‌పై త్వరలోనే శ్వేతపత్రం విడుదల: మంత్రి పొంగులేటి**



హైదరాబాద్(జనంసాక్షి): ధరణి ద్వారా జరిగిన అక్రమాలన్నింటినీ ఆధారాలతో సహా బయటపెట్టి, శ్వేత పత్రం విడుదల చేస్తామని రాష్ట్ర రెవె న్యూ, సమాచార శాఖల మంత్రి పొం గులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.గత సర్కారు ధరణిని రహస్య డాక్యుమెంట్‌గా చూసిందని, తమ ప్రభుత్వం ఏదీ దాచిపెట్టదని స్పష్టం చేశారు. ధరణిలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విషయాలను తొలగించి.. మంచి వాటిని కొనసాగిస్తామన్నారు. గురువారం మీడియా ప్రతినిధులతో మంత్రి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రిజిస్ట్రేషన్లశాఖను కూడా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ సమస్య నుంచి బయట పడ్డామని, మంచి నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసే ప్రసక్తే లేదన్నారు. మీడియా అకాడమీ ఛైర్మన్‌తో చర్చించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా తెలంగాణలో 14 స్థానాలు గెలుస్తుందని, ఇప్పు డున్న పరిస్థి తుల్లో భారాసకు ఒక టో, రెండో వస్తే గొప్ప అని వ్యా ఖ్యానించారు. కాగా పార్లమెంట్ ఎన్నికల తర్వాత మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఏకనాథ్ షిండేగా అవుతారని కొంత మంది సోషల్ మీడియా ఇంటర్వ్యూల్లో ప్రచారం

మిగతా 2లో..



## ఈసీకి ఎన్నికల బాండ్ల నంబర్లూ అందించిన ఎస్బీఐ

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఎలక్టోలర్ బాండ్స్ విషయంలో భారతీయ స్టేట్ బ్యాంక్ కీలక ముందడుగు వేసింది. ఎలక్టోరల్ బాండ్ల పూర్తి డేటాను ఎస్బీఐ గురువారం ఎన్నికల సంఘానికి అందించింది.ఎలక్టోరల్ బాండ్ల నెంబర్స్‌ను గతంలో ఈసీకి ఎస్బీఐ అందించలేదు. దీంతో సుప్రీంకోర్టు ఎస్బీఐపై సీరియస్ అయి.. మార్చి 21వ తేదీలోగా నెంబర్లతో సహా పూర్తి వివరాలు అందించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈసీకి ఎస్బీఐ లక్టోరల్ బాండ్ల నెంబర్లను అందించింది. ఎస్బీఐ అందించిన ఈ డేటా ద్వారా.. ఏ దాత ఏ రాజకీయ పార్టీకి ఎంతెంత విరాళాలు అందించారో

మిగతా 7లో..

# వడగళ్లవాన వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**ఎకరాకు రూ.10 వేల పరిహారం చెల్లిస్తాం గతంలో సాయం చేయని బీఆర్ఎస్ దుష్ప్రచారం**

**పార్లమెంట్ ఎన్నికల తరవాత ఆ పార్టీ గల్లంతు : మంత్రి జూపల్లి కృష్ణారావు**



నిజామాబాద్(జనంసాక్షి): పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 వేలు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించినట్లు లో మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తెలంగాణలో పలు జిల్లాల్లో రైతులకు పంట నష్టం జరిగింది. అయితే ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్న సమయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నదాతలకు శుభవార్త చెప్పారు. 'ఉల్టా చోర్ కొత్వాల్ కు డాంటే అన్నట్లు బీఆర్ఎస్ నాయకుల తీరు ఉంది. ప్రభుత్వం ఏర్పాటైన వారం గడువక ముందే ఇది అమలు చేయలేదు అని అధికార కాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గల్లంతు అవుతుంది. ఒక్క సీట్ నెగ్గడం గగనమే. త్వరలో బీఆర్ఎస్ మూత పడుతుంది. ఇప్పటికే బీఆ ర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఇటీవల కురిసిన

మిగతా 7లో..

# మల్కాజ్‌గిరి నుంచి సునీత, సికింద్రాబాద్ నుంచి దానం

**చేవేళ్లకు రంజిత్‌రెడ్డి, పెద్దపల్లికి గడ్డం వంశీకృష్ణ, నాగర్ కర్నూల్‌కు మల్లు రవి**

**లోక్‌సభ అభ్యర్థుల రెండో జాబితా విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ**



న్యూఢిల్లీ(జనంసాక్షి):లోక్‌సభ ఎన్నికల కోసం ఏఐసీసీ అభ్యర్థులను ప్రకటించింది. రెండో జాబితాలో ఐదు పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. పెద్దపల్లి (ఎస్సీ) గడ్డం వంశీకృష్ణ, మల్కాజ్‌గిరి స్థానానికి సునీత మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, చేవేళ్ల నుంచి రంజిత్‌రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి మల్లు రవి పేర్లను కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. తొలి జాబితాలో నాలుగు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే.జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్, నల్గొండ నుంచి కుందూర్ రఘువీర్, మహబూబ్‌నగర్ చల్లా వంశీచందర్, మహబూబాబాద్ (ఎస్టీ) బలరాం నాయక్‌ను అభ్యర్థులుగా ప్రకటించింది. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు ఇప్పటి వరకు కాంగ్రెస్ తొమ్మిది నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. కరీంనగర్, ఖమ్మం, మెదక్, వరంగల్, భువనగిరి, ఆదిలాబాద్, నిజామాబాద్, నల్గొండ, హైదరాబాద్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికల కోసం ఏఐసీసీ అభ్యర్థులను ప్రకటించింది. రెండో జాబితాలో ఐదు పార్లమెంట్ నియోజకవర్గాలకు

మిగతా 2లో..



# మా ఖాతాలను కాదు.. ప్రజాస్వామ్యాన్ని ఫ్రీజ్‌చేశారు

- మమ్మల్ని దెబ్బతీయాడానికే కుట్రపన్నుతున్నారు
- విమానం కాదు కదా.. రైలు టికెట్లు కొనడానికీ మా వద్ద డబ్బుల్లేవ్
- సమయం చూసి ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నారు
- ఇది ఎన్నికల్లో కాంగ్రెస్ పాల్గొనకుండా చేసేయత్నం
- బీజేపీ ఎన్నికల బాండ్లపై విచారించాలి
- ఆగ్రహం వ్యక్తం చేసిన సోనియాగాంధీ, రాహుల్, మల్లికార్జున ఖర్గే

దిల్లీ(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులు గురువారం ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ పార్టీని దెబ్బతీసేందుకే ప్రధాని మోదీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల వేళ డబ్బులేకపోవడంతో ప్రచారం చేయలేకపోతున్నామన్నారు."కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి పాల్పడుతున్న నేరపూరిత చర్య ఇది. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. ఈ రోజుల్లో అకౌంట్లు పనిచేయకపోతే పరిస్థితి ఎలా

మిగతా 2లో..



# కాంగ్రెస్‌లో చేరిన ముథోల్ మాజీ ఎమ్మెల్యే

## విఠల్ రెడ్డికి కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్

**హైదరాబాద్,మార్చి21(జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీని వీడారు. కొందరు బీజేపీలో చేరుతుండగా మరికొందరు కాంగ్రెస్ లోకి జంప్ అవుతున్నారు. దీంతో కారు పార్టీ ఖాళీ అవుతుందన్న ప్రచారం జరుగుతోంది. తాజాగా బీఆర్ఎస్‌కు చెందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిపోయారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో విఠల్ రెడ్డిని కాంగ్రెస్ లో చేరారు. ఆయన కండువా కప్పి పార్టీలోకి మంత్రి సీతక్క ఆహ్వానించారు. ముథోల్ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డి గెలుపొందారు. 2014లో కాంగ్రెస్ నుంచి గెలుపొందిన విఠల్ రెడ్డి ఆ తరువాత బీఆర్ఎస్ లోకి వెళ్లారు. 2018లో కూడా ఆ పార్టీ నుంచే పోటీ చేసి మరోసారి విజయం సాధించారు. అయితే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. దీంతో ఆయన తన పాతగూడు కాంగ్రెస్ లో చేరారు. విఠల్ రెడ్డి తండ్రి గడ్డన్న కూడా ముథోల్ నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గడ్డెన్న మంచి నాయకుడిగా పేరుంది.

# అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమే

### మరోసారి స్పష్టంచేసిన అగ్రరాజ్యం అమెరికా

### ఇది రెచ్చగొట్టే ధోరణి.. ఖండించిన చైనా



**అరుణాచల్‌ప్రదేశ్(జనంసాక్షి):** అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం భారత్‌లోఅంతర్భాగ మేనని అగ్రరాజ్య అమెరికా మరో సారి స్పష్టం చేసింది. అరుణాచల్‌ను తాము భారత భూభాగంగా గుర్తిస్తున్నామని తెలిపింది. అరుణాల్‌ను దక్షిణ టిబెట్‌గా అభివర్ణిస్తున్న చైనా.. అది తమదేనంటూ ఆ దేశ సైన్యం ఇటీవల ప్రకటించింది. ఈ నేపథ్యంలో అరుణాచల్ భారత్‌లో అంతర్భాగంగా వాషింగ్టన్ గుర్తిస్తున్నదని అమెరికా రక్షణ శాఖ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ వెల్లడించారు. సైన్యం లేదా పౌరులు వాస్తవాధీన రేఖ అవతల ఆక్రమణలకు పాల్పడటానికి ఎలాంటి ప్రయత్నాలు చేసినా తాము దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. ఇక, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర తమదేనంటూ డ్రాగన్ కంట్రీ చైనా మొండిగా వ్యవహరించి.. తన వక్రబుద్ధిని బయట పెట్టింది. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సేలా సొరంగ మార్గాన్ని ప్రారంభించారు. దీనిపై చైనా రక్షణ మంత్రిత్వ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. జాంగ్నాన్ తమదే, సేలా సొరంగాన్ని భారత్ చట్టవిరుద్ధంగా స్థాపించిందంటూ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కల్నల్ జాంగ్ షియాగాంగ్ గత పేర్కొన్నారు. అయితే, దీనిపై భారత్ దేశం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. చైనా ప్రకటన అసంబద్ధమైనది.. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగమే అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా అరుణాచల్ భారత్‌లో అంతర్భాగంగా గుర్తిస్తున్నామని అమెరికా వెల్లడించింది.

**అమెరికాది రెచ్చగొట్టే ధోరణి..**

అయితే ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చైనా తెలిపింది. తమ ఇరుదేశాల సరిహద్దు వివాదంతో వాషింగ్టన్‌కు ఎలాంటి సంబంధం లేదని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ స్పందించారు. "చైనా-భారత్ సరిహద్దుల డీలిమిటేషన్ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. జాంగ్నాన్ (అరుణాచల్‌కు చైనా పేరు) ఎల్లప్పుడూ మా భూభాగమే. ఇది కాదనలేని వాస్తవం. ఇది మా రెండు దేశాల సరిహద్దు సమస్య. అమెరికాకు దీంతో ఎటువంటి సంబంధం లేదు. ఆ దేశం తన స్వార్థ భౌగోళిక రాజకీయ ప్రయోజనాల కోసం ఇతర దేశాల వివాదాలను రెచ్చగొట్టడం, ఉపయోగించుకోవడం అందరికీ తెలిసిందే" అని అన్నారు.

# బడి'దొంగ' టీచర్లు

అవతారమెత్తుతున్నారు. ఇది ఒకట్రెండు జిల్లాలకే పరిమితం కాలేదు.. రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో ప్రభుత్వ స్కూళ్ల ఉపాధ్యాయులు (స్త్రీ, పురుషులు) 'రియల్' వ్యాపారంలోకి దిగినట్టు 'జనంసాక్షి' తన పరిశీలనలో తెలుసుకుంది. భూముల డిమాండ్ ఉన్న ప్రతి జిల్లా కేంద్రంలోని శివారు ప్రాంతాల్లో జరిగే రియల్ వ్యాపారాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుల జోక్యం కనబడటం గమనార్హం.

**అంతా మేనేజింగ్ వ్యవహారం..!?**

జిల్లా, మండల విద్యా వ్యవస్థ పటిష్టంగా లేకపోవడంతో పాఠశాలల్లో పరస్పరం సహకరించుకుని ప్రైవేటు దందాలను కొనసాగించుకుంటున్నారు. స్టాఫ్ తక్కువగా ఉన్నచోట టీచర్ రాకపోయినా సంతకాలు పెడుతూ అటెండెన్స్ చూపుతున్నారు. నాలుగైదు మండలాలకు ఒకే ఎంఈఓ ఉండటంతో పూర్తిస్థాయి పర్యవేక్షణ కొరవడుతోంది. మండలానికో నోడల్ అధికారి ఉన్నప్పటికీ పెద్దగా ఫలితం లేకుండా పోతోంది. బాధ్యతతో పర్యవేక్షిస్తున్న చోట మండల విద్యాధికారులను ప్రసన్నం చేసుకుంటూ కొందరు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకుంటున్నట్టు తెలిసింది.

బడికి రాకుండా రియల్ ఎస్టేట్, ఇతర బిజినెస్‌లు చేస్తున్న టీచర్లు కొంతమేర కమిషన్లు కూడా షేర్ చేస్తున్నట్టు సమాచారం. తోటి సహచరులకు తక్కువ ధరకే ప్లాట్లు ఇప్పించడం లేదా బడిలో సహకరించేవారికి కమిషన్‌లో వాటాలు పంచడంతో వారి దందా యథేచ్ఛగా సాగుతోంది. ఈ మొత్తం ప్రక్రియలో విద్యార్థులకు పాఠాలు అందకుండా స్కూళ్లకు రావడం పోవడం అన్నట్టుగా మారిందని పలువురు విద్యావంతులు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలో ఈ తరహా వ్యవహారం ఎక్కువగా కొనసాగుతున్నట్టు 'జనంసాక్షి' పరిశీలనలో తెలిసింది.

**సాంకేతిక సమస్యలే వరంగా..**

ఇటీవల అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పద్ధతిని అమల్లోకి తెస్తామని సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు వెల్లడిరచడంతో పేద పిల్లలకు మేలు జరుగుతుందనే భావన వ్యక్తమైంది. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో ఎఫ్ఆర్ఎస్, బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ సాంకేతిక సమస్యల వల్ల మళ్లీ నిలిచిపోయాయి. దీంతో ఉపాధ్యాయులు సమయపాలనను విస్మరించి తమకు నచ్చిన సమయంలో వచ్చి వెళ్తున్నారు. ప్రైమరీ మొదలు హైస్కూళ్ల వరకూ ప్రైవేటు పనుల్లో నిమగ్నమవుతున్న టీచర్ల తంతు ఇలాగే నడుస్తోంది. కొన్నిచోట్ల ప్రధానోపాధ్యాయులు కూడా టీచర్లకు సానుకూలంగానే సహకరిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో బయోమెట్రిక్ విద్యావిధానాన్ని అమలు చేస్తూనే మండల, జిల్లా వ్యవస్థను బలోపేతం చేయాలని, ఎంఈఓలను నియమించి పర్యవేక్షణ పెంచాలని విద్యావంతులు సూచిస్తున్నారు. ప్రైవేటు వ్యాపారులు, ఇతర దందాలు కొనసాగుతున్న టీచర్లపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలని, రేవంత్‌రెడ్డి సర్కారు తక్షణమే సీరియస్‌గా తీసుకోవాల్సిన అంశమని అభిప్రాయపడుతున్నారు.

**ఆస్తుల వివరాలు వెల్లడించరేం..?**

ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ తమ ఆస్తుల వివరాలను ప్రతియేటా ప్రభుత్వానికి అందించాలి. ఇల్లు, ప్లాట్లు, కారు, బంగారం, ఇతర ఖరీదైన వస్తువులు ఏవి కొనాలన్నా సంబంధిత అధికారికి వివరాలు అందించాలి. బ్యాంక్ స్టేట్‌మెంట్లు కూడా సమర్పించాలి. దీనికి సంబంధించిన సర్క్యూలర్‌ను గతంలోనే విడుదలైంది. అయినప్పటికీ గత కొన్నేళ్లుగా వార్షిక ప్రాపర్టీ స్టేట్‌మెంట్ విద్యాశాఖకు సమర్పించడం లేదు. ఈ ప్రక్రియ క్రమబద్ధంగా సాగకపోవడంతో వ్యాపారం చేసుకునే ఉపాధ్యాయులకు వరంగా మారింది. ఆర్జేడీ, డీఈవోలకు విద్యాశాఖ ఆదేశాలు జారీచేసినప్పటికీ దాన్ని అమలు పరచడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబడుతోంది.



# కివ్‌పై మిస్సైల్ దాడులు

**కివ్(జనంసాక్షి):** ఉక్రెయిన్ రాజధాని కివ్‌పై రష్యా మిస్సైల్ దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో కనీసం 13 మంది గాయపడ్డారు. నివాస భవనాలు, పారిశ్రామిక సౌకర్యాలను ధ్వంసం చేశారు. కాగా అన్ని క్షిపణులను కూల్చివేసినట్లు సైనిక అధికారులు చెప్పారు. గురువారం తెల్లవారుజామున జరిగిన దాడి ఇటీవలి వారాల్లో బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులతో నగరాన్ని లక్ష్యంగా చేసుకున్న మొదటి భారీ దాడి అని దాని సైనిక పరిపాలన అధిపతి సెర్హి పాప్కో తెలిపారు. "44 రోజుల విరామం తర్వాత, శత్రువు కివ్‌పై మరో క్షిపణి దాడిని ప్రారంభించింది," అని పేర్కొన్నారు. నగరవ్యాప్తంగా కనీసం 13 మంది గాయపడ్డారని కివ్ మేయర్ విటాలి క్లిట్ష్కో తెలిపారు. ఉక్రెయిన్ వైమానిక రక్షణ రాజధానిని లక్ష్యంగా చేసుకున్న 31 రష్యన్ క్షిపణులను కూల్చివేసినట్లు వైమానిక దళ కమాండర్ చెప్పారు. రష్యా సైన్యం వ్యూహాత్మక బాంబర్లను ఉపయోగించిందని, పొరుగు ప్రాంతాలలో సంక్లిష్టమైన విన్యాసాలను అనుసరిస్తూ తన భూభాగం నుండి కొన్ని క్షిపణులను ప్రయోగించిందని, క్షిపణులు వివిధ దిశల నుండి నగరాన్ని లక్ష్యంగా చేసుకున్నాయని పాప్కో చెప్పారు. .

# కొనసాగుతున్న బదిలీల వేటు

**- అసోం, పంజాబ్‌లో పోలీస్ అధికారుల బదిలీ**
**- ఆదేశాలు జారీ చేసిన కేంద్ర ఎన్నికల సంఘం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం బదిలీల వేటు కొనసాగిస్తోంది. తాజాగా అస్సాం, పంజాబ్‌లోని జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారుల్ని బదిలీ చేసింది. ప్రముఖ రాజకీయ నాయకులతో బంధుత్వం ఉన్న అధికారులను ఆ విధుల నుంచి పక్కనపెట్టామని తెలిపింది. ఆ పోస్టులు ఐఏఎస్, ఐపీఎస్ కేడర్ అధికారులకు కేటాయించినవి కావడంతో ఈ చర్యలు తీసుకుంది. అలాగే పంజాబ్, ఒడిశా, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో నాన్ ఎన్‌కేడర్ జిల్లా మేజిస్ట్రేట్లు ఎస్పీలను ఇతర విభాగాలకు మార్చాలని ఆయా ప్రభుత్వాలకు సూచించింది. ఇటీవల పశ్చిమ్ బెంగాల్ డీజీపీతో పాటు 6 రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులను తప్పించిన సంగతి తెలిసిందే. వారితోపాటు రెండు రాష్ట్రాల్లో సాధారణ పరిపాలనశాఖ కార్యదర్శులను బదిలీ చేసింది. ఎన్నికలకు సంబంధంలేని విధులకు డీజీపీ రాజీవ్ కుమార్‌ను బదిలీ చేయాలని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఈసీ ఆదేశించింది. ఆయనకు జూనియర్‌గా ఉన్న అధికారిని డీజీపీగా తాత్కాలికంగా నియమించాలని సూచించింది.

# మల్కాజ్‌గిరి,కొడంగల్‌లను మోడల్ నియోజకవర్గాలుగా అభివృద్ధి చేస్తాం

పార్లమెంట్ పరిధిలో ఆశించిన స్థాయిలో రాలేదు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 4 స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేది. అందుకే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో ఇప్పుడు కాంగ్రెస్ జెండా ఎగరాలి. అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ గెలవాలి. హోలీ పండగలోగా అధిష్ఠానం అభ్యర్థులను ప్రకటిస్తుంది. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది. ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీ బాట పట్టాల్సిం దే. ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించుకోవాలి. మల్కాజిగిరి క్యాంపెయిన్ మోడల్ రాష్ట్రమంతా అనుస రించేలా చేయాలి. ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకం. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నిక అభ్యర్థిది కాదు..ముఖ్య మంత్రిది. నా బలం.. నా బలగం మీరే" అని సీఎం వివరించారు.

**కార్యకర్తలు సైనికుల్లా పనిచేశారు**

నేను సీఎంగా ఇప్పుడు ఇక్కడ మాట్లాడగలుగుతున్నానంటే ఆ గొప్పతనం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ నాయకులదన్నారు. ఆనాడు నాయకులు అమ్ముడుపోయినా కార్యకర్తలు భుజాలపై మోసి గెలిపించి నన్ను ఢిల్లీకి పంపించారన్నారు. 2,964 బూత్‌లలో ప్రతీ బూత్ లో ఒక సైనికుడిలా కార్యకర్తలు పనిచేశారని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి అని, నాటి మల్కాజిగిరి గెలుపు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్ పతనం 2019 మల్కాజిగిరి పార్లమెంట్ నుంచే మొదలైందని, వందరోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టామని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10లక్షలకు పెంపు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసుకుంటున్నాం.. మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిది.. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంఖుస్థాపన చేసునుకున్నాం.. మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా.. జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్య తీరాలన్నా.. కాంగ్రెస్ ను గెలిపించుకోవాలి. తెలంగాణ రాష్ట్రమంతా తుఫాను వచ్చినట్లు గెలిచినా మల్కాజిగిరి పార్లమెంట్ లో ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 4 స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేది.. అందుకే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మనకు అవకాశం వచ్చింది.. పార్లమెంట్ తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవాలి.. హెలీ పండగలోగా అధిష్టానం అభ్యర్థులను ప్రకటిస్తుంది. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది. మనకుబలమైన నాయకత్వం ఉంది.. సమన్వయంతో ముందుకెళ్ళాల్సిన అవసరం ఉంది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసిన అభ్యర్థులు ఒక ఐదుగురు సభ్యులతో కమిటీ వేసుకోవాలి. వారికి పోలింగ్ బూత్ ల వారీగా పని విభజన చేసుకుని సమీక్ష చేసుకోవాలి. రేపు సాయంత్రం కంటోన్మెంట్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవాలి. ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీ బాట పట్టాల్సిందే.. ప్రణాళికబద్దంగా ప్రచారం నిర్వహించుకోవాలి.. మల్కాజిగిరి క్యాంపెయిన్ మోడల్ రాష్ట్రమంతా అనుసరించేలా నిర్వహించాలి. ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకం. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నిక అభ్యర్థిది కాదుముఖ్యమంత్రిది.. నా బలం.. నా బలగం మీరే ఎట్టి పరిస్థితుల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే..' అని ఆయన వ్యాఖ్యానించారు.

# కర్కోటకురాలు

### ఆడశిశువును రాత్రి వేళ పొలాల్లో వదిలేసిన తల్లి

### చిన్నారిని పీక్కుతిన్న కుక్కలు

**భీమిని(జనంసాక్షి):** పేగు బంధాన్ని మరిచి కన్న పేగునే గాలి కొదిలేసింది ఓ మహిళ. అభం శుభం తెలియని ఎనిమిది నెలల ఆడ శిశువును రాత్రి వేళ పొలాల్లో వదిలేసి వెళ్లడంతో కుక్కలు పీక్కుతిన్నాయి.స్థానికులను తీవ్రంగా కలచి వేసిన ఈ ఘటన మంచిర్యాల జిల్లా భీమిని మండలం కేస్లాపూర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కేస్లాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ బుధవారం రాత్రి పొలంలో పసిబిడ్డను పడేసి వెళ్లింది. వీధి కుక్కలు చిన్నారిపై దాడి చేయడంతో ప్రాణాలు విడిచింది.శరీర భాగాలను పీక్కుతిని సుమారు అర కి.మీ. దూరం లాక్కెళ్లి పడేశాయి. మృతదేహాన్ని గమనించిన స్థానికులు గురువారం మధ్యాహ్నం పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై విజయ్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. గ్రామానికి చెందిన మహిళను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# మా ఖాతాలను కాదు.. ప్రజాస్వామ్యాన్ని ఫ్రీజ్‌చేశారు

ఉంటుందో మీకు తెలుసు. ఎలాంటి లావాదేవీలు చేయలేని పరిస్థితి. ఎన్నికల వేళ ప్రచారం కోసం ప్రకటనలు ఇవ్వలేకపోతున్నాం. మా నేతలను ఎక్కడికీ పంపించలేకపోతున్నాం. విమాన ప్రయాణాలు పక్కనబెట్టండి.. కనీసం రైలు టికెట్లు కొనడానికీ మా వద్ద డబ్బుల్లేవ్" అని రాహుల్ గాంధీ తెలిపారు.ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడం కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమని ఆయన దుయ్యబట్టారు. "ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం అనేదే లేకుండా పోయింది. అది అబద్ధంగా మారింది. దేశంలో 20శాతం ఓటర్లు మాకు మద్దతుగా ఉన్నారు. కానీ మేం రెండు రూపాయలు కూడా చెల్లించలేకపోతున్నాం. ఎన్నికల్లో పోరాడకుండా మా సామర్థ్యాన్ని అడ్డుకుంటున్నారు. దీనిపై ఈసీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదు" అని కేంద్రంపై రాహుల్ మండిపడ్డారు. అంతకు ముందు సోనియా గాంధీ మాట్లాడుతూ ప్రధానిపై విమర్శలు గుప్పించారు. "మా బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను బలవంతంగా లాగేసుకుంటున్నారు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధాని మోదీ వ్యవస్థీకృతంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఓవైపు ఎన్నికల బాండ్ల వ్యవహారం.. మరోవైపు దేశంలోని ప్రధాన ప్రతిపక్షం ఆర్థిక లావాదేవీలపై దాడి జరుగుతోంది. ఇన్ని సవాళ్ల నడుమ ఎన్నికల్లో మేం సమర్థంగా ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం" అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగాలంటే తమ బ్యాంకు ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరారు. అభ్యర్థులకు ఇచ్చేందుకు డబ్బు లేదన్నారు. సమయం చూసి కాంగ్రెస్‌ను దెబ్బ తీస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఎవరు లబ్ధి పొందారో దేశం మొత్తానికి తెలుసని మరో కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపించారు. ఇది అత్యంత తీవ్రమైన అంశమని అన్నారు. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసిందని ఆరోపించారు. అధికార పార్టీ వైఖరి ఎంతో ప్రమాదకరమని అన్నారు. బీజేపీ వేల కోట్ల రూపాయిలు విరాళాలుగా తీసుకుని.. కేవలం మా బ్యాంకు ఖాతాలను ఎందుకు స్తంభింపజేసిందని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు, ఆదర్శాలకు భారత్ పేరు గాంచిందని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన విషయం ప్రజలకు తెలిసిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిష్పక్షపాతమైన ఎన్నికలు తప్పనిసరన్నారు. ప్రతి ఒక్కరికీ సమానమైన అవకాశాలు ఉండాలని ఖర్గే పేర్కొన్నారు. మోదీ పాలనలో భారతదేశ ప్రతిష్ట దిగజారు తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖాతాలను సీజ్ చేయడం ద్వారా ఎన్నికల్లో పోటీకి సంబంధించి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు. ఓ రాజకీయ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డంకులు సృష్టించడం సరికాదని.. ఖర్గే అభిప్రాయపడ్డారు. ఎక్కడ చూసినా బీజేపీ ప్రకటనలే కనిపిస్తు న్నాయి. తమ బ్యాంకు ఖాతాలు స్తంభిపజేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం అజయ్ మాకెన్ మాట్లాడుతూ.. ప్రస్తుతంతాము ప్రచారం చేసుకోలేకపోతున్నామన్నారు. పోస్టర్లు వేయించడానికి వీలులేని పరిస్థితులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కల్పిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ప్రజలకు తమకు మద్దతు ఇవ్వాలని అజయ్ మాకెన్ కోరారు. బీజేపీతో సహా ఏ రాజకీయ పార్టీ ఆదాయపు పన్ను చెల్లించనప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 బ్యాంకు ఖాతాలను ఎందుకు ఫ్రీజ్ చేశారని ఆయన ప్రశ్నించారు.

# ఈ దశలో ఈసీ నియామకంపై స్టే ఇవ్వలేం

యాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. చట్టంపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ దశలో నిలిపివేస్తే అది తీవ్ర గందరగోళానికి దారితీస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ఇటీవల ఈసీలుగా బాధ్యతలు చేపట్టిన మాజీ ఐఏఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్ సింగ్ నియామకాలను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. కొత్తగా నియమితులైన వారిపై ఎలాంటి ఆరోపణలు లేవని పేర్కొంది. ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ. అది పాలనాయంత్రాంగం కింద పనిచేస్తుందని చెప్పకూడదు. ఈసీల నియామకాల కోసం కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం తప్పు అని భావించలేం. ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఈ సమయంలో సమతుల్యత పాటించాల్సిన అవసరం చాలా ముఖ్యం' అని ధర్మాసనం అభిప్రాయపడింది. 2023 చట్టం రూపొందించక ముందు ఎన్నికల కమిషనర్ల నియామక తాత్కాలిక కమిటీలో ప్రధాని, సీజేఐ, లోక్‌సభలో విపక్షనేత సభ్యులుగా ఉన్నారు. కొత్త చట్టం ప్రకారం ఏర్పడిన కమిటీలో సీజేఐ స్థానంలో కేంద్రమంత్రికి చోటు కల్పించారు. దీన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై కేంద్రం బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. కొత్త చట్టంలో సీజేఐకు చోటు కల్పించకపోవడాన్ని సమర్థించుకుంది. కమిటీలో న్యాయ సభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్న వాదన సరికాదని తెలిపింది. ఇదిలావుంటే భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా లేని ఎంపిక కమిటీ నూతన ఎన్నికల కమిషనర్లను నియమించడం సరైందేనని సుప్రీంకోర్టులో కేంద్రం పేర్కొంది. 2023 చట్టంలో సీజేఐకు చోటు కల్పించకపోవడాన్ని సమర్థించుకుంది. కమిటీలో న్యాయ సభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్న వాదన సరికాదని తెలిపింది. ఈ మేరకు న్యాయమంత్రిత్వశాఖ సర్వోన్నత న్యాయస్థానంలో ప్రమాణపత్రం దాఖలు చేసింది. 2023 చట్టం ప్రకారం హడావుడిగా కొత్త ఈసీల నియామకం జరిపామన్నది సరికాదని స్పష్టం చేసింది. ఎంపిక కమిటీలో న్యాయసభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం లేదా ఏ సంస్థ అయినా స్వతంత్రంగా ఉంటుందనుకోవడం అపోహ అని పేర్కొంది. పూర్తి కార్యనిర్వాహక విచక్షణతో నియమించిన కాలంలోనూ ఎన్నికల కమిషనర్లు తటస్థంగా, ప్రభావవంతంగా విధులు నిర్వహించారు. ఒక ఉన్నత రాజ్యాంగ కార్యాలయంగా ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు రాజ్యాంగంలోనే రక్షణ ఉంది. అది ఆయనకు నిష్పక్షపాతంగా పనిచేసే అవకాశం కల్పిస్తుందని తెలిపింది. ఈసీల ఎంపిక కోసం రూపొందించిన జాబితాను విపక్షాలతో పంచుకోలేదన్న ఆరోపణలను మంత్రిత్వశాఖ కొట్టిపారేసింది. ఈ నెల 13నే లోక్‌సభలో విపక్షనేత అధీర్ రంజన్ చౌధరీకి జాబితాను సమర్పించామని తెలిపింది. అందులోంచే నూతన ఈసీల నియామకం జరిగిందన్న విషయాన్ని గుర్తుచేసింది. ఇటీవల ఖాళీ అయిన రెండు ఎన్నికల కమిషనర్ల పదవులను మాజీ ఐఏఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్ సింగ్‌లతో 2023 చట్టం ప్రకారం ఏర్పాటైన కొత్త కమిటీ భర్తీ చేసిన సంగతి తెలిసిందే. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకాలు - సర్వీసు షరతులు, పదవీకాలం చట్టం-2023ను ప్రజాస్వామ్యయుతంగా, అందరినీ కలుపుకొనేలా రూపొందించామని పిటిషన్‌లో న్యాయమంత్రిత్వశాఖ తెలిపింది. 2023 చట్టం రూపొందకముందు ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో ప్రధాని, సీజేఐ, విపక్షనేత సభ్యులుగా ఉన్నారు. కొత్త చట్టం ప్రకారం ఏర్పడిన కమిటీలో సీజేఐ స్థానంలో కేంద్రమంత్రికి చోటు కల్పించారు. దీన్ని కాంగ్రెస్ నేత జయా ఠాకుర్‌తో పాటు ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం (ఏడీఆర్) సవాల్ చేసింది.

# ధరణి అక్రమాలను బయటపెడతాం

చేస్తున్నారు. ఈ అంశంపై మీడి యా ప్రతినిధులతో మాట్లాడినప్పుడు పొం గులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. పార్లమెంట్ ఎన్ని కల తరువాత నేనే సీఎం అనడం ఊహాజనితమని మండిపడ్డారు. పళ్ళు ఉన్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయని.. తన దగ్గర పండ్లు ఉన్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట రోజు ఉంటే నంబర్ 2 ఎలా అవుతానని ప్రశ్నించారు. హైకమాండ్ కూడా నేను సీఎం కావాలంటే కొన్ని ఈక్వేషన్స్ చూస్తుంది కదా..! అని ప్రశ్నించారు. నేను సీఎం కావాలని అనుకోవట్లేదు..ఆలోచన లేదుని.. తాను ఎవ్వరికీ టచ్ లోకి వెళ్ళలేదు..అదంతా ప్రచారం అన్నారు. మా ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ ఎంపీ సీట్లు గెలవబోతున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మీద మేము కక్ష పూరితంగా కేసూలు పెడుతున్నామంటున్నారు. అవన్ని గత ప్రభుత్వంలో వారు అధికార దుర్వినియోగంతో చేసిన తప్పులు అన్ని కనబడుతున్నవి కదా అని ప్రశ్నించారు. జలాశయాల్లో నీరు లేకపోవడం, పంటలు ఎండిపోవడం వంటీ ఫోటోలు. వీడియోలు పెట్టి కొన్ని మిడియా సంస్థలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వెసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబర్ లో రాబోయే ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు ఉంచాల్సిన బాధ్యత వారిపై ఉంది కాని చేయాల్సిన పనులు చేయకుండా భాధ్యత విస్మరించి మాపై రాళ్ళేయడం తగదని మండిపడ్డారు. కాళేశ్వరం ఫలితం ఎవరికి దక్కిందో అందరికి తెలిసిందేనని పొంగులేటి గుర్తు చేసారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒకటి రెండు ఎంపీ సీట్లు గెలిస్తే గొప్ప అనుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ. మాకు ఎంఐఎం మద్దతు తెలపుతుంది. ఇతర పార్టీల నుండి మా పార్టీలోకి రమ్మని మేం ఎవరిని అడగటం లేదు. వారికై వారు స్వచ్ఛందంగా వస్తున్నారని గుర్తు చేశారు. మేం ఇంకా గేట్లు ఎత్తలేదని ఎత్తితే వరద ఆగదని చేరికలపై వ్యాఖ్యానించారు. మేం చెప్పిందే చేస్తున్నం. గత పాలకుల అవినీతి మీద పోరాడుతూనే. డిస్టర్బ్ అయిన వ్యవస్థను దారిలో పెడుతున్నామన్నారు. 5ఎకరాలకు రైతు బంధు అని చెప్పినట్టే ఇస్తున్నామన్నారు. జీతాల చెల్లింపుల్లో కొంత ఆలస్యం అయిన మాట వాస్తవమే. ఆ దిశగా పరిష్కారం కోసం పనిచేస్తున్నా మన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడేందుకు వెనుకాడ బోమమని.. 14స్థానాలు గ్యారెంటీ గెలుస్తామన్నారు.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్ట్

ఆయన జైలు నుంచి ఢిల్లీ ప్రభుత్వాన్ని నడుపుతారని ఢిల్లీ మంత్రి అతిషి చెప్పారు. కేజ్రీవాల్ ను అరెస్ట్ చేసినందున స్థానిక న్యాయస్థానం ముందు హాజరు పరిచి రాత్రికి ఈడీ కార్యాలయానికి ఆయనను తరలించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాను ఈడీ అధికారులు అరెస్ట్ చేసినా ఇప్పటి వరకూ ఎటువంటి ఆధారాలు లభించలేదని ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రాం నివాస్ గోయల్ వ్యాఖ్యానించారు. ఈ కేసులో 600 మందికి పైగా అరెస్ట్ చేశారన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముంగిట కేజ్రీవాల్ గొంతు నొక్కివేయడానికే అరెస్ట్ చేయాలని చూస్తున్నారని అన్నారు.

## మల్కాజ్‌గిరి నుంచి సునీత, సికింద్రాబాద్ నుంచి దానం

అభ్యర్థులను ఖరారు చేసింది. పెద్దపల్లి (ఎస్సీ) గడ్డం వంశీకృష్ణ, మల్కాజ్‌గిరి స్థానానికి సునీత మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, చేవేళ్ల నుంచి రంజిత్‌రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి మల్లు రవి పేర్లను కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది.

**ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి**

నేను అనగా మొహమ్మద్ అజీజ్ తండ్రి: ఖాసిం సాహెబ్ (లేటు)ఖమ్మం నివాసిని,కాగా నా ప్లాట్ లకు సంబంధించిన ఒరిజినల్ డాక్యు మెంట్లు 173/20158318/2 011 9522/2014174/20158317/20119 521/2014 రఘునాథపాలెం ఊఖ పెట్రోలు బంకు వద్ద పోయినవి.దొరికిన వారు, 995 9594991 ఫోన్ చేసి తెలియజేయగల రు.లేదా రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో అందజేయగలరు.

# హెచ్‌ఎండిఏలో అక్రమాలు

- ప్రభుత్వానికి భారీగానష్టం

**హైదరాబాద్, మార్చి21 (జనంసాక్షి) :** హెచ్‌ఎండిఏలో తవ్విన కొద్దీ అక్రమార్కులు బయటపడుతున్నారు. కృష్ణకుమార్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ మేరకు కృష్ణకుమార్, శివబాలకృష్ణ అక్రమాలపై ఏసీబీ ఆరా తీస్తోంది. కృష్ణకుమార్ ను ఇప్పటికే ప్రభుత్వం సస్పెండ్ చేసింది. హెచ్‌ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న కృష్ణ కుమార్ బడా బిల్డర్లతో కుమ్మక్కై టీడీఆర్ ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు నష్టం చేశారనే అభియోగాలు ఉన్నాయి. బిల్డర్లకు లబ్ది చేకూర్చే విధంగా ఫైల్స్ క్లియర్ చేసినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. కృష్ణకుమార్ చేసిన పని వల్ల ప్రభుత్వానికి రూ.3800 కోట్లు నష్టం జరిగిందని ఏసీబీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఆయనతో పాటు మరో ఇద్దరు హెచ్‌ఎండీఏ ప్లానింగ్ అధికారుల పాత్ర పై ఏసీబీ ఆరా తీస్తోంది. బడా బిల్డర్ల ప్రాజెక్టుల ప్లానింగ్ లో టీడీఆర్ విలువ తగ్గించి ప్రభుత్వానికి తక్కువ ఫీజులు కట్టించేలా చేసి గవర్నమెంట్ కు నష్టం కలిగించేలా చేశారు కృష్ణకుమార్. శివ బాలకృష్ణపై ఏసీబీ కేసు నమోదు కాగానే కృష్ణకుమార్ అమెరికాకు వెళ్లిపోయారు. ఆయనను అమెరికా నుంచి హైదరాబాద్ కు రప్పించడానికి ఏసీబీ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

కాగా.. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి కృష్ణకుమార్ ను సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్ నంబర్లు, వాటి యజమానులు ఎవరు అన్న విషయాలను పరిశీలించకుండానే టీడీఆర్ కింద పరిహారాన్ని ఇవ్వాలని సిఫారసు చేశారు. దీంతో ఆయనను ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.




# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారమివ్వాలి

- రుణమాఫీ ప్రకటించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర అధ్యక్షులు తమ్మినేని వీరభద్రం



**హైదరాబాద్, మార్చి 21 (జనంసాక్షి) :** మార్చ్ 18 నుండి నాలుగు రోజులపాటు కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఈదురుగాలులు, వడగళ్ళ వానకు నిజామాబాదు, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిరిసిల్ల, కరీంనగర్, నిర్మల్ తదితర జిల్లాల్లో 200వేల ఎకరాలకు పైగా మిరప, పత్తి, మొక్కజొన్న, వరి, జొన్న, పొగాకు, శనగ, మామిడి పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. కోతకోసిన పంటలేకాక, మార్కెట్‌కు వచ్చిన ధాన్యం కూడా తడిసి ముద్దయిందని, తక్షణమే గణాంకాలను సేకరించి నష్టపోయిన రైతులకు ఎకరాకు రు.20వేల పరిహారం చెల్లించాలని, రుణమాఫీని ప్రకటించాలని కోరారు. యేడాదిలోనే మూడుసార్లు కురిసిన అకాల వర్షాల వల్ల ఇప్పటికే రైతులు తీవ్రంగా నష్టపోయారని, వానాకాలంలో 12 లక్షల ఎకరాల్లో, యాసంగిలో మిఛౌంగ్ తుఫాన్ వల్ల 4.70 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, దీంతో అప్పటి ముఖ్యమంత్రి నష్టపోయిన రైతులకు ఎకరాకు రు.10వేల నష్టపరిహారమిస్తామని ప్రకటించి, కనీసం గణాంకాలు కూడా సేకరించలేదని తెలిపారు. తుఫాన్ వల్ల మరణించిన 49 మంది కుటుంబాలకు కూడా పరిహారమివ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వమైనా పంట నష్టాలను సేకరించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# పోలీస్ కస్టడీకి మధుసూదన్ రెడ్డి

**కోర్టుఅనుమతితో విచారించనున్న పోలీసులు**



**సంగారెడ్డి, మార్చి21 (జనంసాక్షి) :** అక్రమ మైనింగ్ కేసులో పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడు గూడెం మధుసూదన్ రెడ్డిని పోలీస్ కస్టడీకిఇ అనుమతించారు. మార్చి 15వ తేదీన మధుసూధన్‌ను పోలీసులు ఆరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మధుసూదన్ రెడ్డికి 14 రోజుల పాటు జిల్లా కోర్టు రిమాండ్ విధించింది. దీంతో గురువారం నుంచి అంటే మార్చి 21 వ తేదీ నుంచి మార్చి 23 వరకు మూడు రోజుల పాటు మధుసూదన్ రెడ్డిని పోలీస్ కస్టడీలోకి తీసుకోనున్నారు. ఈ విచారణలో మధుసూదన్ రెడ్డి స్టేట్మెంట్ ని పోలీసులు రికార్డు చేయనున్నారు. ప్రస్తుతం ఆయన కంది జిల్లాలోని జైలులో ఉన్నారు. మధుసూదన్ రెడ్డికి సంబంధించిన సంతోష్ సాండ్ మైనింగ్ కంపెనీని మూసేయాలని ఏడాది క్రితమే అధికారులు నోటీసులు ఇచ్చారు. అప్పుడు రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండడం వల్ల అది సాధ్యపడలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గత ఫిబ్రవరిలో అక్రమ మైనింగ్ పై దృష్టి పెట్టి సంతోష్ సాండ్ మైనింగ్ కంపెనీ తోపాటు ఇదే గ్రామంలోని సర్వే నెంబర్ 738/1లో ముత్తిరెడ్డి, జెరిపెట్టి వడ్డెర వెల్ఫేర్ అసోసియేషన్, రుద్రారంలోని సర్వే నెంబర్ 132లో మల్లికార్జునరావు క్వారీ, చిట్కుల్ గ్రామంలో సర్వే నెంబర్ 472లో శ్రీనిధి మెటల్ ఇండస్ట్రీ క్వారీలు అక్రమంగా కొనసాగుతున్నట్టు గుర్తించి వాటిపై చర్యలు చేపట్టారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి

- గ్రామ పంచాయతీలో క్లస్టర్ లెవెల్ సమావేశాలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ బ్యూరో, మార్చి 21(జనంసాక్షి) :** జిల్లాలోని నర్మెట మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డు రూంను పరిశీలించారు. అలాగే రికార్డులను తనిఖీ చేసి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీశారు. అంతేకాకుండా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ధరణికి సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి, ఈజేఎస్ పెండింగ్ పనులన్నీ గడువు లోగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే గ్రామ పంచాయతీలో క్లస్టర్ లెవెల్ సమావేశాలను నిర్వహించాలని అన్నారు. ఈజేఎస్, శానిటేషన్ పనులపై యాక్షన్ ప్లాన్ లను త్వరగా రూపొందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీపై ఆరా తీశారు. అదే విధంగా ఐకేపీ ద్వారా విద్యార్థుల స్కూల్ యూనిఫాం కుట్టే పనులు త్వరితగతిన పూర్తవ్వాలని తెలిపారు. కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పరిసరాల్లో చెత్తను తొలగించి ప్రజల సౌకర్యార్థం కుర్చీలు లేదా బెంచీలు వేయించాలని సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో మండల తహసీల్దార్ మహిపాల్, ఎంపిడిఓ ఖాజా మొహినుద్దీన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కున్న ప్రతి ఒక్కరూ ఓటేయాలి

- కలెక్టరేట్‌లో చైతన్య కార్యక్రమంలో కలెక్టర్

**హనుమకొండ, మార్చి21 (జనంసాక్షి) :** ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు ను ఎన్నికల్లో ఓటు వేసే విధంగా చైతన్యపరచాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో స్వీప్ ఆధ్వర్యంలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, అపార్ట్‌మెంట్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఓటరు చైతన్య కార్యక్రమాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా మాట్లాడుతూ స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఓటరు చైతన్య కార్యక్రమాలనునిర్వహించాలన్నారు. ఓటరు చైతన్యంపై పలు అవగాహన కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు, అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్లు చేపట్టాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారి, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి రమాకాంత్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్యంపై కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటును ఎన్నికల్లో వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో డీఆర్వో వై. వి. గణేష్, జిడబ్ల్యూఎంసీ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, మెప్మా పీడి భద్రు నాయక్, డీడబ్ల్యూవో మధురిమ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు, అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

# ఫీజు కట్టలేదని నరకయాతన

- ఇబ్రహీంపట్నం ప్రియాంక స్కూలు దారుణం




**హైదరాబాద్, మార్చి21(జనంసాక్షి) :** ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీ మితిమీరుతుంది. ఫీజులు చెల్లించ లేదని.. విద్యార్థులను బస్సుల్లో కూర్చోబెట్టింది స్కూల్ యాజమాన్యం. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ప్రియాంక హై స్కూల్ యాజమాన్యం.. తల్లిదండ్రులు ఫీజులు చెల్లించడం లేదంటూ విద్యార్థులపై తమ ప్రతాపం చూపెడుతుంది. ఉదయం మంచాల, యాచారం మండలంలోని పలు గ్రామాల నుంచి ఉదయం విద్యార్థులకు పాఠశాలకు తీసుకువచ్చిన యాజమాన్యం, పాఠశాలకు దూరంగా మండే ఎండలో ఉంచారు. పాఠశాల బస్సుల పార్కింగ్ లో ఉన్న బస్సుల్లో ఉదయం నుంచి కూర్చోబెట్టి దండిస్తున్నారు. ఫీజు కట్టని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మీడియాకు తెలియడంతో వీడియోలు చిత్రికరిస్తుండగా.. విద్యార్థులను పాఠశాలలోకి మరల పంపించేశారు. ఫీజు చెల్లిస్తామని చెప్పినా వినకుండా విద్యార్థులను ఎండలో కూర్చోబెట్టారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం గురించి మండల విద్యాధికారికి చెప్పినా పట్టించుకోవడం లేదు. ఏది ఏమైనప్పటికి ఫీజుల దోపిడీకి పాల్పడుతూ, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆ పాఠశాలలపై పర్యవేక్షణ కరువైందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కోఆపరేటివ్ ఛైర్మన్ పదవికి పోచారం భాస్కర రెడ్డి రాజీనామా



**నిజామాబాద్, మార్చి21 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్, డైరెక్టర్ పదవికి పోచారం భాస్కర్ రెడ్డి రాజీనామా చేశారు. తక్షణమే తన రాజీ నామాను ఆమోదించాలని కో ఆపరేటివ్ విభాగం కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు కో ఆపరేటివ్ శాఖ కమిషనర్‌కు తన రాజీనామా లేఖ పంపించారు. తనను నమ్మి డీసీసీబీ బ్యాంక్ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. పదవులు వస్తుం టాయి, పోతుంటాయి నాకు పార్టీ కంటే పదవి గొప్పది కాదని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నామినేటెడ్ పోస్టులను రద్దు చేసింది. కార్పొరేషన్ పదవులను సైతం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ రద్దు చేసింది. ఇటీవల 37 కార్పొరేషన్లకు హడావుడిగా ఛైర్మన్లకు సైతం నియమించింది. అయితే బీఆర్ఎస్ శ్రేణులకు సంబంధించిన మరికొందరు ఒక్కొక్కరుగా రాజీనామా చేస్తున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడు పోచారం భాస్కర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు.

# రజాకార్ సినిమా నిర్మాతకు బెదిరింపులు

- సీఆర్పీఎఫ్ భద్రత కల్పించిన కేంద్రం

**హైదరాబాద్, మార్చి 21 (జనంసాక్షి) :** రజాకార్ సినిమా నిర్మాతకు బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీనిపై ఆయన పోలీసులతో పాటుగా కేంద్ర హోంశాఖకు కూడా ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కేంద్రం నిఘా వర్గాల ద్వారా దర్యాప్తు జరిపి ఆయనకు భద్రతను కల్పిస్తున్నట్లు వెల్లడించింది. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా ప్రస్తుతం థియేటర్స్ లో సందడి చేస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదలకు ముందే సంచలనంగా మారిన సినిమా రజాకార్. ఈ చిత్రం మార్చి 15న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాను బేజీపీ నేత, సినిమా నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. అయితే ఈ చిత్రాన్ని నిలుపుదలచేయాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నిర్మాత నారాయణ రెడ్డికి బెదిరింపు కాల్స్ చేశారు. తనకు దాదాపు 1,100 బెదిరింపు కాల్స్ వచ్చినట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఆయన కేంద్ర హోంశాఖకు కూడా ఫిర్యాదు చేశారు. నారాయణ రెడ్డి ఫిర్యాదుపై వెంటనే కేంద్రం స్పందించింది. ఆయనకు 1ం1 సీఆర్పీఎఫ్ భద్రతను కల్పిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. నిఘా వర్గాల ద్వారా తమకు అందిన సమాచారం మేరకు నారాయణ రెడ్డికి 1ం1 సీఆర్పీఎఫ్ భద్రతను కల్పిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ విముక్తి పోరాటం నేపథ్యంలో దర్శకుడు యాటా సత్యనారాయణ రజాకార్ చిత్రాన్ని తెరకెక్కించారు. నిజాం కాలంలో హైదరాబాద్ లో జరిగిన దారుణ ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని దర్శకుడు తెరకెక్కించాడు. ఈ సినిమాలో ప్రముఖ యాంకర్ అనసూయ భరద్యాజ్ కీలక పాత్రలో పోషించారు. ఈమెతో పాటుగా బాబీ సింహా, వేదిక, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే, అనుష్యా త్రిపాఠి కీలక పాత్రలు పోషించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఈ చిత్రం విడుదల కావాల్సి ఉండగా కొన్ని కారణాల దృష్ట్యా విడుదల కాలేకపోయింది. దీంతో ఈ సినిమాను మార్చి 15న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఈ సినిమా విడుదలకు ముందే దీన్ని విడుదల ఆపాలని కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు.

# చిత్రపురి కేసులో నిజాలు బయటపెట్టాలి: ఆర్ఎస్పీ



**హైదరాబాద్, మార్చి21 (జనంసాక్షి) :** చిత్రపురి సిటీలో రూ. 3 వేల కోట్ల భూదందా జరిగిందని ఆరోపణ వస్తే ఆధారాలతో స్పందించాల్సింది పోయి దౌర్జన్యంగా అక్రమ కేసు పెట్టి, సెల్‌ఫోన్‌ను సీజ్ చేయడం ఏంటి రేవంత్ రెడ్డి గారు అని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. అంటే కుంభకోణం బరాబర్ జరిగిందన్న మాట. దాని నుండి ప్రజల దృష్టి మరల్చడానికే తమ యువనేత, తెలంగాణ పోరాట యోధుడు మన్నె క్రిశాంక్ ఫోన్ సీజ్ చేశారు. దీన్నే పోలీసు భాషలో అటెన్షన్ డైవర్షన్ అంటరు. ఈ గ్యాంగ్‌లు బ్యాంకుల ముందు తచ్చాడుతూ ఖాతాదారుల మీద రంగు చల్లి వాళ్ల పైసలనెత్తుకొని పారిపోతారు. ఈ గ్యాంగ్‌లు నేడు తెలంగాణలో రాజ్యమేలుతున్నవి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# ఏక్‌నాథ్ షిండేగా ప్రచారం చేయడం దుర్మార్గం

- సిఎం కావాలనే దురద్దేశ్యం లేదన్న పొంగులేటి
- ధరణిపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల
- మంచినీటి సమస్యలు రాకుండా చర్యలు



**హైదరాబాద్, మార్చి 21 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఏకనాథ్ షిండేగా అవుతారని కొంత మంది సోషల్ మీడియా ఇంటర్వ్యూల్లో ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంపై మీడియా ప్రతినిధులతో మాట్లాడినప్పుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత నేనే సీఎం అనడం ఊహాజనితమని మండిపడ్డారు. పళ్ళు ఉన్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయని.. తన దగ్గర పండ్లు ఉన్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట రోజు ఉంటే నంబర్ 2 ఎలా అవుతానని ప్రశ్నించారు. హైకమాండ్ కూడా నేను సీఎం కావాలంటే కొన్ని ఈక్వేషన్స్ చూస్తుంది కదా..! అని ప్రశ్నించారు. నేను సీఎం కావాలని అనుకోవట్లేదు..ఆలోచన లేదుని.. తాను ఎవ్వరికీ టచ్ లోకి వెళ్ళలేదు..అదంతా ప్రచారం అన్నారు. మా ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ ఎంపీ సీట్లు గెలవబోతున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మీద మేము కక్ష పూరితంగా కేసూలు పెడుతున్నామంటున్నారు. అవన్ని గత ప్రభుత్వంలో వారు అధికార దుర్వినియోగంతో చేసిన తప్పులు అన్ని కనబడుతున్నవి కదా అని ప్రశ్నించారు. జలాశయాల్లో నీరు లేకపోవడం, పంటలు ఎండిపోవడం వంటీ ఫోటోలు. వీడియోలు పెట్టి కొన్ని మీడియా సంస్థలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబర్ లో రాబోయే ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు ఉంచాల్సిన బాధ్యత వారిపై ఉంది కాని చేయాల్సిన పనులు చేయకుండా భాధ్యత విస్మరించి మాపై రాళ్ళేయడం తగదని మండిపడ్డారు. కాళేశ్వరం ఫలితం ఎవరికి దక్కిందో అందరికి తెలిసిందేనని పొంగులే? గుర్తు చేసారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒకటి రెండు ఎంపీ సీట్లు గెలిస్తే గొప్ప అనుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ. మాకు ఎంఐఎం మద్దతు తెలపుతుంది. ఇతర పార్టీల నుండి మా పార్టీలోకి రమ్మని మేం ఎవరిని అడగటం లేదు. వారికై వారు స్వచ్ఛందంగా వస్తున్నారని గుర్తు చేశారు. మేం ఇంకా గేట్లు ఎత్తలేదని ఎత్తితే వరద ఆగదని చేరికలపై వ్యాఖ్యానించారు. మేం చెప్పిందే చేస్తున్నం. గత పాలకుల అవినీతి మీద పోరాడుతూనే. డిస్టర్బ్ అయిన వ్యవస్థను దారిలో పెడుతున్నామన్నారు. 5ఎకరాలకు రైతు బంధు అని చెప్పినట్టే ఇస్తున్నామన్నారు. జీతాల చెల్లింపుల్లో కొంత ఆలస్యం అయిన మాట వాస్తవమే. ఆ దిశగా పరిష్కారం కోసం పనిచేస్తున్నా మన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడేందుకు వెనుకాడ బోమమని.. 14స్థానాలు గ్యారెంటీ గెలుస్తామన్నారు. రెండు సంవత్సరాలు కంటే ఎక్కువగా ఉన్న అధికారులను మొత్తం షిఫ్ట్ చేస్తాం... రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేస్తామని.. ధరణి లో మంచి అంశాలు ఉంటే ఉంచి.. భూమాత పోర్టల్ ను తీసుకొస్తామని ప్రకటించారు. ధరణిపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ధరణికి సంబంధించి తన వద్ద మరింత సమాచారం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేస్తామని.. వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్యలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి ఫోన్లను ట్యాపింగ్ చేయడం లేదని స్పష్టం చేశారు. ధరణి ద్వారా జరిగిన అక్రమాలన్నిం టినీ ఆధారాలతో సహా బయటపెట్టి, శ్వేతపత్రం విడుదల చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గత సర్కారు ధరణిని రహస్య డాక్యుమెంట్‌గా చూసిందని, తమ ప్రభుత్వం ఏదీ దాచి పెట్టదని స్పష్టం చేశారు. ధరణిలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విషయాలను తొలగించి.. మంచి వాటిని కొనసాగిస్తామన్నారు. గురువారం మీడియా ప్రతినిధులతో మంత్రి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రిజిస్ట్రేషన్ల శాఖను కూడా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ సమస్య నుంచి బయటపడ్డామని, మంచి నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసే ప్రసక్తే లేదన్నారు. మీడియా అకాడమీ ఛైర్మన్‌తో చర్చించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కచ్చితంగా తెలంగాణలో 14 స్థానాలు గెలుస్తుందని, ఇప్పుడున్న పరిస్థితుల్లో బిఆర్ఎస్‌కు ఒకటో, రెండో వస్తే గొప్ప అని వ్యాఖ్యానించారు.

# నమామీ గంగే ప్రాజెక్ట్..!

## పని ఏమైంది?





పార్లమెంట్ ఎన్నికల నాగారా మోగింది! మొత్తం దేశమంతా రాజకీయ పార్టీలు ఎన్నికల రంగంలో దిగడానికి సిద్ధం అయిపోయారు. పీఎం నరేంద్ర మోడీ ప్రచార రంగంలో దిగిపోయారు. మూడోసారి గెలుపు కోసం తంటాలు పడుతున్నారు. పీఎం నరేంద్ర మోడీ డ్రీం ప్రాజెక్ట్ నమామి గంగే! గంగను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు! కొలుస్తారు! మూడు దశాబ్దాల క్రితం రాజ్ కపూర్ సిని మా ఒకటి తీశారు. అతని మూడో కొడుకు రాజీవ్ కపూర్ హీరోగా, మందాకిని హీరోయిన్‌గా తీశారు. చిత్రం చాలా బాగా ఆడింది. చిత్రం పేరు 'రామ్ తేరి గంగా మైలి' ఈ చిత్రంలో గంగను చూయిస్తారు. పవిత్ర తను గంగ తో పోల్చే వారు, రాం తేరి గంగా మైలీ హెూగయి అనే అద్భుతమైన లతా మంగేష్కర్ పాడిన పాట కూడ ఈ సినిమాలో ఉంది! అలాంటి గంగ లో కోవిడ్ సందర్భంగా కాల్చడానికి, పూడ్చడానికి స్థలం లేక మృతుల శవాలు కూడా కొట్టుకుని వచ్చిన దృశ్యాలు యూపీ లో కనిపించాయి. గంగా భారీగా కాలుష్యం బారిన పడింది. 1986 నుంచి గంగను శుభ్రం చేయాలని అప్పటి కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను రూపొందించింది. 2018లో గంగను శుభ్రం చేయాలని జూన్ 22 నుంచి ఆందోళన చేసిన ప్రొఫసర్ అగర్వాల్ మరణించారు. కేంద్రం ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోడీ 20,000 కోట్ల బడ్జెట్ కేటాయించి 346 ప్రాజెక్ట్ లు చేపట్టారు. ఇందులో 161 పూర్తి అయ్యాయి. క్లీనింగ్ పనులు ఎనిమిది ఏండ్లు దాటినా దేశం 75 ఏండ్ల స్వతంత్ర అమృత మహెూత్సవం ను జరుపుకుంటున్నప్పటికీ ఇంకా నమామి గంగే పనులు సగం కూడా పూర్తి కాలేదు. ఈలోపు మంత్రి గతంలో ఒకరు ఈ పనుల్లో అవినీతి జరిగిందని చేసిన ప్రకటన యూపీ సీఎం యోగి ప్రభుత్వాన్ని కొంత ఇబ్బంది పెట్టింది.

**కలుషితం అవుతున్న గంగ!**

గంగ మొత్తం కలుషితం అవుతున్నది. నేషనల్ మిషన్ ఫర్ క్లీనింగ్ పనులను అదాని షాపూర్జ పల్లోని గ్రూప్ చేపట్టింది. యూపీలో 104, ఉత్తరాఖండ్‌లో 59, బీహార్‌లో 53, ఝార్కండ్‌లో 13, వెస్ట్ బెంగాల్‌లో 62, ఢిల్లీ లో 12, హిమాచల్ ప్రదేశ్‌లో 1, హర్యానాలో 2, రాజస్థాన్ లో ఒకటి మిగిలిన చోట 39 ప్రాజెక్టులు నమామి గంగే ప్రాజెక్ట్ కు సంబంధించి చేపట్టగా ఇందులో 161 మాత్రమే పూర్తి అయ్యాయి. బడ్జెట్ 30,235 కోట్లకు పెరిగింది. 2014-15 నుంచి పనులు కొనసాగుతున్న పరిస్థితి ఉంది.

**ఏడాది క్రితమే పూర్తి కావాల్సిన పనులు**

గత ఏడాది చివరి కల్లా పనులు పూర్తి కావాల్సిన ఉంది. కాని పూర్తి అయ్యే పరిస్థితి లేదు. 2013 డిసెంబర్ 20 న పీఎం నరేంద్ర మోదీ గంగ మన సంస్కృతికి ధారా అని, కాపాడుకుంటారు అని చెప్పారు. బడ్జెట్ ఖర్చు కమిటీ వేసారు. నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్, హై కోర్టు కూడా గంగ క్లీనింగ్ పనుల మీద అసంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అంతకు ముందు ఎన్నికల్లో మొదటి అంశంగా ఉన్న బిజెపి ఎజెండా, ఎన్నికల హామీ పత్రంలో 2019 లో ప్రకటించిన 73 అంశాల్లో నమామి గంగా 73 వ అంటే ఆఖరి అంశంగా పేర్కొనడం జరిగింది. ఎందుకో అలా మ్యానుఫాస్టోలో పేర్కొన్నారు వారికే తెలియాలి.. హామీ ప్రకారం అది ఇప్పుడప్పుడే పూర్తి అయ్యేది కాదని డిసైడ్ అయి పోయారు కాబోలు? సహజంగా నదులతో మనిషి గుండె, హృదయం అనుసంధానం అయిపోతుంది. వాటిని చూస్తే, దగ్గరగా వెలితే ఎంతో సంతృప్తి ఉంటుంది. మనిషి చాలా రిలాక్స్ అవుతాడు,

**22 ఏండ్లుగా నత్త నడకే..**

గంగా, యమునాను శుభ్రం చేసే ప్రణాళికలు గడచిన 22 ఏండ్లు గా ఎన్నో రూపొందించారు. కాని నిఘా సరిగా లేక కమిటీలు శ్రద్ధ తీసుకోక, కనీసం ఎంత ఖర్చు అయింది, ఏఏ ప్రాజెక్ట్ పని ఎంతజరిగింది? నిధుల దుర్వినియోగం ఆరోపణలు నిజామా.. అబద్ధమా.. అని తేల్చడానికి కనీసం సమీక్ష సమావేశాలు లేవు. అంతా హడావిడే.. 38 ఏండ్ల నుంచి క్లీనింగ్ జరుగుతూనే ఉంది. పరిశ్రమల కలుషిత నీరు కాలువలు గుండా కలుస్తూనే ఉన్నాయి. పొల్యూషన్ బోర్డు నియంత్రణ లేదు. 75 ఏండ్ల సంకల్పం పూర్తి కి చిత్తశుద్ధి, పట్టుదల లేదు... కాగితాల మీద పారిశుధ్యం ప్రోగ్రెస్ కూడా సరిగా కనిపించని పరిస్థితి ఉంది.

**ఏటా 10 లక్షల టన్నుల బట్టలు నదుల్లో..**

నిజానికి గంగా, గోదావరి, యమునా చాలా నదులను తన స్వార్ధమ్ కోసం మనిషి, సోకాల్డ్ అభివృద్ధి పేరిట ప్రభుత్వాలు సర్వనాశనం చేస్తున్నారు. అడవి నరికివేత, కొండలు, గుట్టల ధ్వంసం ఫలితంగా వెరసి అన్ని రకాల కాలుష్యం పెరిగి వరదలు, తుఫాన్లు వస్తున్నాయి. భారీగా ప్రాణ నష్టం, ఆస్తుల నష్టం జరుగుతుంది. ముందు ఈ విషయాలను అర్థం చేసుకోవాలి. దేశంలో ప్రతీ ఏడు 10 లక్షల టన్నుల బట్టలను నదుల్లో వేయడం వల్ల కూడా అవంతరాలు ఎదురవుతున్న విషయాన్ని విస్మరించలేము! ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయలేక పోవడానికి కారణాలు లేవు! అశ్రద్దే ప్రధాన కారణం! గంగ మీద ప్రేమ మాటలకు, కాగితాలకే పరిమితం అయ్యింది!



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

---

### తప్పని పానిపట్టు యుద్ధాలు..

# పాతాళ లోకానికి నీటి నిలువలు

మానవునితో పాటు ఎక్కడానికి బ్రతకడానికి నీరే జీవనాధారం. నిత్య జీవితంలో మనం చేసే ప్రటపని నీటి లభ్యత మీదనే ఆధారపడి ఉంటుంది. మానవుని నిర్లక్ష్యం వలన నీటి పొదుపు పద్ధతులు పాటించకపోవడం, నీటి వనరులను పెంచుకోక పోవడం వలన మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. ఇది ప్రస్తుతం ప్రపంచలోనే ఎన్నో దేశాలను పట్టిపీడిస్తున్న ఎంతో తీవ్ర మైన త్రాగునీటి సమస్య. 2025 సంవత్సరం నాటికి దాదాపు యాభై దేశాలలో నీటి కొరత తీవ్రరూపం దాలుస్తుందని ఐక్యరాజ్యసమితి గతంలోనే హెచ్చరించింది. సమీప భవిష్యత్తులో మన భారతదేశం కూడా ఉండటం దురదృష్టకరం.. 1992లో బ్రెజిల్ లోని రియోడిజి నీ రియా జరిగిన అంతర్జాతీయ పర్యావరణ అభివృద్ధి సంస్థ సదస్సులో నీటి సమస్యను గుర్తించి ప్రతి సంవత్సరం మార్చి 22 న ప్రపంచ నీటి దినోత్సవంగా నిర్వహించి ప్రజల్లో విస్తృతమైన అవగాహన కలిగించాలని నిర్ణయించింది. 2021 సంవత్సరంలో వ్యాల్యూయింగ్ వాటర్ పేరిట అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.



**జలమే బలం:** భూగోళంపై మనుగడ సాగిస్తున్న కోట్లాది ప్రాణులకు నీరే ప్రాణాధారం. మన పూర్వీకులు నీటి వనరుల చోటే జనావాసాలు ఏర్పరచుకొని అభివృద్ధి చెందాయి. నాగరికత అభివృద్ధి చెందాలంటే గ మానవ జీవితానికి ఆర్థిక భవ లాన్ని అభివృద్ధిని చేకూర్చే అతి విలువైన వనరులు నీరు మాత్రమే. మన నిత్య జీవితంలో చేసే ప్రతి పని నీటి చుక్కలు పైన ఆధారప డి ఉంది అనేది చారిత్రక సత్యం. సకల జీవులకు అవసరమైన నీటిని మానవ తప్పిదాలతో అవసరం కన్నా ఎక్కువగా విచ్చలవిడిగా వినియోగిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన నీటి సమస్యకు కారణం అవుతున్నాం. తద్వారా కనీస అవసరాలకు నిత్య జీవితంలో అవసరం వీడియో చిత్రం కొనుక్కునే దుస్థితి ఏర్పడింది. జలాశయాలు, నదులు, సముద్రాలను సైతం కలుషితం చేస్తూ నిర్జీవంగా మార్చేస్తున్నాడు. మానవ తప్పిదాల వలన అనేక ప్రాణాలను కనుమరుగవుతున్నాయి.

**ఐ.రా.స ముఖ్యోద్దేశాలు**

సగటున ప్రతి మనిషి వాడే నీటిని శాతాన్ని తగ్గించడం.
నీటి నిల్వలు చేసే పద్ధతులను పాటించాలని నొక్కి చెప్పడం.
నీటిని దుబారాగా ఖర్చు చేయరాదని ప్రజలో విస్తృతంగా అవగాహన కల్పించడం.
టి పొదుపు పద్ధతులు తెలియజేయడం.

**నీటిని ఇలా పొదుపు చేద్దాం**

కాలకృత్యాలకు అవసరమైనంత నీటిని మాత్రమే ఉపయోగించాలి. కుళాయిలు ఉపయోగించిన వెంటనే నిలుపుదల చేయాలి. కూరలు పండ్లు కడిగేటప్పుడు అవసరమైన నీటినే వాడాలి.. బట్టలుతికే సమయంలో కుళాయిని ఆపి నీటి వృదాను అరికట్టాలి. రాత్రిపూట బిందెల నీళ్లు వృధాగా పారవేయకుండా మొక్కలకు, ఇతర అవసరాలకు వినియోగించాలి. నీటి లీకేజీని వెంటనే అరికట్టాలి. నీటి కాలు ష్యాన్ని నివారించాలి. ఇంకుడు గుంతలు నిర్మించుకునే ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. రహదారుల పక్కన ఇంకుడు గుంతలు నిర్మించి వాన నీటిని పొదుపు చేయాలి. చెరువులో పూడిక చూసి నీటి నిల్వలు పెంచాలి. కనీసం 3 నుండి 5 మీ.. లోతు ఇసుక నిల్వలు ఉండాలని చెప్పే "వాల్టా" అతిక్రమించిన వారిని పై బెయిలబుల్ కేసులు విధించాలి. ప్రజలలో విద్యార్థులు యువత విద్యార్థులు అవగాహన కలిగించాలి.

**నీటిని ఇలా రక్షించాలి**

చెరువులు కుంటలు చెక్ డ్యాంలు విరివిగా నిర్మించాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను నేలలో 20 కొండ భూగర్భ జలాలు రక్షించాలి. ఫ్యాక్టరీ నుండి వెలువ వ్యక్తులను నదులు వాగులు కలవకుండా చర్యలు తీసుకోవాలి. కర్మాగారాలలోన వెలువడే కలుషిత నీటిని ఈటిపి .ఎఫ్లుఎంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా కలుషిత నీటినే శుభ్రం చేసి తిరిగి వాడుకునేలా చేయాలి. నీటి కాలుష్య నియంత్రణ చట్టం 1974ను ఖచ్చితంగా అమలు చేయాలి. సిఆర్ ఈపి కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ ఫర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ సంరక్షణ పద్ధతులు చేయాలి. పండుగలలో వినియోగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల బదులు మట్టి లేదా పర్యావరణ వ్యవస్థ మాత్రమే నిర్మించాలి. వివిధ సందర్భాల్లో నదులను, జలాశయాలను కలుషితం చేసే రసాయన రంగులు బదులు సహజమైనవి వాడాలి. తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల పద్ధతిని పై రైతులకు అవగాహన కలిగించాలి భోజనం అనంతరం వదిన కలిగేలా అలవాటు చేసుకోవాలి.

**గుండేటీ యోగేశ్వర్,**
**పర్యావరణ వేత్త/రాష్ట్రపతి వాడు గ్రహీత,**
**మంచిర్యాల, సెల్:9848 254747**

---

## జల రక్షణే జన రక్షణ

జలం మన బలం
జలం మన గళం
జీవవైవిధ్యమే మన బలగం
జలమే జీవనాధారం
జలంతోనే జీవకోటి
మనుగడ
జలం లేకుంటే జీవంలేదు
జీవన యానానికి
జలం ఒక వాహకం
బ్రతకడానికి జలం
ఆరోగ్యానికి జలం
స్వస్థతకు జలం
స్వచ్ఛతకు జలం
పారిశుద్ధ్యతకు జలం
విద్యుశక్తికి జలం
పరిశ్రమలకు జలం
సాగుకు జలం
పచ్చదనానికి జలం
ఏరులై పారే జలం
ప్రగతి పురోగతి తోడు
నీటిని పొదుపుగా వాడు
వర్షపు నీటిని ఒడిసిపట్టు
భూగర్భ జలాన్ని కాపాడు
తరుగుతోంది
జలనిధి
పెంచడం మన విధి
భవిష్యత్తు తరాలకు
జల సిరులను పంచు
జల కాలుష్యం వద్దు
జల సంరక్షణే మన హద్దు
ప్రతినీటి చుక్కను పొదుపు
చేద్దాం
నీటి విలువను భవిష్యత్
తరాలకు తెలుపుదాం
స్వచ్ఛమైన తాగు నీటిని
అందిద్దాం
ఇళ్ళల్లో ఇంకుడు
గుంతలు
నీటి నిలువకై వాటర్ షెడ్స్
నీటి వృదాను అరికడుదాం
ప్రకృతి పర్యావరణ రక్షణ
కాలుష్య నియంత్రణ
భూమి కోత కట్టడిలో
భూ కాలుష్య నివారణలో
జల రక్షణ యజ్ఞంలో
సంపూర్ణ భాగస్వాములమై
జల రక్షణే జనరక్షణ
ధ్యేయంగా ఉద్యమిద్దాం



**నేదునూరి కనకయ్య**
**రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకానమిక్ ఫోరం**
**తెలంగాణ వికాస వేదిక,**
**కరీంనగర్, 9440245771**

---

# గురుదక్షిణ గుర్తు!

**పదేళ్ళలో పది సార్లయినా రాని మోదీ రోజుల వ్యవధిలోనే అయిదు చోట్ల తిరిగారు. ఈ లెక్కన వచ్చే 50 దినాల్లో ఇంకా ఎన్నిసార్లయినా రావొచ్చు. వస్తూ వస్తూ మనకు ఢిల్లీ నుంచి ఇప్పటికిప్పుడు ఏమీ తెచ్చే ఛాన్స్ ఉండదు. ఎందుకంటే ఆల్రెడీ ఎన్నికల కోడ్ ఫోర్సులోకి వచ్చింది కాబట్టి. ఇప్పటికే చాలా ఇచ్చానని లెక్కలు చెబుతున్నారు.**




ఇగ ఉత్త చేతులతోనే వస్తున్నా..గట్టి మాటలే చెప్తున్నారు. నన్ను, నిన్ను అని కాదు. మొత్తం తెలంగాణలోని మనందరినీ టీచర్లను మాత్రం చేశారు. జీత భత్యాల కొలువైతే కాదు సుమీ. టీచర్లు/గురువులుగా మనల్ని భావిస్తున్నందున ఏదైనా "దక్షిణ" మాత్రం ఎక్స్ పెక్ట్ చేయొద్దు. ఎందుకంటే మోదీజీ దక్షిణ భారతానికి ముఖ ద్వారమైన తెలంగాణతో అనుబంధం కోసం "ఎన్నికల" నేపథ్యాన్ని ముహూర్తంగా నిశ్చయించుకున్నారు. తెలుగులో సంభాషణకు ఆసక్తి చూపుతున్నారు. సాంకేతికత ఆలంబనగా మన భాషతో టచ్ లో ఉంటానని చెప్పుకొస్తున్నారు. ఈ ప్రయత్నంలో తప్పులు ఉంటే సరి చేయాలని సూచిస్తున్నారు. మీరంతా నా టీచర్లు అంటూ ఉత్సాహం కలిగిస్తున్నారు. తెలంగాణలో బీజేపీ తలపెడుతున్న ఎన్నికల ప్రచార సభల్లో పీఎం స్థానిక భాషలోనే ఉపన్యాసం మొదలు పెడుతున్నారు. ఇప్పటికే ఆదిలాబాద్, సంగారెడ్డి, మల్కాజిగిరి(రోడ్ షో మాత్రమే), నాగర్ కర్నూల్ మీటింగుల్లో ఆ విధంగా ప్రసంగించారు. ఇక జగిత్యాలలోనైతే తెలుగు భాష పరంగా లోతుగా మాట్లాడారు. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు.. అంటూ మొదలెట్టారు. "...నాలుగు వందలు దాటాలి. బీజేపీకి ఓటు వెయ్యాలి.." అని తెలుగులో పిలుపిచ్చారు. "..దేఖియే మైనే ఏక్ కామ్ కియాహై. టెక్నాలజీకే మదత్ లేరే. మై అబ్ తెలుగుమే ఆప్ సే బాత్ కర్నా చాతాహూ. లేకిన్ ఇస్కే లియే ఏక్ కామ్ కర్నే పడేగ. ఆప్ అప్నే మొబైల్ ఫోన్ పర్.. సోషల్ మీడియామే జో ఎక్స్ హై వహ జాకర్ కే నమో ఇన్ తెలుగు హాండిల్ పర్ జాయియే. వహా ఆప్ కా సేవక్(మోదీ) ఆప్ సే తెలుగుమే బాత్ కరేగా. ఆప్ సున్ కర్కే క్యా క్యా గల్తీ, కమీ ఆరహాహై..క్యా ముజే బతాయింగే క్యా? ఆప్ మేరే టీచర్. ముజే సిఖాయింగే తెలుగు. మై తెలుగుమే బాత్ కర్నా చాతాహూ. ఇస్లీయే మైనే టెక్నాలజీక ఉప్ యోగ్ కియా హై. పూరా తెలంగాణ ఆప్నే మొబైల్ ఫోన్ పర్ మోదీకో తెలుగుమే సునే. కిసీకోభీ బోల్ సక్తే హై. గడ్ బడ్ మత్ కర్. మోదీ మేరీ జేబ్ మే హై.." అనాలి అని చమత్కరిస్తూ తెలంగాణ ప్రజలతో కనెక్టివిటీకి ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా తెలంగాణలో పట్టు ద్వారా దక్షిణాదికి రాష్ట్రాల్లో బీజేపీ ప్రాభవం కోసం భాషా బంధాన్ని ఒక ఉపాయంగా మలుచుకుంటున్నట్టు విదితం అవుతోంది. కర్నాటకలో అధికారం వస్తూ పోతూ ఉంది. కేరళ, తమిళనాడుల్లో ఇక్కడి మాదిరి గెలుపు స్థాయిలో సరికొత్త ఆశలు డొటే. భౌగోళికంగానే గోవా దక్షిణాదిన ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో చిన్నగా పొత్తయితే పెట్టుకుంది. 400 ఎంపీ సీట్ల టార్గెట్‌తో ఉత్తరాది ఫోకస్‌ను దక్షిణాదిపైకి కూడా మళ్ళించింది. దీనినే జాతీయ స్థాయిలో ఇపుడు "సౌత్ పుష్"గా పేర్కొంటున్నారు. తెలుగు భాషలో సహకారానికే మనకు మోదీ "టీచర్" అనే ఆదరణ పూర్వక హెూదా ఇచ్చారని గుర్తు పెట్టుకోవాలి. మోదీ రాకపోకలు, స్పీచులు బీజేపీ శ్రేణులకు జోష్ ఇస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ మటుకు ఎటొచ్చీ బగ్గ రంది లేనిది బీజేపీనే. సిటింగ్ ఎంపీ స్థానాలు 4కు మించే గెలుపు ఖాయమని బిందాస్‌గా ఉన్నది. వంద రోజుల పాలనకు రెఫరెండం అంటోంది కాంగ్రెస్. సింగిల్ డిజిట్ ఊసే తన డిక్షనరీలో ఉండొద్దనే శపథానికి తగ్గట్టు రెండంకెలకు తండ్లాడుతోంది. అందుకే అభ్యర్థుల ఎంపికలో పురిటి నొప్పులు పడుతోంది. ఇవి రెండు జాతీయ పార్టీలు. ఇక జాతీయ పార్టీగా సంతరించుకునే వేగంలో అదుపు తప్పి బోల్తా పడిన "కారు" పార్టీ బీఆర్ఎస్‌దే అసలు గోస. మన రాష్ట్రంలోని 17 లోక్‌సభ సీట్లకు గాను క్రితం ఎన్నికల్లో ఎక్కువగా 9 కైవశం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, నేతల ఎగ్జిట్‌తో కష్టాలు కాంపౌండ్ లోకి ఎంట్రీ ఇచ్చాయి. విజేతలయ్యే ఎంపీల సంఖ్యలో అయితే మొదటి, లేదంటే రెండో ప్లేసు తమదేనని బీజేపీ బేఫికర్‌గా ఉంది.



**ఇల్లెందుల దుర్గాప్రసాద్**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**హైదరాబాద్, 9440850384**

---

# కరువు కోరల్లో గాజా

18 మార్చ్ 2024న ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐ.పి.సి) విడుదల చేసిన నివేదిక ప్రకారం గాజాలో మారణహెూమం ఆగకపోతే మే నెల 2024 నాటికి పాలస్తీనాలోని గాజా ఉత్తర ప్రాంతం కరువు కోరల్లో చిక్కుకుంటుందని, మిగిలిన ప్రాంతం కూడా ప్రమాదకరంగా మారబోతిందని హెచ్చరించింది. కరువు పరిస్థితులను గుర్తించడంలో మిలియన్ల మంది ప్రాణాలను కాపాడేందుకు అవసంమైన ప్రతిస్పందనను తెలియజేయడంలో ఐపిసి కీలక పాత్ర పోషిస్తుంది. ఐపిసి ప్రకటన గాజా ప్రజలు ఎదుర్కొంటున్న భయంకరమైన పరిస్థితిని ఎత్తిచూపింది. సంక్షోభానికి ముందు గాజాలో జనాభాకు సరిపోయినంత ఆహారం ఉండేది. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 0.8% మంది మాత్రమే తీవ్రమైన పోషకాహార లోపంతో ఉండేవారు. ఉత్తర ప్రాంతాలలో ఈ ఫిబ్రవరి నాటికి ఆ సంఖ్య 12.4%, 16.5% మధ్య ఉంది. ఇప్పుడు ప్రజలు చనిపోతున్నారు. ఇంకా చాలా మంది అనారోగ్యంతో ఉన్నారు. బయట నుండి ఎక్కువ ఆహారాన్ని అనుమతించకపోతే మిలియన్ మందికి పైగా ప్రజలు ఆకలిని విపత్తు ఎదుర్కొంటారు. గాజాలో సగం మంది సుమారు 10 లక్షల ప్రజలు ఆహార భద్రతను కలిగిలేరు. ఉత్తర భాగం జనాభాలో 70 శాతం అంటే సుమారు 2,10,000 మంది కరువు విపత్తులో భాగం అవుతారు. మానవతా సంస్థలు పంపించే ఆహారంతో కూడిన ట్రక్కులను గాజా లోనికి పంపించకుండా మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్ దళాలు ఈ విపత్తుకు కారకులవుతారు. శస్త్రచికిత్సలు లేకపోవడం, అవయవాలను కోల్పోయే జనాలు, క్యాన్సర్, డయాబెటిస్‌తో బాధపడుతున్న రోగులు, జన్మనిచ్చిన తల్లులు, నవజాత శిశువులు, అందరూ ఆకలితో బాధపడటం, దానిని వెంటాడే వ్యాధుల నుండి కోలుకోవడానికి ప్రయత్నించడం కరువు పరిస్థితులలో కలగొచ్చు.

---

# జలమే జగతికి మూలం



**అన్ని గ్రామాలకు పరిశుద్ధమైన నీటిని అందించటం. ప్రభుత్వం ఆధ్వర్యంలో నీటిపారుదల నీటి పునర్వినియోగం, నీటి పొదుపు వంటి పద్ధతులను వివిధ గ్రామాలలో పట్టణాలలో అమలు చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి వర్షపు నీటిని సంరక్షించాలి చెట్లను పెంచుకోవాలి.**

జలం లేని జగతిని ఊహించలేము ఈ జగతిలోని ప్రతి జీవికి మూలాధారం జలం. నీటి బిందువులే జీవన స్రవంతి, ప్రకృతి అందించే అమూల్యవరం నీరు. ప్రతి జీవికి నీటీ విలువ తెలియాలి. నీటి బిందువు ఒక చిన్న మెరుపై మేగంలా ఎగిరి వర్షంలో కురిసి భూమిని తాకి పంటలను పెంచి చెట్లకు తోడై జీవులకు ఆధారమైన నీరు ఒక అద్భుత వరమే. నదులు, చెరువులు, సముద్రాలు, భూగర్భ జలాలు ,మంచుకొండలు, అన్నీ కలిసి జీవన జలాధారమైన, నీటి పరిరక్షణ మన బాధ్యత. 1992లో రియో డి జెనీరోలు జరిగిన ఐక్యరాజ్యసమితి పర్యావరణ సదస్సులో ప్రపంచ జల దినోత్సవం స్థాపించబడింది. ప్రతి సంవత్సరం మార్చి 22న జరుపుకునే ప్రపంచ జల దినోత్సవం, మన జీవితానికి అత్యంత కీలకమైన వనరు అయిన నీటి యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. ఈ దినోత్సవం యొక్క లక్ష్యం, బాధ్యతాయుతమైన నీటి వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ సురక్షితమైన నీటి లభ్యతను మెరుగుపరచడం.

భూమిపై ప్రతి జీవికి నీరు అత్యంత అవసరం. తాగటానికి, వ్యవసాయానికి, పారిశ్రామిక ప్రయోజనాలకు, పరిశుభ్రతకు నీరు చాలా అవసరం. నీరు లేకుండా జీవం ఉండదు. మనం తాగడానికి, స్నానం చేయడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు, విద్యుత్తు ఉత్పత్తికి, మరియు ఇంకా అనేక అవసరాలకు నీటిని ఉపయోగిస్తాము. భూమిపై 70% కంటే ఎక్కువ నీరు ఉన్నప్పటికీ, మానవ వినియోగానికి అనుకూలమైన తాజా నీటి శాతం చాలా తక్కువ.

నీటి సంరక్షణ యొక్క ప్రాధాన్యత ప్రపంచ జనాభా పెరుగుదలతో పాటు నీటి డిమాండ్ కూడా పెరుగుతుంది. నీటి వనర్లు పరిమితమైనవి. కాలుష్యం వల్ల నీటి వనరులు కలుషితమవుతున్నాయి. నీటిని పొదుపుగా వాడకపోతే భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంటుంది. నీరు లేకుండా జీవం ఉండదు. మానవులు జంతువులు మొక్కలు అన్ని జీవించడానికి నీరు చాలా అవసరం. శుభ్రమైన నీరు తాగటం వల్ల అనేక వ్యాధులను నివారించి ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుంది. వ్యవసాయానికి నీరు చాలా అవసరం నీరు లేకపోతే ఆహార పంటలు పండించడం చాలా కష్టం. ఆర్థిక వ్యవస్థకు పరిశ్రమల అభివృద్ధికి విద్యుత్ ఉత్పత్తికి రవాణా వంటి అనేక రంగాలకు నీరు యొక్క ఆవశ్యకత ఎంతైనా ఉంది. భూమి ఉపరితలం పై 71% నీటితో కప్పబడి ఉన్నప్పటికీ త్రాగునీటికి అనుకూలమైన నీరు చాలా తక్కువ. నీటి యొక్క ప్రాముఖ్యతను గుర్తించుకోవడానికి మరియు దానిని పరిరక్షించడానికి ప్రజలను ప్రోత్సహించాలి.

ప్రపంచవ్యాప్తంగా నీటి సంక్షోభం ఎక్కువగా ఉంది. ప్రపంచంలో 2.2 బిలియన్ల మంది ప్రజలు శుభ్రమైన తాగునీటికి అందుబాటు లేకుండా బాధపడుతున్నారు. నీటి కాలుష్యం, అధిక వినియోగం, వాతావరణ మార్పు వంటి అనేక కారణాల వల్ల ఈ సంక్షోభం మరింత తీవ్రతరం అవుతుంది. ప్రపంచ జల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ. ఈ దినోత్సవం ఈ దినోత్సవం సందర్భంగా, నీటి సంక్షోభం గురించి అవగాహన కల్పించడానికి మరియు దాని పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడానికి ఒక ముఖ్యమైన అవకాశం. ప్రభుత్వాలు, సంస్థలు, పౌరులు ఈ సందర్భంగా కలిసి పనిచేయడం ద్వారా నీటిని పొదుపు చేయడం, నీటి వనరులను రక్షించడం, మరియు నీటి సుస్థిరతను పెంపొందించడం వంటి లక్ష్యాలను సాధించవచ్చు. ప్రపంచ జల దినోత్సవం 2024 సంవత్సర ప్రపంచ జల దినోత్సవం థీమ్ "నీటి సుస్థిరత కోసం సహకారం". ఈ థీమ్ ద్వారా, నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి అన్ని వర్గాల ప్రజల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది.

మనంలో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపు చేయడానికి మరియు నీటి వనరులను రక్షించడానికి చిన్న చిన్న చర్యలు తీసుకోవడం ద్వారా ప్రపంచ జల దినోత్సవంలో పాల్గొనవచ్చు. కొన్ని చిట్కాలు. స్నానం చేసేటప్పుడు లేదా బ్రష్ చేసేటప్పుడు నీటిని వృథా చేయకుండా ఉండండి. టాయిలెట్ లీకేజ్ లను సరిచేయండి. వర్షపు నీటిని పొదుపు చేయండి. నీటి పొదుపు ఉపకరణాలను ఉపయోగించండి. నీటి కాలుష్యాన్ని నివారించాలి. 2050 నాటికి ప్రపంచ జనాభాలో నాలుగు బిలియన్లు మంది నీటి కొరతను ఎదుర్కొనే అవకాశం ఉంది. కాబట్టి నేటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలి. వర్షపు నీటిని పొదుపు చేయటానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. నీటి కాలుష్యాన్ని నివారించటానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. నీటి సంక్షోభం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. రైన్ వాటర్ హార్వెస్టింగ్ వంటి నీటి సంరక్షణ పద్ధతులను ఆచరించాలి.

2024 నీటి విలువ నేపధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని. నీటిని నిలువ చేయటం నీటిని స్థిరంగా ఉంచటానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. నీటి కొరత సమస్యను పరిష్కరించడానికి సిస్థిర పద్ధతులను అభివృద్ధి చేయవలసిన అవసరం ప్రభుత్వాల మీద ఉంది. భారత ప్రభుత్వం 2019లో జాతీయ జల మిషన్ ను ప్రారంభించింది. ఈ మిషన్ లక్ష్యం 2024 నాటికి దేశంలోని అన్ని గ్రామాలకు పరిశుద్ధమైన నీటిని అందించటం. ప్రభుత్వం యొక్క ఆధ్వర్యంలో నీటిపారుదల నీటి పునర్వినియోగం, నీటి పొదుపు వంటి పద్ధతులను వివిధ గ్రామాలలో పట్టణాలలో అమలు చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి వర్షపు నీటిని సంరక్షించాలి చెట్లను పెంచుకోవాలి. భవిష్యత్ తరాలకు జీవన జలధారం అందించేందుకు నీటిని పరిరక్షించడానికి ప్రతిజ్ఞ చేద్దాం.



**పూసపాటి వేదాద్రి**
**కవి, సాహితీ విశ్లేషకులు**
**9912197694**

## తాగడానికి డబ్బులు ఇవ్వలేదనే.. కోపంతో కుమారుడి ఆత్మహత్య

**జవహర్ నగర్, మార్చి 21, (జనం సాక్షి):**
తాగడానికి డబ్బులు ఇవ్వలని కుమారుడు తల్లిని కోరగా.. ఇప్పటికే మద్యం తాగి ఉన్నావని డబ్బులు ఇవ్వడానికి నిరకరించగా.. కుమారుడు కోపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు కథనం ప్రకారం..జవహర్ నగర్ లోని మోహన్ రావు కాలనీలో బండారి నర్సింగావు, భార్య, కుమారుడు, కుమార్తెతో కలిసి నివాసముంటున్నాడు. పిల్లలిద్దరికి వివాహాలు చేయగా.. కుమారుడు రాజశేఖర్ డ్రైవర్గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. మద్యం ఆలవాటు ఉన్న రాజశేఖర్ నిత్యం తాగి వచ్చేవాడు. ఈ నెల 20న అప్పటికే మద్యంతాగిన రాజశేఖర్ తల్లికి ఫోన్ చేసి డబ్బులు కావాలని అడిగాడు. ఇప్పటికే తాగి ఉన్నానని డబ్బులు ఇవ్వడానికి నిరాకరించింది. ఇంటికి వచ్చిన రాజశేఖర్ (33) కుటుంబసభ్యులతో మాట్లాడి పడగ గదిలోకి వెళ్ళాడు. రాజశేఖర్ భార్య ప్రసవం కావడంతో తల్లిగారింట్లోనే ఉంటుంది. ఈ నెల 21 ఉదయం. రాజశేఖర్ లేవకపోడంతో తలుపులు పగులకొట్టి చూడగా అప్పటికే చీరతో సీలింగ్ ఫ్యాన్కు ఉరివేసుకుని విగత జీవిగా కనిపించాడు. పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫి ర్యాదు చేశారు. కేసునమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





## ఫైనాన్స్ కంపెనీలను బురిడీ కొట్టించిన దంపతుల అరెస్ట్..!

- మూడు ఫైనాన్స్ కంపెనీలను మోసం చేసిన నిందితులు
- కారు స్వాధీనం-బ్యాంకులో ఉన్న 11 లక్షలు సీజ్

**మల్కాజిగిరి,మార్చి 21(జనం సాక్షి)**
పలు ఫైనాన్స్ కంపెనీలను మాటలతో బురిడీ కొట్టించి డబ్బులు తస్కరించిన దంపతులను కేసు నమోదు చేసిన 24 గంటలలో మల్కాజిగిరి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని ఇద్దరూ భార్య భర్తలు ఓరో ఆన్లైన్ ఫైనాన్స్లో 382 గ్రాముల బంగారం తాకట్టులో ఉందని అట్టి బంగారాన్ని విడిపించి ఆనంద్ బాగ్ కేఎల్ఎం షాపింగ్ మాల్లో ఉన్న ఆక్సివ ఫైనాన్స్లో తాకట్టు పెడతామని మంగళవారం రాత్రి మేనేజర్ లావణ్యను సంప్రదించారు. ఓరా ఫైనాన్స్ రిసిప్ట్లో ఉన్న 14,85,551 ఈ డబ్బులు ఇస్తే ఆ బంగారాన్ని తీసుకొచ్చి మీ ఫైనాన్స్లో తాకట్టు పెడతామని నమ్మించి డబ్బులు తీసుకుని వెళ్లిపోయారు.భార్యాభర్తలు ఎంతకు తిరిగి రాకపోవడంతో మోసపోయామని గ్రహించి మేనేజర్ లావణ్య వారిపై అధికారులకు సమాచారాన్ని అందించారు. వెంటనే ఫైనాన్స్ కంపెనీ రీజినల్ మేనేజర్ సిద్ధం సిటీ ప్రవీణ్ కుమార్ మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు ఇద్దరు భార్యాభర్తలు దీకొండ శ్యాం కుమార్ ఇతని భార్య దాసరి రజిని అలియాస్ దీకొండ శ్యామలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా ఈనెల 11న కీసరలోని కొసమట్టం కంపెనీలో 14,లక్షల70,000, ఈనెల 14న ఏఎస్ రావు నగర్లోని ముత్తూట్ ఫైనాన్స్లో 14 లక్షల90,000 వెలు తీసుకొని పరారైనట్లు తెలిపారు. కుషాయిగూడ, కీసర పోలీస్ స్టేషన్లలో వీరుపై కేసులు నమోదయ్యాయి. వీరు నుండి 20 లక్షల విలువ చేసే స్కోడా కారు, వీరి బ్యాంక్ అకౌంట్లో ఉన్న 11 లక్షలను సీజ్ చేసి నిందితులను రిమాండ్ తరలించామని తెలిపారు.





## మురికివాడల్లోని డ్రాపౌట్స్ కోసం ఉచిత బ్రిడ్జి స్కూల్

**హైదరాబాద్, మార్చి 21 (జనం సాక్షి)**
మురికివాడల్లో చదువును మధ్యలో ఆపేసిన విద్యార్థుల కోసం హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్ హెచ్ ఎఫ్) ఆధ్వర్యంలో జల్పల్లిలో స్థానిక మసీదు సహకారంతో పహాడీ షరీఫ్ రోడ్, జల్పల్లి గేట్, అల్-అష్రఫ్ యునానీ హాస్పిటల్ ఎదురుగా ఉన్న మస్జిద్ ఈ-రెహ్మత్-ఈ-ఆలమ్లో మొదటి బ్రిడ్జ స్కూల్ ఏర్పాటైంది. ప్రైమరీ, మిడ్ స్కూల్ డ్రాపౌట్స్ కోసం ఉచిత బ్రిడ్జ స్కూల్ను ఏర్పాటు చేశారు. మొదటి బ్యాచ్లో ప్రాథమిక స్థాయి నుంచి మాధ్యమిక స్థాయి వరకు 110 మంది విద్యార్థులు ఉన్నారు. వీరంతా సమీపంలోని మురికివాడల నుంచి బ్రిడ్జ స్కూల్ కోసం నమోదయ్యారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి రవి నాయక్**

**మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 21 (జనం సాక్షి)**
ఈ నెల 28 న జరుగనున్న మహబూబ్ నాగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తీ చేయాలని రిటర్నింగ్ అధికారి, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ రవి నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజక వర్గ శాసన మండలి ఉప ఎన్నిక ఏర్పాట్ల పై నియోజక వర్గ పరిధి లోని మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వన పర్తి, నారాయణ పేట, గద్వాల, వికారాబాద్, రంగా రెడ్డి జిల్లాల ఏఆర్ఓలు, ఉప ఎన్నిక నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి ఉప ఎన్నిక నిర్వహణ, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లు సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఆర్ఓలు, నోడల్ అధికారులు సమన్వయంతో పని చేసి భారత ఎన్నికల సంఘం ఆదేశాల ననుసరించి ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఉప ఎన్నిక నిర్వహణకు పోలింగ్ సిబ్బంది సెక్టార్ అధికారులు, మైక్రో ఆబ్జర్వర్, పిఓ, ఏపిఓ ఇతర పోలింగ్ సిబ్బంది నియామకం చేసి ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా పిఓ, ఏపిఓ, ఇతర పోలింగ్ సిబ్బందికి మొదటి, రెండవ ఈ నెల 23, 26 తేదీల్లో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఉప ఎన్నిక బ్యాలెట్ పేపర్లో ప్రాధాన్యత ప్రకారం అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు భిన్నంగా నిర్వహించడం జరుగుతుందని, ఓటింగ్ విధానం పై శిక్షణ లో వివరించాలని అన్నారు. ఉప ఎన్నికకు 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ మహబూబ్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 27 న పోలింగ్ మెటీ రియల్ పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎస్కార్ట్ తో పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు సెక్టార్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారి జాగ్రత్తగా చేరవేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, వీడియో గ్రఫీ నిర్వహించడం జరుగుతుందని,అదే విధంగా సూక్ష్మ పరిశీలకులను నియమించనున్నట్లు తెలిపారు. పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్లు, సమకూర్చుకొని సిద్దంగా ఉంచుకోవాలని సూచించారు. వాహనాలు అవసరం అంచనా వేసి రవాణా నోడల్ అధికారి సిద్ధం చేసుకోవాలని అన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో, డిఆర్సి సెంటర్, కలెక్టర్ కార్యాలయాలలో పోలీస్ శాఖ తగిన బందో బస్తు సెక్యూరిటీ ప్లాన్ రూపొందించు కోవాలని అదనపు ఎస్పికి సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు (ఎంసిసి) రిపోర్ట్లు ప్రతి రోజూ పంపించాలని అధికారులకు సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, ఏఆర్ఓలు స్వయంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి కనీస వసతులు పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఎంఎల్సి నియోజక వర్గ పరిధిలోని జిల్లాల ఏఆర్ఓలు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి

**ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్**

**కాప్రా, మార్చి 21 (జనం సాక్షి)**
రాజకీయాలకు తావు లేకుండా తెలంగాణ ఉద్యమకారులందరూ ఏకతాటిపైకి వచ్చి హక్కులను సాధించుకోవాలని ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గం ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేడ్కర్ ప్రాంగణంలో ఉద్యమకారులు దామరపల్లి నరసింహారెడ్డిని రాష్ట్ర ఉద్యమకారుల పురం కార్యదర్శి, రాష్ట్ర కోఆర్డినేటర్గా కీర్తి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చిలుకూరి అఖిలేష్, ప్రొఫెసర్ సిహెచ్ పరందాములు అదేవిధంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోఆర్డినేటర్గా దొమ్మాటి కిరణ్ కుమార్ రావులను నియమిస్తూ, నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చీమా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందపరచిన హామీలను అమలు చేయాలని గుర్తు చేశారు, ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని అన్నారు. రాజకీయాలకు తావు లేకుండా పార్టీలకు అతీతంగా ఉద్యమకారులంతా ఏకతాటిపైకి వచ్చి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉప్పల్ నియోజకవర్గ చైర్మన్ తాదూరి గగన్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సుదర్శన్ రెడ్డి. కన్వీనర్ కందాల బల్దేవ్ రెడ్డి, ఉపాధ్యక్షులు జెనిగా విష్ణువర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, కోశాధికారి జంగా సుదర్శన్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బద్దినేని అనంతలక్ష్మి, సనత్ నగర్ నియోజకవర్గ చైర్మన్ పూల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**రజక సంఘం మరియు బీసీ ఐక్యవేదిక డిమాండ్**

**మల్కాజిగిరి, మార్చి 21 (జనం సాక్షి)**
మల్కాజిగిరి నియోజకవర్గంలోని జ్యోతి నగర్ దోబిఘాట్లో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దోబీ ఘాట్ రజక సంఘం మల్కాజిగిరి నియోజకవర్గం బీసీ కులాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పది రోజుల క్రితం జ్యోతి నగర్ ధూబిగాట్ లో ఏర్పాటు చేసిన సాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. పది రోజుల క్రితం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్, కార్పొరేటర్, ఎమ్మెల్యే ని కలిసి జ్యోతి నగర్ పార్కులో ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటామని వాళ్ళ దృష్టికి తీసుకురావడంతో వాళ్లుఐలమ్మ విగ్రహానికి సానుకూలంగా స్పందిస్తూ లెటర్లపై సంతకాలు చేసి ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పది రోజులకే గుర్తు తెలియని దుండగులు బుధవారం రాత్రి పార్కు తాళాలు బద్దలు కొట్టి విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ఈ విషయంపై జ్యోతి నగర్ దోబీ ఘాట్ రజక సంఘం మల్కాజిగిరి నియోజకవర్గం బీసీ సంఘాల ఐక్యవేదిక మండిపడ్డాయి,తెలంగాణ తల్లిగా భావించే ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయం ముందు,మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ ముందు బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగింది.ఈ విషయంపై వారు సానుకూలంగా స్పందించి దుండగులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లేనియెడల ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తామని రజక సంఘాలు బీసీ కులాల ఐక్యవేదిక డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక మల్కాజిగిరి నియోజకవర్గం అధ్యక్షులు కామల్ల ఐలన్న, ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి, రజక సంఘం అధ్యక్షులు పాండు, ప్రధాన కార్యదర్శి ముదిగొండ లక్ష్మణ్, కాసర్ల నాగరాజు, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, యాదగిరి, శ్రీకాంత్, ఒగ్గు చంద్రశేఖర రావు, కరణం గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## తల్లి పిల్లల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**డిడబ్ల్యూ ఓ కృష్ణారెడ్డి**

**శామీర్ పేట్ మార్చి 21 (జనం సాక్షి):**
తల్లి పిల్లల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లావెల్ఫేర్ అధికారి కృష్ణా రెడ్డి అన్నారు. గురువారం పోషణపక్షం కార్యక్రమంలో బాగంగా శామీర్ పేట్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లుల సమావేశం నిర్వహించారు. శ్రీమంతాలు, అన్నప్రాసన జరిగింది. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ కృష్ణారెడ్డి, సూపెర్వైజర్లు పద్మమ్మ, రేణుక, అంగన్వాడీ టీచర్లు నిర్మల, శకుంతల, పప్పీ, భవాని, తల్లులు పాల్గొన్నారు.




## అట్ల శ్రీనివాస్ రెడ్డికి నేషనల్ లా స్కూల్ ఆఫ్ యూనివర్సిటీ అభినందనలు

**హైదరాబాద్ మార్చి 21 (జనం సాక్షి)**
నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుధాంశు కుమార్ వ్యాస రచన పోటీలో అత్యుత్తమ ప్రతిభ చూపిన అట్ల శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు. నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ గురువారం నిర్వహించిన వెబ్ నార్లో అట్ల శ్రీనివాస్ రెడ్డికి ధృవీకరణ పత్రంను అందించారు. ఈ సందర్భంగా అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం మార్చ్ 15 రోజును పురస్కరిం చుకుని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ నిర్వహించిన అంతర్జాతీయ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న వేల మంది రిసెర్చ్ స్కాలర్ లు, న్యాయ వాదులు, మెజిస్ట్రేట్లు, లా విద్యార్థులులో నుండి వంద మంది మాత్రమే వెబ్ నార్లో పాల్గొనే సువర్ణ అవకాశం నేను దక్కించు కోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల చట్టం మరియు రక్షణపై అంతర్జాతీయ నిపుణుడు అర్జెంటీనా దేశస్థుడు ఆంటోనినో సెర్రా క్యాంబాసీర్స్, డా యం కే భండారి, ఫౌండర్ డైరెక్టర్, గ్లోబల్ అకాడమీ ఆఫ్ లా టెక్ ఎడ్యుకేషన్ మరియు రీసెర్చ్, హైదరాబాద్, ప్రొఫెసర్ డా అశోక్ ఆర్ పాటిల్ వైస్ ఛాన్సలర్, నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ స్టడీ అండ్ రీసెర్చ్ ఇన్ లా రాంచీ పాల్గొన్నారు



## విద్యా వికాసానికి పాఠశాలలు పట్టుకొమ్మలు

**వ్యాఖ్యన్ ప్లే స్కూల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**ఎల్బీనగర్, మార్చి 21 (జనం సాక్షి)**
విద్యా వికాసానికి పాఠశాలలు పట్టుకొమ్మలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నాడు లింగోజిగూడ డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీ నందు నిర్వాహకులు కే మధుమతి, కే శ్రీకాంత్లు నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాఖ్యన్ ప్లే స్కూల్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని, నిర్వాహకులు కే మధుమతి, కే శ్రీకాంత్, రాధికలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నిర్వాహకురాలు మధుమతి ఎమ్మెల్యే ని పుష్పగుచ్చం ఇచ్చి సాదర ఆహ్వానం పలికారు. వ్యాఖ్యన్ ప్లే స్కూల్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి పాఠశాల ప్రయోగశాల వంటివనిఅన్నారు. ప్రతి ఒక్కరు పట్టుదలతో చదివి పాఠశాలల విద్యార్థులతో పోటీగా రాణించాలని సూచించారు. డివిజన్ అధ్యక్షులు వర ప్రసాద్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం ధర్మకర్త మధుసాగర్, కాలనీ వాసులు సత్యనారాయణ గౌడ్, అనిల్ రెడ్డి, కొండల్, సతీష్ తదితరులు పలికారు.

## శంషాబాద్ బస్టాండ్ ఆధునికరించాలి



- బెంగళూరు హైవేలో బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలి
- కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సంజయ్ యాదవ్

**శంషాబాద్, మార్చి 21 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్లపల్లి నరేందర్ తో కలిసి శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షులు కౌన్సిలర్ సంజయ్ యాదవ్ గురువారం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి శంషాబాద్ బస్ స్టేషన్ ఆధునీకరణతో పాటు బెంగళూరు హైవేలో పాలమకుల నుండి సాతాంరాయి వరకు బస్సు షెల్టర్ల ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. కౌన్సిలర్ సంజయ్ యాదవ్ మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా పేరుగాంచిన శంషాబాద్ లో వందలాది మంది విద్యార్థులు ప్రజలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ బస్సు కోసం ఎదురుచూస్తూ ఉంటున్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. అంతర్జాతీయంగా పేరుగాంచిన శంషాబాద్లో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. బస్ స్టేషన్ శిథిలావస్థలో ఉన్నా 3 పర్యాలు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇప్పటివరకు శంషాబాద్ బస్టాండ్ ను ఆధునికరించలేకపోయారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ కు తెలియజేశారు. శంషాబాద్ మున్సిపల్లో బస్ స్టేషన్లో సకల సదుపాయాలు కల్పిస్తామని బస్సు షెల్టర్లు ఏర్పాటు చేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంబడే పనులు మొదలైతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్, ప్రసాద్, నాగరాజు, మను యాదవ్ పాల్గొన్నారు.

## 21,22లలో ఎన్ఐఆర్డిపిఆర్లో కృత్రిమ మేధస్సు వర్క్ షాప్

**రాజేంద్రనగర్, మార్చి 21(జనం సాక్షి)**
హైదరాబాద్లోని ఎన్ఐఆర్డిపిఆర్లో గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్లో కృత్రిమ మేధస్సుపై అంతరాజ్తీయ స్కోపింగ్ వర్క్షాప్ విజయవంతంగా జరుగుతోంది. 21, 23లలో రెండు రోజుల అంతర్జాతీయ స్కోపింగ్ వర్క్షాప్ను నిర్వహించింది. గ్రామీణాభివృద్ధి పంచాయితీ రాజ్కు అంకితమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రీసెర్చ్ ల్యాబ్ను ఏర్పాటు చేయడానికి వర్క్షాప్ ఒక వేదికగా పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ డాక్టర్. జి. నరేంద్ర కుమార్ వర్క్షాప్ను ప్రారంభించారు, డాక్టర్ చంద్ర శేఖర్ కుమార్ పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్కు వినతి పత్రం

**వికారాబాద్ రూరల్ మార్చి 21( జనం సాక్షి)**
వికారాబాద్ నియోజకవర్గంలోని కోటపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో అవస్థలు పడుతున్న కార్మికులు. కార్మికులు ఈ విషయంపై గ్రామపంచాయతీ అధికారులకు మరియు మండల అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు అని వాపోయారు. తిరిగి మళ్లీ అధికారులు జీతాలు అడుగుతుంటే కార్మికులని ద్వేషించడం జరుగుతుంది అని బాధను వ్యక్తం చేయడం జరిగింది. ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ ఎలా కొనసాగించాలి చాలా ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి అని అన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తిన కనీసం ఆసుపత్రికి చూపించుకోవడానికి డబ్బులు లేవు ఎవరికి అడిగిన మన సమస్యను పరిష్కారం చేయకపోవడంతో విసుగు చెంది ఈరోజు మండల కేంద్రంలోని అంబేద్కర్కి మనవి పత్రం ఇస్తూ కోటపల్లి గ్రామపంచాయతీ కార్మికులు బాధను వ్యక్తం చేయడం జరిగింది. కార్మికులకు అండగా కోటపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ తాండూర్ నియోజకవర్గం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇక్బాల్, ప్రేమ్ కుమార్, ఉదయ్ కుమార్, దిలీప్ కుమార్, నసీం, ఇబ్రహీం, వెంకటేశం, సంజీవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సజావుగా సాగుతున్న పది పరీక్షలు

- పరిక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్
- విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించాలి
- కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 21(జనం సాక్షి):**
జిల్లాలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో గురువారం నాగర్ కర్నూల్ జిల్లా, పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న రెండు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, పరీక్ష కేంద్రంలోకి వెళ్లి పరీక్షలు కొనసాగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు పరిశీలించి, అధికారులు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రంలో త్రాగు నీరు, ఎఎన్ఎం ఏర్పాటుతో అత్యవసర మందులు ఏర్పాటును పరిశీలించారు. ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని, మరుగు దొడ్లు, త్రాగు నీరు ఏర్పాటు ఉన్నాయా అని అడుగగా అన్ని వసతులు ఏర్పాటు చేశామని చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్‌తో మరియు ఎలక్ట్రానిక్ పరికరాలతో ఎవరిని అనుమతించొద్దని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. గురువారం నిర్వహించిన ఆంగ్ల పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 10526 మంది విద్యార్థులకు గాను 10504 మంది విద్యార్థులు హాజరు కాగా 22 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు డీఈవో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ డీఈవో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 28 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోంది

- బిఆర్ఎస్, బిజెపిల నుండి కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు
- డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని, అందుకే వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీతారాంపేట మాజీ సర్పంచ్ గౌస్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చిన్న హస్సేన్, సయ్యద్ అక్బర్, సయ్యద్ ఖాసీం, దౌలత్ లతో పాటు మదనపురం మండలం తిరుమలయ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు ఆవుల కురుమన్న మన్యం శాఖాపూర్ తిరుపతి బలవంత్ లతోపాటు 15 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వాటిలో చేరిన వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 6 గ్యారంటీలను అమలు చేసి చూపించిందని, అందుకే బిజెపి , బిఆర్అస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నచింతకుంట, మదనపురం మండలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం




- లోక్ సభ అభ్యర్థుల విషయంలో ప్రధాన పార్టీలు పునరాలోచించాలి
- బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్

**మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 21 (జనం సాక్షి)**
రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థుల విషయంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు పునరాలోచించాలని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాస్ సాగర్ కోరారు. ఇప్పటికే అన్ని పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించడం జరిగిందని, ఈ అభ్యర్థుల విషయంలో ఆ పార్టీలు పునరాలోచించకపోతే, బీసీ సమాజ్ అన్ని కుల సంఘాలను, ప్రజాసంఘాలతో కలిపి ఐక్యతతో ముందుకెళ్లి ఈ ఎన్నికల్లో బీసీల సత్తా ఏంటో రుచి చూపిస్తామన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా ఉన్న బీసీ జనాభాను విస్మరించి అన్ని పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికి టికెట్లు కేటాయించడాన్ని బీసీ సమాజ్ తప్పు పడుతుందని, ఈ పార్టీలు ఎందుకు బీసీల పట్ల చిన్నచూపు చూస్తున్నాయో అర్థం కావడం లేదన్నారు. బీసీల అభివృద్ధి, రాజ్యాధికారం కావాలంటే మన ఓట్లు మనమే వేసుకొని మన బీసీలను చట్టసభలకు పంపితే అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. అన్యాయానికి గురైన వారు న్యాయం కావాలంటే ఏకతాటి పైకి వచ్చి మన బీసీల గురించి వేరే వాళ్ళు ఆలోచించే పరిస్థితి లేదనీ, అందుకే మన ఓట్లు మనమే వేసుకొని అభివృద్ధి లో భాగస్వామ్యం అయ్యేందుకు ఇదే సదవకాశం అన్నారు. అభ్యర్థులను ప్రకటించక ముందు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు బీసీ సమాజ్ బీసీలకే సీట్లు కేటాయించాలని పలుమార్లు కోరడం జరిగిందని, బీసీ సమాజ్ ప్రధాన ఉద్దేశం ఏ పార్టీ నుంచి అయినా బీసీలకు టికెట్ కేటాయిస్తే వారికి సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. కానీ అన్ని ప్రధాన పార్టీలు 62 శాతం బీసీ జనాభా ఉన్న మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానాన్ని కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా బీసీలకు టికెట్ కేటాయించే విషయంపై ఆయా పార్టీలు పునరాలోచించుకోవాలని ఆయన సూచించారు. గత అసెంబ్లీ ఎలక్షన్ ముందు అత్యధిక స్థానాలు బీసీలకు కేటాయించిన బిజెపి అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించిందనీ, దీంతో మహబూబ్ నగర్ పార్లమెంట్ నుంచి బలమైన బీసీ అభ్యర్థిగా బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ ముందుకు వచ్చిన టికెట్ ఇవ్వలేదని, ఇప్పటికైనా బిజెపి అధిష్టాన వర్గం పునరాలోచించి 62 శాతం బీసీ జనాభా ఉన్న మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానాన్ని ఆయన కేటాయిస్తే బీసీ కుల సంఘాలు అన్ని సంపూర్ణ మదర్తో ఇచ్చి గెలిపిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు చికినే మహేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, బీసీ సమాజ్ దేవరకద్ర కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ సభ్యులు ఆంజనేయులు సాగర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



# పది పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 21(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లాలోని మరికల్ జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని తరగతి గదులను పరిశీలించారు. పరీక్షా కేంద్రం ఆవరణలో ఒకటి, రెండు పుస్తకాలను చూసిన కలెక్టర్ వాటిని అక్కడి నుంచి తీసి వేయాలని ఆదేశించారు. కేంద్రంలో విద్యార్థులకు తాగునీటి, ఇతర వసతి సౌకర్యాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అక్కడి సిఎస్‌కు సూచించారు.



# అసాధ్యాలను సుసాధ్యం చేయడమే బిజెపి లక్ష్యం

**వెల్దుర్తి మార్చి 21 (జనం సాక్షి)**
మండల కేంద్రమైన మాసాయిపేట పట్టణంలో మెదక్ పార్లమెంటరీ స్థాయి ఎమ్మార్పీఎస్ నాయకుల ముఖ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ మెదక్ అభ్యర్థి రఘునందన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాధ్యాలను సుసాధ్యం చేసిన ఘనత కేవలం బిజెపి పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు. ఆర్టికల్ 370 నుండి మహిళా రిజర్వేషన్ త్రిబుల్ తలాక్ జమ్మూ కాశ్మీర్ అంశం లాంటి ఎన్నో అంశాలు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న వాటిని కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వం వాటిని చేసి చూపెట్టాడని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు సుప్రీంకోర్టు బెంచ్ లో ఉందని త్వరలోనే మంచి ఫలితాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు గత ప్రభుత్వాలు ఒక్కరు కూడా దళితులను ఓటర్లుగానే చూశారు. కానీ ఎస్సీ వర్గీకరణకు ఏ ప్రభుత్వం కూడా సహకరించలేదని బిజెపి అధికారంలోకి వచ్చినంక ఎస్సీ వర్గీకరణ బిల్లును ముందుకు తీసుకు పోయిందని ఆయన చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన వారికి సూచించారు. గ్రామ గ్రామాన బిజెపి పార్టీ దళితులకు చేసినటువంటి అభివృద్ధి పనుల గురించి చెప్పాలని ఆయన అన్నారు. గతంలో దళిత మహిళను రాష్ట్రపతి చేసింది కేవలం బిజెపి పార్టీని ఇప్పుడు గిరిజన మహిళను కూడా రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపి పార్టీకి దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపును ఏ శక్తి ఆపలేదు

## తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లు ఖాయం

## బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
మూడో సారి కేంద్రంలో ప్రధాని మోడి నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని బిజెపి గెలుపును ఏ శక్తి ఆపలేదని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ వరుసగా మూడో సారి కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రజలు సంకల్పంతో ఉన్నారన్నారు. ఆసంకల్పాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలన్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలం అయిందన్నారు. రైతు బందు,రుణమాఫీ అమలు చేయలేదని మహిళలకు 2వేల 5వందల నగదు పంపిణీ, ఉచిత కరెంట్ అమలులో ఘోరంగా విఫలం అయిందనీ విమర్శించారు. కాంగ్రెస్ గ్యారెంటీల అమలును ప్రశ్నిస్తుంది తెలంగాణ పేరుతో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ అవినీతి, ప్రస్తుత కాంగ్రెస్ ఈ 5ఏళ్లలో రాష్ట్రాన్ని మరింత లూటీ చేస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సారి బిజెపి సొంతంగా 350సీట్లు గెలిచేలా రాష్ట్రంలో డబుల్ డిజిట్ సీట్లు గెలుచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ చైర్మన్‌గా మామిండ్ల జ్యోతి కృష్ణ




**తూప్రాన్ మార్చి 21(జనం సాక్షి) :**
తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ నాల్గవ వార్డుకు చెందిన కౌన్సిలర్ మామిళ్ళ జ్యోతి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డిఓ జయచంద్ర రెడ్డి తెలిపారు ఆర్డీవో జయ చంద్ర రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన ఎన్నిక లో 10 మంది కౌన్సిలర్లుతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి పాల్గొన్నారు. తూప్రాన్ మున్సిపల్ ఛైర్పర్సన్ గా 4వ వార్డు సభ్యురాలు మామిండ్ల జ్యోతీ కృష్ణను 7 వార్డు కౌన్సిలర్ జిన్నా భగవాన్ రెడ్డి ప్రతిపాదించగా 16వ వార్డు కౌన్సిలర్ కోడిప్యాక నారాయణ గుప్త బలపరిచారు. చైర్మన్ పదవి ఇంకెవరు పోటీ రాకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో జయ చంద్రా రెడ్డి ప్రకటించారు. అనంతరం ఆర్డీవో సమక్షంలో ఆమె ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం నిత్యం కృషి చేస్తామని తెలిపారు.ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతి పథకాలకు అర్హులైన అందరికీ చేరేలా కృషి చేస్తానని అన్నారు.నమ్మి మద్దతు ఇచ్చిన ప్రతి కౌన్సిలర్లకు కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేకంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చైర్మన్ ఎంపిక కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ కౌన్సిలర్ లు నారాయణ గుప్తా పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా భగవాన్ రెడ్డి, లక్ష్మీబాయి నర్సోజి, రాజు, ప్రియాంక ,రవీందర్ రెడ్డి ,శ్రీశైలం గౌడ్‌లు మున్సిపల్ కమిషనర్ కజమైయుద్దీన్‌లు హాజరయ్యారు

### ముఖ్యపాత్ర పోషించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తూప్రాన్ మున్సిపల్ పీఠంపై కన్నేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్ చేసిన అక్రమాలను మంత్రి హరీష్ రావు అండతో ఒంటెద్దు పోకడకు విసుగు చెందిన పది మంది కౌన్సిలర్లుతో కలిసి క్యాంపులు నిర్వహించారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలోలో కాంగ్రెస్ పార్టీలో చేరి మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్ పై అవిశ్వాసం జిల్లా కలెక్టర్కు లేఖన అందించారు. జిల్లా కలెక్టర్ కౌన్సిలర్లు ఇచ్చిన అవిశ్వాసంపై సమావేశం నిర్వహించగా పదిమంది సభ్యులతో పాటు ఒక ఎమ్మెల్సీ రగోతం రెడ్డి హాజరయ్యారు నూతన మున్సిపల్ చైర్మన్ పదవి కోసం క్యాంపు రాజకీయాలు నిర్వహించి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పంతం నెగ్గించుకున్నారు. తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ పదవినీ కాంగ్రెస్ కైవసం చేసుకునేందుకు ఆయన తీవ్ర కృషి చేశారు. తూప్రాన్ మున్సిపల్ పదవినీ దక్కించుకున్నారు. తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ పై పై అవిశ్వాసం పెట్టిన నాటి నుండి మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్ తోపాటు అతనికి మద్దతు పలికినఐదుగురు కౌన్సిలర్లు అవిశ్వాస బల నిరూపణకు, చైర్మన్ ఎన్నికకు కూడా హాజరు కాలేదు.



# రాబోయే హరితహారానికి మొక్కలను సిద్ధం చేయండి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి బ్యూరో మార్చి 21 (జనం సాక్షి)**
వచ్చే హరిత హారానికి మొక్కలు వనపర్తి జిల్లా నుండే వడుకునె విధంగా నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం ఉదయం పెద్దమందడి మండలం జంగమయాపల్లి గ్రామ పరిధిలోని అటవీ శాఖ నర్సరీని సందర్శించి పరిశీలించారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా సరైన విధంగా నీరు పోసి ఎప్పటికప్పుడు బ్యాగులు మారుస్తూ మొక్కలను సమీక్షించాలని సూచించారు. వచ్చే హరిత హారం కార్యక్రమానికి జిల్లాకు అవసరమైన మొక్కలు జిల్లాలోని నర్సరీల నుండే వాడుకునే విధంగా చూడాలని సూచించారు. మొక్కల పెంపకం గురించి ఆరా తీశారు. చనిపోయిన వారి స్థానంలో మరోమారు విత్తనాలు వేసి మొక్కలు వచ్చే విధంగా చూడాలని సూచించారు. ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలో పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలతో ముచ్చటించారు. వారి పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారా లేదా అని ఆరా తీశారు. తమకు దినసరి కూలి పెంచాలని కూలీలు కలెక్టర్‌ను కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ కులిలకు దినసరి వేతనం పెరిగే విధంగా కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ప్రభుత్వం ఆమోదిస్తే తప్పకుండా పెరుగుతుందని తెలియజేశారు.

# ఎండిన వరి పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో మార్చి 21 (జనం సాక్షి)**
మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో కౌలు రైతులు గట్టన్న,చెన్నయ్య ఎండిన వరి పంటలను స్థానిక నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2014 కంటే ముందున్న పరిస్థితులు పాలమూరు జిల్లాలో కనిపిస్తున్నాయని, కాంగ్రెసోళ్ల చెప్పిన మార్పు ఇదేనేమో, రైతులను ముంచడానికే ఈ ప్రభుత్వం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా మేము రైతుల పక్షాన కరెంటు లేక, సాగునీరు లేక పెట్టుబడి పెట్టి వెయిల రూపాయలు నష్టపోయిన రైతులకు వెంటనే ఎకరాకు 10,000 రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అసమర్థ పాలన వల్ల ఈ రోజు గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి ఏర్పడుతుందని, ఎంతసేపు గత ప్రభుత్వం కేసీఆర్ చేసిన అభివృద్ధిని విమర్శించడం తప్ప అవకాశం వచ్చింది కేసీఆర్ కంటే గొప్పగా పాలన అందించాలనే సోయి కూడా ఈ ప్రభుత్వనికి లేదని అర్థమైతుందని విమర్శించారు. అమలుగాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. రైతు భరోసా 15 వేలు ఇస్తామన్నారు. ఇప్పటివరకు రైతు బంధు 10 వేలు కూడా జమ చెయ్యలేదు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతులు సాగు చేస్తే పంటలు కరెంటు, నీళ్లు, లేక ఎండిపోయాయని, ఇప్పటి వరకు రైతులకు రైతుబంధు డబ్బులు రాలేదని, దంతనూర్ లో కౌలు రైతు చెన్నయ్య ,గట్టాన్న సాగుచేసిన వరి పంట ఎండిపోయి మేకల ను మేపుతున్నాడని ప్రభుత్వం తగు నష్టపరిహారం ఇచ్చి రైతును ఆదుకొలన్నారు. రైతు గట్టన్న మాట్లాడుతూ.. కరెంటు, నీళ్లు లేక సాగుచేసిన 2 ఎకరాల లో ఎకరన్నర పంట పూర్తిగా ఎండిపోయినందున పంటను మేకలకు వదిలేశానని, కౌలు డబ్బులు మరియు పెట్టుబడి దాదాపుగా 50000 రూపాయలు నష్టపోయానని అన్నారు.ఇప్పటికైనా పరిపాలన పై దృష్టి సారించాలని అన్నారు. రైతులకు కేసీఆర్ చేసిన మంచి పనులను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి బ్యూరో మార్చి 21 (జనం సాక్షి)**
అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీస మౌలిక సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల రూట్ నిర్ధారణ కొరకు గురువారం ఉదయం ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని దాదాపు అన్ని పోలింగ్ స్టేషన్లను రూట్ వారీగా తిరుగుతూ పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల ముందలి తాండా పోలింగ్ కేంద్రం సంఖ్య 13, వెనకి తండా 12, మామిడిమాడాలో 10, 11, సలకెలాపూరులో 15, 16, అప్పరెడ్డిపల్లిలో 17,18 మల్కిమియాపల్లిలో 20, బొడు గట్టు తాండా లో 19/ఎ, రోడ్డు మీది తాండాలో 23 పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాలను పరిశీలించారు. డూప్లికేట్ ఓట్లు ఏమైనా ఉన్నాయా అని బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. 85 సంవత్సరాల వయస్సు దాటిన వారిని, దివ్యాంగుల పేర్లను జాబితాలో మార్కింగ్ చేయాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు.



# సరిహద్దులో సహకారంతో నేర పరిశోధనలో పాలుపంచుకుదాం

## రైచూర్ ఎస్పి నిఖిల్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
రాష్ట్రాల సరిహద్దుల్లో నేత పరిశీలనలో పాలు పంచుకుందామని కర్ణాటక రైచూర్ ఎస్పీ నిఖిల్ అన్నారు.కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైచూర్‌లోని శక్తి నగర్‌లో ఎస్పీ నిఖిల్ ఆధ్వర్యంలో పోలీసు అధికారుల కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించి, బోర్డర్ నేరాలకు సంబంధించిన సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలని సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని కోరారు. ఇంతకుముందు ఎలక్షన్స్ సమయంలో బార్డర్ జిల్లా పరిధిలోని గ్రామాలలో ఎలక్షన్స్ సంబంధించి పాత నేరాలు ఏమైనా గొడవలు, సమస్యలు జరిగిగాయా, కేసులు ఏమైనా నమోదు అయినయా, రౌడీ షీటర్స్ ,అనుమానిత వ్యక్తులు ఎన్నికల సమయంలో ఏమైనా సమస్యలు సృష్టించారా అని అంశాలపై చర్చించారు. ఎన్నికల సమయంలో బోర్డర్ చెక్పోస్టుల ఏర్పాటు గురించి చెక్పోస్టులలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, అక్రమ నగదు, మద్యం, గంజాయి, విలువైన వస్తువుల రవాణా వాటిని నియంత్రించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, నకిలీ ఓటర్లు మొదలగు విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో నారాయణపేట డిఎస్పి లింగయ్య, కృష్ణ ఎస్సై నవీద్, గద్వాల పోలీసులు, ఏపి మంత్రాలయం పోలీసులు, కర్ణాటక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.




## క్రెడిట్ కార్డుదారులకు అలర్ట్..

క్రెడిట్ కార్డులు వాడుతున్నారా? అయితే ఇది మీకోసమే! కొత్త ఆర్థిక సంవత్సరంలో క్రెడిట్ కార్డు విషయంలో కొన్ని మార్పులు రాబోతున్నాయి. ఎస్‌బీఐ ఐసీఐసీఐ బ్యాంక్ యాక్సిస్ బ్యాంక్ ఎస్ బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకులు లాంజ్ యాక్సెస్, రివార్డ్ పాయింట్ల విషయంలో కీలక మార్పులు తీసుకొస్తున్నాయి. ఆ మార్పులివీ..ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్ల విధానాల్లో మార్పు చేసింది. ఇప్పటివరకు అద్దె చెల్లింపులపై రివార్డ్ పాయింట్లను అందిస్తున్న బ్యాంక్.. ఇకపై ఆ తరహా రివార్డులను నిలిపివేయనుంది. ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు వర్తించనున్నాయి. ఎస్‌బీఐ అందిస్తున్న కార్డ్ ఎలైట్, సింప్లీ క్లిక్ ఎస్‌బీఐ కార్డులు వినియోగిస్తున్న వారిపై ఈ ప్రభావం ఉండనుంది.కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ విషయంలో నిబంధనల్ని ఐసీఐసీఐ బ్యాంక్ సవరించింది. రానున్న త్రైమాసికంలో ఈ సదుపాయం పొందాలంటే మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.35,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కోరల్ క్రెడిట్ కార్డ్, మేక్ మై ట్రిప్ ఐసీఐసీఐ బ్యాంక్ ప్లాటినం క్రెడిట్ కార్డ్ సహా వివిధ రకాల కార్డులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఈ మార్పులు కూడా కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి రానున్నాయి.

# ఫెడ్ జోష్..

## 500 పైగా పాయింట్ల లాభంలో సెన్సెక్స్



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సూచీలు రాణించాయి. కీలక వడ్డీ రేట్లను స్థిరంగా కొనసాగిస్తూనే..ఈ ఏడాదిలోనే మూడుసార్లు వడ్డీ రేట్ల తగ్గింపు ఉంటుందని ఫెడ్ చీఫ్ సంకేతాలు ఇవ్వడం సెంటిమెంట్‌ను బలపరిచింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 22వేల పాయింట్ల ఎగువన ముగిసింది.సెన్సెక్స్ ఉదయం 72,507.36 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 72,416.03 - 72,882.46 చలించిన సూచీ, చివరికి 539.50 పాయింట్ల లాభంతో 72,641.19 వద్ద ముగిసింది. నిఫ్టీ 175.70 పాయింట్ల లాభంతో 22,014.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.15గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్ షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 85.73 డాలర్ల ఎగువన ట్రేడవుతుండగా.. బంగారం గరిష్ఠ స్థాయికి చేరింది. ఔన్సు ధర 2,207 డాలర్ల ఎగువన కొనసాగుతోంది.అమెరికా కేంద్ర బ్యాంకు తన ప్రామాణిక వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పూ చేయలేదు. 23 ఏళ్ల గరిష్ఠ స్థాయి అయిన 5.25-5.50 శాతంగానే కొనసాగించింది. అయితే, ప్రతికూల పరిస్థితులేవీ లేకపోతే జూన్ నుంచి వడ్డీ రేట్లలో కోత ఉంటుందని ఫెడ్ చీఫ్ సంకేతం ఇచ్చారు. దీంతో ఈ ఏడాది మూడుసార్లు వడ్డీ రేట్లలో కోత ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో నిన్నటి అమెరికా మార్కెట్లు లాభపడ్డాయి. నేడు ఒక్క షాంఘై మినహా అన్ని ఆసియా మార్కెట్లూ లాభాల్లోనే ముగిశాయి. యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి.

| నెక్ గుడ్ల ధరలు | ఒకటి | వంద |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 4.10 | ₹ 410 |
| వరంగల్ | ₹ 4.12 | ₹ 412 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

| | 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|---|
| హైదరాబాద్ | ₹60,750 | ₹66,270 |
| చెన్నై | ₹61,500 | ₹67,100 |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹79,000

## వన్‌ప్లస్ 12ఆర్‌లో కొత్త వేరియంట్.. ధర, ఫీచర్లివే..!




వన్‌ప్లస్ 12ఆర్ జనవరిలో భారత్‌లోకి వచ్చింది. దీన్ని కంపెనీ రెండు వేరియంట్లలో తీసుకొచ్చింది. తాజాగా మరో కొత్త వేరియంట్‌ను విడుదల చేసింది.ఈ ఫోన్‌లో స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 2 ప్రాసెసర్‌ను అమర్చారు. సూపర్‌వూక్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5,000ఎంఏహెచ్ బ్యాటరీని ఇచ్చారు. ఆండ్రాయిడ్-14తో వస్తున్న ఈ ఫోన్‌లో ట్రిపుల్ కెమెరా సెటప్‌ను పొందుపర్చారు. ఫిబ్రవరిలో దీంట్లోనే గెన్‌షిన్ ఇంపాక్ట్ ఎడిషన్ కూడా విడుదలైన విషయం తెలిసిందే.కొత్తగా వన్‌ప్లస్ 12ఆర్ 8జీబీ ర్యామ్, 256జీబీ వేరియంట్‌లో అందుబాటులోకి వచ్చింది. దీని ధర రూ.42,999. నేటినుంచి ఇది విక్రయానికి అందుబాటులోకి వచ్చింది. దీన్ని కొనుగోలు చేసినవారిలో ఎంపిక చేసిన కస్టమర్లకు కంపెనీ వన్‌ప్లస్ బడ్స్ జెడ్2 ఇయర్‌ఫోన్స్‌ను ఉచితంగా ఇవ్వనుంది. ఐసీఐసీఐ బ్యాంక్, వన్‌కార్డ్ క్రెడిట్ కార్డుతో కొనుగోలు చేస్తే రూ.1,000 తక్షణ తగ్గింపు లభిస్తుంది. నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ కూడా ఉంది. లాంచ్ ఆఫర్ కింద రెడ్ కేబుల్ క్లబ్ ఆఫర్లను కూడా ఇస్తున్నారు. ఈ కొత్త వేరియంట్ ఒరిజినల్ కూల్ బ్లూ, ఐరన్ గ్రే రంగుల్లోనూ లభిస్తుంది. జనవరిలో వచ్చిన 8జీబీ + 128జీబీ ధర రూ.39,999గా, 16జీబీ + 256జీబీ ధర రూ.45,999గా ఉన్న విషయం తెలిసిందే. మరోవైపు ఎలక్ట్రో వయలెట్ షేడ్‌లో మాత్రమే అందుబాటులో ఉన్న గెన్‌షిన్ ఎడిషన్ 16జీబీ + 256జీబీ ధర రూ.49,999. ఈ ఫోన్‌లో 120హెర్జ్ రీఫ్రెష్ రేటు, గొరిల్లా గ్లాస్ విక్టస్ 2 ప్రొటెక్షన్‌తో ఎల్‌టీపీఓ 4.0 అమోలెడ్ డిస్‌ప్లేను ఇచ్చారు. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 2 ప్రాసెసర్‌ను పొందుపర్చారు. ఆండ్రాయిడ్ 14 ఆధారిత ఆక్సిజన్ ఓఎస్ 14ను ఇచ్చారు. ట్రిపుల్ కెమెరా సెటప్‌లో భాగంగా 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్890 ఓఐఎస్ ప్రైమరీ సెన్సర్, 8ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్ సెన్సర్, 2ఎంపీ మైక్రో షూటర్‌ను అమర్చారు. సెల్ఫీల కోసం ముందుభాగంలో 16ఎంపీ కెమెరాను ఇచ్చారు. 100వాట్స్ సూపర్‌వూక్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5,000ఎంఏహెచ్ బ్యాటరీని పొందుపర్చారు. వైఫై, బ్లూటూత్ 5.3, ఎన్‌ఎఫ్‌సీ, జీపీఎస్, యూఎస్‌బీ టైప్-సి వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి.

# వాట్సప్ కొత్త ఫీచర్..

**త్వరలో టెక్ట్స్ రూపంలోకి వాయిస్ మెసేజ్!**




స్నేహితులు, కుటుంబ సభ్యులకు సుదీర్ఘ సందేశం పంపాలనుకున్నప్పుడు వాట్సప్ వాయిస్ మెసేజ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.కానీ, దీంట్లోనూ కొన్ని పరిమితులు ఉన్నాయి. వాయిస్ నోట్ అందగానే వివిధ కారణాల వల్ల అన్ని సందర్భాల్లో దాన్ని ప్లే చేసి వినలేం. దానికి పరిష్కారంగా వాట్సప్ ఓ కొత్త ఫీచర్‌ను సిద్ధం చేస్తున్నట్లు వాబీటాఇన్ఫో వెల్లడించింది.వాయిస్ నోట్ ట్రాన్‌స్క్రిప్షన్ పేరిట కొత్త ఫీచర్‌ను వాట్సప్ రూపొందిస్తోంది. దీనితో వాయిస్ మెసేజ్‌లను టెక్ట్స్ రూపంలోకి మార్చుకోవచ్చు. ఫలితంగా నోట్‌ను వినకుండానే.. మెసేజ్‌ను చదివి తిరిగి రిప్లై ఇచ్చే అవకాశం ఉంటుంది. దీన్ని వాట్సప్ ఇప్పటికే కొంతమంది ఐఓఎస్ యూజర్లకు అందుబాటులోకి తీసుకొచ్చింది. త్వరలో ఆండ్రాయిడ్ యూజర్లు కూడా పొందనున్నారు.ఈ కొత్త ఫీచర్ కోసం యూజర్లు అదనంగా 150ఎంబీ యాప్ డేటా డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. వాయిస్ నోట్స్‌ను టెక్ట్స్‌లోకి మార్చడానికి డివైజ్ స్పీచ్ రికగ్నిషన్ ఫీచర్లను వాట్సప్ వాడుకుంటుంది. ఫలితంగా ట్రాన్‌స్క్రిప్షన్ డివైజ్‌లోనే జరుగుతుందని.. ప్రైవసీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని వాబీటా తెలిపింది. ఈ ఫీచర్‌ను ఉపయోగించేవారికి మెసేజ్ బబుల్స్‌లో వాయిస్ నోట్స్ టెక్ట్స్ రూపంలో కనిపిస్తుంది. ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న ఈ ఫీచర్ త్వరలోనే అందరికీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. మరోవైపు వాట్సప్ స్టేటస్ అప్‌డేట్స్‌లో ఒక నిమిషం నిడివిగల వీడియో, పేమెంట్స్‌ను మరింత సులభం చేసేలా చాట్‌లోనే క్యూఆర్ కోడ్ ఆప్షన్ వంటి ఫీచర్లనూ వాట్సప్ అభివృద్ధి చేస్తున్న విషయం తెలిసిందే.

## వివో కొత్త ఫోన్..

ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ వివో మరో కొత్త 5జీ స్మార్ట్‌ఫోన్‌ను దేశీయ మార్కెట్లోకి లాంచ్ చేసింది. సిరీస్‌లో గతేడాది విడుదల చేసిన టీ2కు కొనసాగింపుగా..టీ3 5జీని తాజాగా తీసుకొచ్చింది. అమోలెడ్ డిస్‌ప్లే, 4కె వీడియో రికార్డింగ్, 44వి ఫాస్ట్ ఛార్జింగ్ వంటి ఫీచర్లతో ఈ ఫోన్ వస్తోంది. ఇప్పటికే విడుదలైన ఐకూ జెడ్ 9లో ఉన్న ఫీచర్లే దాదాపుగా ఇందులోనూ ఉన్నాయి.వివో టీ3 5జీ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ+128జీబీ మోడల్ ధర రూ.19,999గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీ+256జీబీ వేరియంట్ ధరను రూ.21,999గా పేర్కొంది. మార్చి 27 నుంచి వివో ఇండియా ఇ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్‌లో సేల్‌కు రానుంది.

## పొన్ముడి విషయం 24 గంటల్లో తేల్చండి..

### తమిళనాడు గవర్నర్‌పై సుప్రీం సీరియస్

**దిల్లీ(జనంసాక్షి):** సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తమిళనాడు మాజీ మంత్రి పొన్ముడిని తిరిగి మంత్రివర్గంలో చేర్చేందుకు ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి నిరాకరించారు.దీనిపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆయన కోర్టును ధిక్కరిస్తున్నారని హెచ్చరించింది. ఈ అంశంపై 24 గంటల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన కేసులో డీఎంకే నేత, మాజీ మంత్రి పొన్ముడి ఆయన సతీమణి విశాలాక్షికి మద్రాసు హైకోర్టు గతంలో జైలు శిక్ష విధించింది. దీంతో ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఆయన శాసనసభ్యత్వంపై అనర్హత వేటు పడింది. అనంతరం ఈ జైలుశిక్షను సుప్రీంకోర్టు నిలిపివేయడంతో ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతారని తమిళనాడు స్పీకర్ ఇటీవల ప్రకటించారు.ఈ క్రమంలోనే పొన్ముడిని మళ్లీ మంత్రిగా పదవీప్రమాణం చేయించాలని సీఎం స్టాలిన్ రాష్ట్ర గవర్నర్‌కు సిఫార్సు చేశారు. ఇందుకు గవర్నర్ ఆర్‌ఎన్ రవి నిరాకరించారు. జైలు శిక్షపై స్టే మాత్రమే వచ్చిందని, ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోవడం రాజ్యాంగ నైతికతకు విరుద్ధమని పేర్కొన్నారు. దీంతో స్టాలిన్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. గవర్నర్ తీరుపై సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.”గవర్నర్ వ్యవహార శైలి చాలా ఆందోళనకరంగా ఉంది. ఆయన సుప్రీంకోర్టును ధిక్కరిస్తున్నారు. ఇలా చేయడం తగదు. అడ్వైజర్లు ఆయనకు సరిగా సలహాలు ఇవ్వట్లేదు. శిక్షపై మేం స్టే ఇచ్చామంటే.. అది నిలిచిపోయినట్లే. ఒక వ్యక్తి/మంత్రిపై మనకు విభిన్న అభిప్రాయాలు ఉండొచ్చు. కానీ, పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాల్సిందే. 24 గంటల్లోగా ఈ అంశాన్ని గవర్నర్ తేల్చాలి. లేదంటే మేమే ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుంది” అని ధర్మాసనం హెచ్చరించింది.



# జాతీయ పార్టీల ప్రస్థానం .. అప్పట్లో 14.. ఇప్పుడు 6



తొలి సార్వత్రిక ఎన్నికల సమయంలో 53 రాజకీయ పార్టీలు బరిలో నిలిచాయి. ప్రస్తుతం ఆ సంఖ్య 2,500 (గుర్తింపు పొందని వాటితో కలిపి)కు చేరింది.ఈ క్రమంలో జాతీయ పార్టీల సంఖ్య మాత్రం తగ్గిపోతూ వచ్చింది. మొదట్లో 14 జాతీయ పార్టీలుంటే ప్రస్తుతం ఆ సంఖ్య ఆరుకు పడిపోయింది. ఇక ఈ ఏడు దశాబ్దాల కాలంలో ఆవిర్భావం నుంచి విలీనం వరకూ వీటి ప్రయాణం ఆసక్తికరంగా సాగింది. దేశంలో కొత్తగా వందలాది రాజకీయ పార్టీలు పుట్టుకొచ్చినా.. చాలావరకు ఉనికిలో లేకుండా పోయాయి. ప్రస్తుతం 18వ లోక్‌సభ ఎన్నికల్లో ఆరు జాతీయ పార్టీలు మాత్రమే బరిలో నిలిచాయి.1951-52లో మొదటి సాధారణ ఎన్నికల సమయంలో 53 రాజకీయ పార్టీలు బరిలో ఉన్నాయి. అందులో 14 జాతీయ పార్టీలు కాగా మిగతావి రాష్ట్ర పార్టీలుగా పరిగణించారు. తొలి ఎన్నికలకు ముందు దాదాపు 29 రాజకీయ పార్టీలు తమకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. చివరకు అందులో కేవలం పద్నాలుగింటికి మాత్రమే జాతీయ హోదా కల్పిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. చివరకు ఎన్నికల ఫలితాల ఆధారంగా కాంగ్రెస్, ప్రజా సోషలిస్ట్ పార్టీ (సోషలిస్టు పార్టీ, కిసాన్ మజ్దూర్ పార్టీ కలిసి), సీపీఐ, జనసంఘ్‌లు మాత్రమే జాతీయ పార్టీ హోదాను దక్కించుకున్నాయి. మొత్తంగా ఏడు దశాబ్దాల్లో వీటి ప్రయాణాన్ని చూస్తే.. 1957 రెండో సార్వత్రిక ఎన్నికల నాటికి మొత్తం 15 పార్టీలు మిగలగా.. అందులో నాలుగు మాత్రమే జాతీయ పార్టీలు.962 ఎన్నికల్లో పోటీ చేసే పార్టీల సంఖ్య 27కు చేరగా.. కొత్తగా సోషలిస్టు స్వతంత్ర పార్టీలతో జాతీయ పార్టీల సంఖ్య 6కు పెరిగింది.1951 ఎన్నికల తర్వాత తదుపరి రెండుసార్లు సీపీఐ ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. 1964లో ఆ పార్టీ రెండుగా చీలి సీపీఐ (మార్క్సిస్ట్) పార్టీ అవతరించింది. అనంతరం సార్వత్రిక ఎన్నికల్లో సీపీఐ కంటే సీపీఎం ఎక్కువ ఓట్లను గెలుచుకుంది. స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషించిన జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలోని సోషలిస్ట్ పార్టీ కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీలో విలీనమై ప్రజా సోషలిస్ట్ పార్టీగా అవతరించింది.ఇందిరాగాంధీ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన జేపీ.. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత పీఎస్పీ, ఇతర వర్గాలతో కలిసి భారతీయ లోక్‌దళ్‌ను ఏర్పాటుచేశారు. ఎమర్జెన్సీ అనంతరం కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా దేశంలోని విపక్షాలన్నీ ఏకమై జనతా పార్టీగా అవతరించాయి. భాజపా, సమాజ్‌వాదీ వంటి పార్టీల మూలాలు జనతా పార్టీవే. 1992లో ఏడు జాతీయ పార్టీలు.. భాజపా, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, జనతాదళ్, జనతా పార్టీ, లోక్‌దళ్ పార్టీలు మాత్రమే ఎన్నికల బరిలో నిలిచాయి. 1996లో సాధారణ ఎన్నికల్లో మొత్తంగా 209 పార్టీలు భాగస్వామ్యం కాగా అందులో ఎనిమిది జాతీయ పార్టీలున్నాయి. 1998 వచ్చేసరికి ఏడు జాతీయపార్టీలు సహా 176 మాత్రమే బరిలో నిలిచాయి. 2014 సార్వత్రిక ఎన్నికల నాటికి జాతీయ పార్టీల సంఖ్య ఆరుకు పడిపోయింది. (భాజపా, కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ-ఎం, ఎన్సీపీ, బీఎస్పీ) మొట్టమొదటి లోక్‌సభ ఎన్నికల నుంచి 2014 ఎన్నికల వరకు అత్యధిక సార్లు కాంగ్రెస్ విజయం సాధించింది. ఆ తర్వాతే భాజపా హవా మొదలయ్యింది.2016లో మమతా బెనర్జీ సారథ్యంలోని ఆల్‌ఇండియా తృణమూల్ కాంగ్రెస్ జాతీయ పార్టీ హోదా సాధించింది. 2019 ఎన్నికల్లో మొత్తంగా 674 పార్టీలు ఉంటే అందులో ఏడు జాతీయ పార్టీలు. అయితే, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా లు ఇటీవల జాతీయ పార్టీ హోదాను కోల్పోయాయి. అదేసమయంలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఈ హోదా దక్కించుకుంది. ఇలా ఏడు దశాబ్దాల క్రితం 14తో మొదలైన జాతీయ పార్టీల ప్రస్థానం ప్రస్తుతం ఆరు (భాజపా, కాంగ్రెస్, బీఎస్పీ, సీపీఎం, నేషనల్ పీపుల్స్ పార్టీ, ఆమ్‌ఆద్మీ పార్టీ)కు పరిమితమైంది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, జాతీయ పార్టీ హోదా పొందాలంటే.. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం మూడు రాష్ట్రాల్లో రెండు స్థానాలు చొప్పున గెలుచుకోవాలి లేదా నాలుగు లోక్‌సభ స్థానాలతోపాటు నాలుగు రాష్ట్రాల్లో కనీసం ఆరుశాతం ఓట్లయినా పొందాలి. లేదా నాలుగు రాష్ట్రాల్లో రాష్ట్ర పార్టీగా గుర్తింపు కలిగిఉండాలి. ఈ హోదా లభిస్తేనే దేశవ్యాప్తంగా పార్టీకి గుర్తు ఒకటే ఉంటుంది. దీంతోపాటు దేశ రాజధానిలో పార్టీ కార్యాలయం కోసం ప్రభుత్వం స్థలం కూడా కేటాయిస్తుంది.

## చైనీయులకు వీసా కేసు..

### 'కార్తి చిదంబరం రూ.50 లక్షల లంచం తీసుకున్నారు' : ఈడీ



దిల్లీ: చైనీయులకు అక్రమంగా వీసా అనుమతులు ఇప్పించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్తి చిదంబరంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం కీలక వ్యాఖ్యలు చేసింది.ఈ కేసుకు సంబంధించి ఓ సన్నిహితుడి దగ్గర నుంచి రూ.50లక్షలను కార్తి అక్రమంగా స్వీకరించాడని ఆరోపించింది. ఇలా వచ్చిన నగదును ఆయన డైరెక్టర్‌గా ఉన్న ఓ కంపెనీలోకి మళ్లించినట్లు పేర్కొంది.ఈ కేసుకు సంబంధించి శివగంగా లోక్‌సభ స్థానం ఎంపీగా ఉన్న కార్తి చిదంబరంను పలుమార్లు విచారించిన ఈడీ.. ఆయన స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. ఇందుకు సంబంధించి ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో కార్తితోపాటు ఆయన సన్నిహితుడు భాస్కరరామన్‌పై ఈ అభియోగాలు మోపింది. మార్చి 19న ప్రాసిక్యూషన్ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న దిల్లీలోని పీఎంఎల్‌ఏ న్యాయస్థానం.. ఏప్రిల్ 15న హాజరుకావాలంటూ కార్తితోపాటు ఇతర నిందితులకు సమన్లు జారీ చేసింది.భారీగా నగదు తీసుకొని చైనాకు చెందిన 250 మందికి వీసాలు ఇప్పించారన్నది కార్తి చిదంబరంపై ఉన్న ప్రధాన ఆరోపణ. ఆయన తండ్రి పి.చిదంబరం కేంద్ర హోంమంత్రిగా ఉన్న సమయంలో ఈ వ్యవహారం జరిగిందని సీబీఐ వెల్లడించింది. దీనిపై దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. చిదంబరం సన్నిహితుడు, ఈ కేసుతో సంబంధం ఉన్న భాస్కరరామన్‌ను సీబీఐ ఇటీవల అరెస్టు చేసింది.

# జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

## ఈసీకి ఎన్నికల బాండ్ల నంబర్లూ అందించిన ఎస్బీఐ

పూర్తి వివరాలు త్వరలోనే బయటకు వస్తాయి. అయితే బ్యాంకు అందించిన వివరాలను ఎన్నికల సంఘం త్వరలోనే ఈసీ వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయనుంది. ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను ఎన్నికల కమిషన్ కు అందజేసినట్లు ఎస్‌బీఐ గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. తాజాగా ఎస్‌బీఐ అందించిన డేటాలో నంబర్, జర్నల్ తేదీ, కొనుగోలు చేసిన తేదీ, గడువు తేదీ, కొనుగోలుదారు పేరు, బాండ్ నంబర్, డినామినేషన్‌లు, ఇష్యూ బ్రాంచ్ కోడ్, స్థితితో సహా ఎలక్టోరల్ బాండ్‌లను కొనుగోలు చేసిన వారి వివరాలు కూడా ఉన్నాయి. ఎస్‌బీఐ ఇప్పటి వరకు రెండు జాబితాలను ఈసీకి అందించింది. ఎస్‌బీఐ అందించిన ఈ డేటాను ఎన్నికల సంఘం మార్చి 14న తన వెబ్ సైట్ లో పొందుపరిచింది. ఎస్‌బీఐ ఈసీకి అందజేసిన మొదటి డేటాలో దాతల పేర్లు, బాండ్ల పేర్లు, వాటిని కొనుగోలు చేసిన తేదీలు ఉన్నాయి. అయితే ఆ డేటాలో యూనిక్ నెంబర్ లేకపోవడంతో ఆ డేటాను కూడా ఈసీకి అందించాలని సుప్రీంకోర్టు ఎస్‌బీఐకి ఆదేశించింది. దీనిపై రాజకీయ పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఎస్‌బీఐకి మార్చి 21వ సాయంత్రం 5 గంటలులోగా ఎలక్టోరల్ బాండ్ల నెంబర్లను అందించాలని పేర్కొంది. దీంతో ఎస్‌బీఐ పూర్తి సమాచారాన్ని ఈసీకి అందించింది.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

అకాల వర్షానికి పంటలు దెబ్బతిని రైతన్నలు నష్టపోయారు. నష్టం జరిగిన రైతులందరికీ పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జూపల్లి వివరించారు. రైతులు ఎవరు కూడా నిరాశ నిస్పృహలకు గురికావద్దు. పంట నష్టంపై సర్వే చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతన్నల ఆత్మస్థైర్యం దెబ్బతినొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రైతుల సంక్షేమం కోసం పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నామని' మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అకాల వర్షాలు, వరదలు వచ్చినా, కరువు వచ్చి పంటలు దెబ్బతిన్న గత పదేళ్లలో పంట నష్టం కింద సాయం చేయలేదని.. కనీసం పంట నష్టంపై నివేదికలు కూడా తెప్పించలేదన్నారు జూపల్లి కృష్ణారావు. రైతు భరోసా పథకం ద్వారా 3.5 ఎకరాల లోపు ఉన్న రైతులకు ఇప్పటికే రూ. 4,295 కోట్లు జమ చేశామన్నారు. 69.86 లక్షల రైతులకు గాను 58.66 లక్షల మంది రైతులకు రైతు భరోసా చెల్లించారు. మిగిలిన రైతులకు వారం రోజుల్లో వారి ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు చెప్పారు. రైతుల సమస్యలు తీరుస్తూనే, మూడు నెలల స్వల్ప కాలంలోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఒకటో తారీకునే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నాం. 30 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి 8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
22 మార్చి 2024
తెలంగాణ

# క్యాన్సర్ బాధితునికి రూ.3 లక్షల ఆర్థిక సాయం మంజూరు

## నామకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు



**ఖమ్మంజిల్లా బ్యూరో, మార్చి 21 (జనంసాక్షి):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో క్యాన్సర్ బాధితునికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.3లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు పీఎంవో నుంచి ఎంపీ నామకు లేఖ అందింది. వివరాల్లోకి వెళితే.. వైరా మండలం సోమవారం సుందరయ్య నగర్ కు చెందిన కట్ల శ్రీకాంత్ కుమారుడు కట్ల ధృవంశ్ క్యాన్సర్ తో బాధ పడుతూ , సికింద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం పెద్ద మొత్తం లో డబ్బు అవసరం కావడంతో బాధితుడు ఎంపీ నామ నాగేశ్వరరావు ను కలిసి, తన ఆర్థిక పరిస్థితి వివరించి, ఆర్థిక సాయం కావాలని కోరగా నామ వెంటనే స్పందించి ప్రధానమంత్రి కార్యాలయంతో మాట్లాడి, మెరుగైన చికిత్స కోసం బాధితునికి రూ.3 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత అమౌంట్ ను పీఎంవో నుంచి నేరుగా ఆస్పత్రికి బదిలీ చేశారు. ఈ డబ్బుతో మెరుగైన చికిత్స చేయించుకుని, త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం నామ నాగేశ్వరరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.బోన్ క్యాన్సర్లు నయం చేయదగినవి అని తొలిదశలో నిర్ధారణ చేస్తే క్యాన్సర్లు మరియు బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సక్సెస్ రేట్లు 80-90% మించి ఉంటాయని క్యాన్సర్ స్పెషలిస్ట్ మరియు బ్లడ్ డిజార్డర్స్ స్పెషలిస్టు డాక్టర్ హరిష్ కంచర్ల చెప్పారు.యశోద హాస్పిటల్ సోమాజిగూడ ఖమ్మంలో బోన్ క్యాన్సర్‌పై విజయం సాధించిన విజేతలతో క్యాన్సర్ సర్వైవర్స్ సమ్మిట్ నిర్వహించింది.



# పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పన చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం బ్యూరో, మార్చి 21 (జనంసాక్షి)** ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్ ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని కస్బా బజార్, సుందరయ్య నగర్, ఖాజీపుర, శాంతినగర్ ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలు సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ, రద్దీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఐ.టి.ఐ కి రూ. 41.28 కోట్లు మంజూరు

## నీటి పారుదల, పౌరసఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్, మార్చి 21 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లోనే హుజుర్ నగర్ విద్యార్థులకు, నిరుద్యోగులకు శుభవార్త వచ్చింది. హుజూర్ నగర్ లో ఏటా 110 మంది విద్యార్థులకు లాభం చేకూరేలా ప్రభుత్వం ఐటిఐ ఏర్పాటు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఐటిఐ లో పాత కోర్సులతో పాటు అదనంగా 5 రకాల కొత్త ట్రేడ్ లను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఫిట్టర్ లో రెండు యూనిట్లలో 40 మంది విద్యార్థులకు విద్యానభ్యసించే అవకాశం ఉంది. రెండేళ్ల వ్యవధి ఉండే ఈ కోర్సును ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు చేసింది. అలాగే ఎలక్ట్రీషియన్ ట్రేడ్ లో 2 యూనిట్లలో 40 మంది విద్యార్థులకు రెండేళ్ల విద్య, డ్రాఫ్ట్ మ్యాన్ సివిల్ ట్రేడ్ లో 2 యూనిట్లలో 40 మంది విద్యార్థులకు, డీజిల్ మెకానిక్ ట్రేడ్ లో 2 యూనిట్లలో 40 మంది విద్యార్థులకు, వెల్డర్ ట్రేడ్ లో 2 యూనిట్లలో 30 మంది విద్యార్థులకు ఒక ఏడాది కోర్సు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఐటిఐలో ప్రభుత్వం సివిల్ పనులు, యంత్రాంగం, పరికరాలు, ట్రైనర్లు, మానవ వనరుల ఏర్పాటు కోసం అత్యవసర వ్యయం కింద 41.28 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. మొత్తం ప్రాజెక్ట్ వ్యయంతో ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ, రోబోటిక్స్, ఆటోమేషన్ సీఎడి సీఎఎం, సీఎన్ సి మెషీనింగ్, అడ్వాన్స్ ప్లంబింగ్ ఆడిటివ్ మానుఫ్యాక్చరింగ్ వంటి 23 స్వల్పకాలిక కోర్సులతో పాటు న్యూ ఢిల్లీలోని జాతీయ వృత్తి శిక్షణ మండలి (ఎన్.సి.టి.వి) ఆమోదించిన ఆరు దీర్ఘకాలిక ట్రేడ్స్ లో 40 అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశ పెట్టనుంది. హుజూర్ నగర్ లో కొత్త కోర్సులతో పాటు పాత కోర్సులు 1. మానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, 2. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ 1 ఏడాది కోర్సు, డిజిటల్ మానుఫ్యాక్చరింగ్ ఒక యేడాది కోర్సు, 3. ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్సుడ్ టూల్స్ ఒక యేడాది, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్) 2 ఏళ్ల కోర్సు, అడ్వాన్స్ డ్ సి ఎన్ సి మెషీనింగ్ టెక్నీషియన్ రెండేళ్ల కోర్స్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్ రెండేళ్ల కోర్సులు ఉంటాయి. ఈ కోర్సుల కోసం 17 రెగ్యులర్ ఉద్యోగులను, 5 ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీంతో హుజూర్ నగర్ లో ఐటిఐ ఏర్పాటు వల్ల 110 మంది విద్యార్థులకు సాంకేతిక విద్య అందుతుండడంతో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

# ప్రపంచ నీటి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్: ఎస్ భాస్కర్ రెడ్డి

- నీటిని పొదుపుగా వాడాలి - ప్రతి జీవికి జీవనాధారం నీరు
- నీటిని పొదుపు చేద్దాం ఆనందంగా జీవిద్దాం
- త్రాగు నీటితో ఎవరైనా వాహనములు కడిగిన, పరిసరాలు శుభ్రం చేసిన శిక్షర్హులు
- స్వచ్ఛంద సంస్థలు నీటి పొదుపు పై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి






**దేవరకొండ మార్చి 21 జనంసాక్షి:** దేవరకొండ పట్టణ ప్రజలకు మునిసిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి ప్రపంచ నీటి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 22న ప్రపంచమంతా ప్రపంచ నీటి దినోత్సవం దినోత్సవాన్ని జరుపుకుంటారని,నీటిని సంరక్షించడం మరియు నీటి ప్రాముఖ్యత గురించి సమాజములో అవగాహనను పెంచడానికి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1993 లో ఈ రోజు అనగా మార్చి 22 ను ప్రపంచ నీటి దినోత్సవం గా ప్రకటించిందని అన్నారు. 1992 సంవత్సరంలో రియో డి జనీరోలో జరిగిన " యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్ " షెడ్యూల్ 21 లో మొదటిసారిగా దీనిని అధికారికంగా ప్రతిపాదన చేయడం జరిగిందని తెలిపారు.ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనది నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. కుళాయిలు లేదా పైపు లికేజీలు ఉంటే వాటిని వెంటనే మరమ్మత్తులు చేసి లీకేజీని వెంటనే ఆపాలని మున్సిపల్ నీటి సరఫరా సిబ్బందికి తెలిపారు.మన ఇల్లు మరియు మన పరిసరాలను శుభ్రం చేయడానికి అధిక నీటిని ఉపయోగించకూడదని, శుద్ధి చేసిన తాగునీటిని అటువంటి ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని, తాగునీటి అవసరాలను నీటికీ మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నీటి కొరతతో ముందు తరాలు ఇబ్బంది పడకూడదని, మనకు అందుబాటులో ఉంచిన నీటిని ఆదా చేసుకోవాలని అన్నారు. ప్రతి జీవి మనుగడకు నీరు ఎంతో అవసరమని , నేడు మనం అందరం నీటిని పొదుపుగా వాడగలిగితే వచ్చే తరాలకు అవి ఉపయోగపడతాయని తెలిపారు.స్వచ్ఛంద సంస్థలు నీటి పొదుపు పై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

# తెలంగాణ నుండి జాతీయ స్థాయికి ఎదిగిన ఆణిముత్యం

## ఉమెన్ టెన్నిస్ ప్లేయర్ యామల పల్లి సహజ..



**ఖమ్మంజిల్లా బ్యూరో, మార్చి21(జనంసాక్షి):** చిన్నతనంలో స్నేహితులతో కలిసి సరదాగా రాకెట్ పట్టిన ఆ చిన్నారి. పదేండ్లు వచ్చేసరికి టెన్నిస్ నే కెరీర్ గా ఎంచుకోవాలని నిర్ణయించుకుంది. టెన్నిస్ లో శిక్షణ ప్రారంభించిన ఆ అమ్మాయి అంచెలంచెలుగా ఎదుగుతూ, భారత జాతీయ జట్టులో స్థానం దక్కించుకుంది. ఆ అమ్మాయి ఖమ్మం కు చెందిన యామల పల్లి సహజ.ఆమె తల్లిదండ్రులు యామలపల్లి భవానీప్రసాద్- సుప్రియలు. ఖమ్మం వాస్తవ్యులైన వీరు, హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగ నిమిత్తం మకాం హైదరాబాద్ కు మార్చారు. సహజ పదో తరగతి వరకు హైదరాబాద్ లోని విజ్ఞాన్ స్కూల్లో, ఇంటర్ సిద్దార్థ జూనియర్ కళాశాలలో చదివారు. పదో ఏట నుండే టెన్నిస్ శిక్షణ ప్రారంభించిన సహజ ఇంటర్ తర్వాత ఇండియా నేషనల్ ర్యాంకింగులో 20వ స్థానం పొందారు. స్పోర్ట్స్ కోటాలో వంద శాతం స్కాలర్ షిప్ తో అమెరికాలో డిగ్రీ చదువుటకు అర్హత పొంది, టెక్సాస్ లోని సామ్ హెూస్టెన్ స్టేట్ యూనివర్సిటీలో ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రీషన్ లో డిగ్రీని పూర్తి చేశారు. సహజలో టెన్నిస్ పై ఆసక్తిని గమనించిన ఆమె తండ్రి భవానీప్రసాద్, ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగం వదులుకొని, పూర్తి స్థాయిలో తన కుమార్తె కెరీర్ పై దృష్టి పెట్టారు. డిగ్రీ పిదప స్వదేశానికి చేరుకున్న సహజ టెన్నిస్ పై పూర్తి దృష్టి పెట్టారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన సహజ మొదట టెన్నిస్ శిక్షణ కు ఖర్చు భరించలేక వేయి రూపాయల ఫీజుతో, యూ ట్యూబ్ చూస్తూ, టెన్నిస్ శిక్షణ పొందారు. గత రెండు సంవత్సరాలుగా బెంగుళూరు పిబిఐ అకాడమీలో కోచ్ సీజర్ మొరాల్స్ వద్ద శిక్షణ పొందుతున్నారు.2021 సంవత్సరంలో ప్రపంచ ర్యాంకింగులో 1300 స్థానంలో ఉన్న సహజ, రెండేళ్ల శిక్షణ లో రాటుదేలి, తన ర్యాంకింగును మెరుగుపర్చుకొని, ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగులో 306, నేషనల్ ర్యాంకింగులో నెంబర్ 2, తెలంగాణా ర్యాంకింగులో నెంబర్ 1 గా వున్నారు.టెన్నిస్ కెరీర్ లో కళాశాల స్థాయిలో 2017 నుండి 2021 వరకు మూడు సార్లు సౌత్ ల్యాండ్ కాన్ఫరెన్స్ ఉమెన్ టెన్నిస్ ప్లేయర్ గా, టెక్సాస్ రీజియన్ మహిళా టెన్నిస్ ప్లేయర్ గా 18వ ర్యాంక్, ఐటిఏ/ఎన్ సిఏఏ నేషనల్ ర్యాంకింగ్ సాధించిన మొదటి ప్లేయర్ గా చరిత్రలో నిలిచారు. ప్రొఫెషనల్ టెన్నిస్ క్రీడలో సహజ రాణిస్తున్నారు. ఐటీఎఫ్ 2023 టైటిల్, ఐటీఎఫ్ సింగిల్స్ టైటిల్స్ (2021-2022) సాధించారు. వచ్చే నెలలో చైనాలో జరిగే బిలీజియన్ కింగ్ కప్ ప్రపంచ స్థాయి పోటీలకు భారత్/తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహించనున్నారు. టెన్నిస్ క్రీడ సంపన్నుల క్రీడ. శిక్షణ చాలా ఖర్చుతో కూడుకున్నది. సంవత్సరానికి కనీసం 30 లక్షలు ఖర్చు అగుతుంది. మధ్య తరగతికి చెందిన సహజ లో నైపుణ్యం, ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక వనరుల అవసరం ఎక్కువగా వుంది. అంతర్జాతీయ టోర్నీలు ఆడడం ఖర్చుతో కూడుకున్న పని. ఈ ఇబ్బంది వల్లే, ఆరంభంలో సహజ ఎక్కువ టోర్నీల్లో ఆడలేకపోయారు. స్పాన్సర్లు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆర్థిక అండ లభిస్తే, మెరుగైన ఫలితాలు సాధిస్తాననే నమ్మకం సహజ లో ఉంది. స్పాన్సర్లు ముందుకు వచ్చి, సహజ కు అండగా నిలబడితే మన ఖమ్మం, తెలంగాణ నుండి జాతీయ స్థాయికి ఎదిగిన ఈ ఆణిముత్యం అంతర్జాతీయ స్థాయిలో టెన్నిస్ రంగాన్ని శాసిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

## పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెంకట్రావు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య స్కూల్ నందు పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు గురువారం ఆకస్మికంగా సందర్శించారు.అక్కడ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. మూడవ అంతస్తులో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.పరీక్షలు రాసే విద్యార్థులు మూడంతస్తులు ఎక్కి రావటం వల్ల అలసటకు గురవుతారని, ఇలాంటి పొరపాట్లు మరలా చేయవద్దని ఇంచార్జ్ ఎంఈఓ శైలజను ఆదేశించారు.ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి పరీక్ష కేంద్రానికి పంపాలని, సెల్ ఫోన్స్ ఎవరూ తీసుకు రావద్దని సూచించారు.గురువారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు 179 మందికి విద్యార్థులకు గాను 179 మంది హాజరయ్యారని ఆ పరీక్ష కేంద్రం సీఎస్ తబిత తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జ్ ఎంఈఓ శైలజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్రాగునీటి ఎద్దడికి పటిష్ట చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ వెంకట్రావు




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి కలుగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని వెబెక్స్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను గురువారం ఆదేశించారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నీటి ఎద్దడిని గుర్తించి తగు చర్యలకై నివేదిక అందించాలని సూచించారు.త్రాగునీటి పైపులను ఎవరైనా పగలకొట్టడం జరిగితే పరిశీలన చేసి అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు.అత్యవసర గ్రామాల్లో ట్యాంకర్స్ ద్వారా త్రాగునీటి సరఫరా చేయాలని ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గ్రామాల్లో చేతి పంపుల మరమ్మతులు అందుబాటులో ఉన్న నిధులతో చేపట్టాలని సూచించారు. జిపిలు, మున్సిలల్ వార్డులలో ఆయా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఫోటోలు పెట్టాలని సూచించారు.పాలేరులో ఇంటెక్ వెల్ కి నీరు అందకపోవడంతో అప్రోచ్ కెనాల్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.అప్రోచ్ కాలువ పనులు వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.వేసవి దృష్ట్యా సంబంధిత ప్రాంత ప్రజలకు త్వరితగతిన త్రాగునీరు అందించాలని సూచించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున ఇప్పటికే పాలేరు రిజర్వాయర్ లో నీటి నిల్వలు తగ్గడంతో ఇంటెక్ వెల్ కి నీరు అందకపోవడం వలన అప్రోచ్ కెనాల్ కి నీరు అందక గతంలో వర్షపు వరద నీరు, బురద మట్టితో పూడి పోవడంతో అట్టి పనులను మిషన్ లతో వేగవంతంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు.శనివారం నాటికి త్రాగు నీరు సరఫరా చేస్తామని తెలిపారు.సూర్యాపేట నియోజక వర్గంలో ఆత్మకూర్(ఎస్), చివ్వేంల, సూర్యాపేట, కోదాడ నియోజక వర్గంలోని మోతె,తుంగతుర్తి నియోజకవర్గంలో జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, నాగారం, నూతనకల్, తుంగతుర్తి, సూర్యాపేట మున్సిపాలిటీలో 7 వార్డులలో మొత్తం 169 గ్రామ పంచాయతీలు, సూర్యాపేటలో విలీనమైన 24, మొత్తం 353 హాబీటెషన్లకు శనివారం త్రాగునీటిని అందిచడం జరుగుతుందని తెలిపారు.ఆయా మండల, మున్సిపాలిటీ ప్రజలు సహకరించాలని తెలిపారు.జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని, సెల్ ఫోన్లను ఎక్కడ కూడా అనుమతించవద్దని అన్నారు.తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీఓలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓలు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం

- ఇలాంటి ఘటన చరిత్రలో ఏనాడు లేదు
- ఎస్సారెస్పీ ఫేస్ 2 ద్వారా నీళ్లు ఇస్తామంటేనే పంటలు వేశారు
- పంటలకు నీరు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్
- పంట నష్టంపై మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి..
- రైతులకు భరోసా ఇవ్వాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రభుత్వమే మాట ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘటన చరిత్రలో ఏనాడూ లేదని, మాట ఇచ్చి రైతన్నల నడ్డి విరిచిన అపకీర్తి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అవగాహన లోపంతో ఎండిపోయిన పంటలను వరసగా 5వ రోజు పరిశీలించారు.గురువారం సూర్యాపేట మండలం యార్కారం, దుబ్బ తండా , రెఖ్యా నాయక్ తండాలో ఎండిన పొలాలను పరిశీలించారు.రైతుల ఇబ్బందులను చూసి చలించిపోయారు.అనంతరం ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎస్సారెస్పీ ఫేస్ 2 ద్వారా నీళ్లు ఇస్తామంటేనే పంటలు వేశారని,హామీ ఇచ్చి పంటలకు నీరు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ రైతాంగాన్ని మోసం చేసిందని విమర్శించారు.ప్రభుత్వాన్ని నమ్మి ఒక్కో రైతు 25 నుండి 30 వేల పెట్టుబడి పెట్టి ఆగమయ్యారని అన్నారు.ప్రభుత్వ అవగాహన రాహిత్యం వలన రైతులు రోడ్డున పడ్డారని పేర్కొన్నారు.తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొన్నటి వరకు జాలువారిన పంట పొలాలు నేడు మోడువారడానికి కారణం నూటికి నూరు శాతం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని అన్నారు.పోరాడి సాధించిన తెలంగాణలో కేసీఆర్ రైతాంగాన్ని సస్య శ్యామలం చేస్తే మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేసిందన్నారు. కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడానికి మూడు పిల్లర్ల కుంగుబాటుకు సంబంధం లేనప్పటికీ, గత ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు రైతాంగానికి నీళ్లు ఇవ్వడం లేదన్నారు.తమ ప్రభుత్వ హయాంలో రైతు తప్పిదం వల్ల ఒక్క మడి ఎండిపోతేనే నానా హంగామా చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.రాష్ట్రవ్యాప్తంగా పంట పొలాలు ఎండిపోతున్నప్పటికీ మంత్రులు కనీసం సమీక్ష చేయకపోవడం బాధాకరమన్నారు.పంట నష్టంపై మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.






# బిఆర్ఎస్ పార్టీకి భారీషాక్

## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడుపందుల రాములు గౌడ్ పార్టీకి

## రాజీనామా పార్టీని విడుతున్న బిసి సంఘం నాయకులు

**మర్రిగూడ, మార్చి 21, జనంసాక్షి:** మర్రిగూడ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది, ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు పందుల రాములు గౌడ్, వట్టిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొంపెల్లి నాగరాజు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది, ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీలో బీసీ లకు అన్యాయం జరుగుతుందని, ఒకే ఒక సామాజిక వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని, బీసీలను రాజకీయంగా ఎదగనివ్వడం లేదని, ఆత్మగౌరవాన్ని చంపుకొని పార్టీలో పని చేయడం ఇష్టం లేకనే బిజెపి పార్టీలో చేరినట్లు రాములు గౌడ్ అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు యాస అమరేందర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు పాత్లవత్ రాజేందర్ నాయక్, సిఎం యాదయ్య, గ్యార గోపాల్, రాజు గౌడ్, శ్రీనివాస రావు, వెంకటేష్,శోబన్ తదితరులు పాల్గొన్నారు.



# మెదడులో చిప్‌తో వీడియో గేమ్ ఆడిన పక్షవాత బాధితుడు



**వాషింగ్టన్ మార్చి 21 (జనం సాక్షి):**
మానవ మెదడులో ఎలక్ట్రానిక్ చిప్‌ను అమర్చే ప్రయోగాలను చేపట్టిన న్యూరాలింక్ నుంచి బుధవారం కీలక అప్‌డేట్ వచ్చింది. చిప్‌ను అమర్చిన వ్యక్తి నోలాండ్ అర్బాగ్‌ను ప్రజల ముందుకు తీసుకొచ్చింది. పక్షవాతంతో బాధపడుతున్న ఆయనతో వీడియో గేమ్ సివిలైజేషన్ మీఐ, చెస్ ఆడించింది. దాన్ని 'ఎక్స్'లో లైవ్ స్ట్రీమ్ చేసింది. ఎవరి సాయం లేకుండా ఆయన గేమ్ ఆడినట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన వీడియోను న్యూరాలింక్ సహ వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. లైవ్ స్ట్రీమ్ సమయంలో అర్బాగ్ మాట్లాడారు. తన జీవితంలో ఇక చేయలేననుకున్న చాలా పనులు సొంతంగా చేసుకోగలుగుతున్నానని సంతోషం వ్యక్తం చేశారు. అయితే, ఈ అధునాతన సాంకేతికతలో ఇంకా చాలా మార్పులు రావాల్సి ఉందని తెలిపారు. మరింత మెరుగుపరిస్తే చాలా ఉపయోగాలు ఉంటాయని వివరించారు. జీవితంలో తాను గేమ్స్ ఆడతానని ఊహించలేదన్నారు. కానీ, న్యూరాలింక్ చిప్ వల్లే అది సాధ్యమైందని చెప్పారు. తన జీవితంలో ఇప్పటికే చాలా సానుకూల మార్పులు వచ్చినట్లు వెల్లడించారు. గంటలకొద్దీ వీడియో గేమ్స్ ఆడగలుగుతున్నానని తెలిపారు. ఎనిమిదేళ్ల క్రితం అర్బాగ్ ఓ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వెన్నెముక దెబ్బతినటంతో మెడ కింది భాగం మొత్తం చచ్చుబడిపోయింది. కాళ్లు, చేతులు సొంతంగా కదల్చలేని పరిస్థితి. దీంతో తనకిష్టమైన వీడియో గేమ్స్ కూడా ఆడలేకపోయేవాడినని తెలిపారు. కానీ, చిప్ అమర్చిన తర్వాత గంటలకొద్దీ ఆడగలుగుతున్నానని చెప్పారు. ఎవరి సాయం లేకుండా కేవలం మెదడుతోనే ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వగలుగుతున్నానని వెల్లడించారు. చిప్‌ను తరచూ ఛార్జ్ చేయాల్సి రావడం ప్రస్తుతానికి ఉన్న ఒక పెద్ద పరిమితి అని తెలిపారు. వైర్‌లెస్ విధానంలో ఛార్జింగ్ చేస్తారు.

### ఏఐ జనరేటెడ్ వీడియోలు గుర్తించడం ఇకపై సులువు..యూట్యూబ్ కొత్త రూల్స్

మానవ మెదడులో విజయవంతంగా చిప్‌ను అమర్చినట్లు జనవరి చివర్లో న్యూరాలింక్ ప్రకటించింది. కంప్యూటర్‌తో మానవ మెదడు నేరుగా సమన్వయం చేసుకొనే 'బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్' ప్రయోగాలకు అమెరికా 'ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ గత ఏడాది మేలో ఆమోదం తెలిపింది. న్యూరాలింక్ చిప్‌ను ఇప్పటికే పందులు, కోతుల్లో విజయవంతంగా పరీక్షించారు. ఈ సాధనం అత్యంత సురక్షితమైనదని, విశ్వసనీయమైందని వెల్లడైనట్లు ఆ సంస్థ నిపుణులు చెప్పారు. దీని సాయంతో ఒక కోతి 'పాంగ్' వీడియో గేమ్‌ను ఆడింది.

### ఎలా పనిచేస్తుందంటే..

న్యూరాలింక్ బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్‌లో 8 మిల్లీమీటర్ల వ్యాసం కలిగిన ఎన్1 అనే చిప్ ఉంటుంది. దానికి సన్నటి ఎలక్ట్రోడ్లు ఉంటాయి. వెంట్రుకతో పోలిస్తే వాటి మందం 20వ వంతు మాత్రమే. పుర్రెలో చిన్న భాగాన్ని తొలగించి అక్కడ ఎన్1 సాధనాన్ని అమరుస్తారు. ఈ చిప్‌నకు ఉండే సన్నటి ఎలక్ట్రోడ్లను మెదడులోకి చొప్పిస్తారు. ఒక చిప్‌లో మూడువేలకుపైగా ఎలక్ట్రోడ్లు ఉంటాయి. వాటిని మెదడులోని ముఖ్యమైన భాగాలకు చేరువగా ప్రవేశపెడతారు. అవి సుతిమెత్తగా ఎటుపడితే అటు వంగేలా ఉంటాయి. ఎలక్ట్రోడ్లు.. మెదడులోని న్యూరాన్ల మధ్య ప్రసారమవుతున్న సందేశాలను గుర్తించి చిప్‌నకు పంపుతాయి. ఒక చిప్‌లోని ఎలక్ట్రోడ్లు వెయ్యి న్యూరాన్ల చర్యలను పరిశీలిస్తాయి. మొత్తం మీద ఒక వ్యక్తిలోకి 10 చిప్‌లను ప్రవేశపెట్టొచ్చు. ఇన్‌స్టాల్ అయ్యాక ఈ బీసీఐ.. మెదడు నుంచి విద్యుత్ సంకేతాలను పంపడం, అందుకోవడం, ప్రేరేపించడం వంటివి చేస్తుంది. వాటిని కంప్యూటర్లు విశ్లేషించగలిగే అల్గారిథమ్‌లుగా మారుస్తుంది.

# భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

### నిఫ్టీ 22,000

**ముంబయి మార్చి 21 (జనం సాక్షి):**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలుస్తున్నాయి. ఉదయం 9:25 గంటల సమయంలో సెన్సెక్స్ 532 పాయింట్ల పుంజుకొని 72,633 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 160 పాయింట్లు పెరిగి 21,999 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.06 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో నెస్లే ఇండియా, మారుతీ షేర్లు మాత్రమే నష్టాల్లో ట్రేడవుతున్నాయి. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా కేంద్ర బ్యాంకు తన ప్రామాణిక వడ్డీ రేట్లను మార్చలేదు. 23 ఏళ్ల గరిష్ఠ స్థాయి అయిన 5.25-5.50 శాతంగానే కొనసాగించింది. వరుసగా అయిదో సమావేశంలోనూ వడ్డీరేట్లలో మార్పు చేయనట్లయ్యింది. ద్రవ్యోల్బణం ఫెడ్ లక్ష్యమైన 2 శాతానికి ఎగువనే నమోదవుతూ వస్తుండడం ఇందుకు నేపథ్యం. ఫిబ్రవరి ద్రవ్యోల్బణం అంచనాల కంటే అధికంగా 3.2 శాతంగా నమోదైంది. అమెరికా మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి. నేడు ఆసియా- పసిఫిక్ ప్రధాన సూచీలు సానుకూలంగా ట్రేడవుతున్నాయి. జపాన్ నిక్కీ సూచీ ఆరంభంలో ఆల్‌టైం గరిష్ఠానికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 86.48 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు' బుధవారం నికరంగా రూ.2,599.19 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు (%ఙ××ం%)' రూ.2,667.52 కోట్ల స్టాక్స్‌ను కొనుగోలు చేశారు.

# క్రెడిట్ కార్డుదారులకు అలర్ట్

### ఏప్రిల్ 1 నుంచి కొత్త రూల్స్!

**ఢిల్లీ మార్చి 21 (జనం సాక్షి):**
క్రెడిట్ కార్డులు వాడుతున్నారా? అయితే ఇది మీకోసమే! కొత్త ఆర్థిక సంవత్సరంలో క్రెడిట్ కార్డు విషయంలో కొన్ని మార్పులు రాబోతున్నాయి. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్ బ్యాంక్.. వంటి ప్రధాన బ్యాంకులు లాంజ్ యాక్సెస్, రివార్డ్ పాయింట్ల విషయంలో కీలక మార్పులు తీసుకొస్తున్నాయి. ఆ మార్పులివీ..

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్ల విధానాల్లో మార్పు చేసింది. ఇప్పటివరకు అద్దె చెల్లింపులపై రివార్డ్ పాయిం ట్లను అందిస్తున్న బ్యాంక్.. ఇకపై ఆ తరహా రివార్డులను నిలిపివేయనుంది. ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు వర్తించనున్నాయి. ఎస్‌బీఐ అందిస్తున్న కార్డ్ ఎలైట్, సింప్లీ క్లిక్ ఎస్‌బీఐ కార్డులు వినియోగిస్తున్న వారిపై ఈ ప్రభావం ఉండనుంది.

**ఐసీఐసీఐ బ్యాంక్**
కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ విషయంలో నిబంధనల్ని ఐసీఐసీఐ బ్యాంక్ సవరించింది. రానున్న త్రైమాసికంలో ఈ సదుపాయం పొందాలంటే మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.35,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కోరల్ క్రెడిట్ కార్డ్, మేక్ మై ట్రిప్ ఐసీఐసీఐ బ్యాంక్ ప్లాటినం క్రెడిట్ కార్డ్ సహా వివిధ రకాల కార్డులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఈ మార్పులు కూడా కొత్తఆర్థిక సంవత్సరంనుంచిఅమల్లోకి రానున్నాయి.

**యస్ బ్యాంక్**
ఐసీఐసీఐ బ్యాంక్ తరహానే యస్ బ్యాంక్ కూడా లాంజ్ యాక్సెస్‌లో నిబంధనల్ని సవరించింది. ఏప్రిల్ 1 నుంచి ఏ త్రైమాసికంలో లాంజ్ సదుపాయం పొందాలన్నా అంతకు మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.10,000 వెచ్చించాల్సి ఉంటుందని పేర్కొంది.

**యాక్సిస్ బ్యాంక్**
ప్రైవేటు రంగ యాక్సిస్ బ్యాంక్ అందిస్తున్న మాగ్నస్ క్రెడిట్ కార్డ్‌పై రివార్డ్ పాయింట్లు, లాంజ్ యాక్సెస్‌తో పాటు వార్షిక రుసుముల్లో కీలక మార్పుల్ని తీసుకొచ్చింది. బీమా, గోల్డ్/ఆభరణాలు, ఇంధనం కోసం క్రెడిట్ కార్డ్ ద్వారా జరిపే చెల్లింపులపై ఇక నుంచి ఎలాంటి రివార్డ్ పాయింట్లూ ఇవ్వబోమని స్పష్టంచేసింది. ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందాలంటే మూడు నెలల్లో కనీసం రూ.50,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక క్యాలెండర్ సంవత్సరంలో దేశీయ, అంతర్జాతీయ లాంజ్‌ల్లోకి కాంప్లిమెంటరీ గెస్ట్ సందర్శనల సంఖ్యను కూడా ఏడాదికి 8 నుంచి 4కు తగ్గించనుంది. ఏప్రిల్ 20 నుంచి ఈ కొత్త మార్పులు అమల్లోకి వస్తాయని బ్యాంక్ తెలిపింది.

# ఆరోగ్య బీమా క్లెయిమ్ విషయంలో ఈ తప్పులు చేయొద్దు!



**ఢిల్లీ మార్చి 21 (జనం సాక్షి):**
అత్యవసర సమయంలో అనారోగ్యానికి గురైనపుడు ఆరోగ్య బీమా పాలసీ అండగా నిలుస్తుంది. ఆర్థిక ఇబ్బందుల్లోకి జారుకోకుండా ఆదుకుంటుంది. కొన్నిసార్లు బీమా సంస్థలు పలు కారణాలు చూపుతూ క్లెయింలను తిరస్కరిస్తుంటాయి. ఇలాంటి సందర్భంలో ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కోవాల్సి రావొచ్చు. అందుకే ఆరోగ్య బీమా తీసుకున్న ప్రతిఒక్కరూ క్లెయిం తిరస్కరణకు గల కారణాలేమిటో తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**క్లెయిం ప్రాసెస్‌లో తప్పులు..**
ఆరోగ్య బీమా క్లెయిం దాఖలు చేయడంలో ఏదైనా పొరపాటు జరిగితే బీమా సంస్థ తిరస్కరించొచ్చు. అవసరమైన ఫారాల్లో పూర్తి సమాచారం అందించకున్నా, ఆలస్యంగా సమర్పించినా క్లెయిం పొందలేరు. అందుకే క్లెయిం సబ్మిట్ చేయాల్సిన గడువును గుర్తుంచుకోండి.

**వ్యాధుల సమాచారం**
బీమా విషయంలో మీ ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి విషయమూ ఎంతో కీలకం. పాలసీ తీసుకునేటప్పుడు దరఖాస్తు పత్రంలో ఇప్పటికే ఉన్న వ్యాధుల గురించి తెలియజేయాలి. ఈ విషయంలో చాలా నిజాయతీగా ఉండాలి. చిన్న పొరపాటు చేసినా, బీమా సంస్థ దాన్నే సాకుగా చూపి క్లెయింను తిరస్కరించే వీలుంటుంది. ఎందుకంటే చాలా సంస్థలు ముందస్తు వ్యాధులకు క్లెయిం కవరేజీని అందించవు. పాలసీ నిబంధనల్లో ఇదే కీలకంగా మారుతుంది. అందుకే పాలసీ కొనుగోలు చేసేటప్పుడు ఈ షరతుల్ని తెలుసుకోండి.

**కాల వ్యవధి చూసుకోండి**
ప్రతి ఆరోగ్య బీమా పాలసీకి చెల్లుబాటు వ్యవధి ఉంటుంది. సాధారణంగా ఆ గడువు ఏడాది మాత్రమే ఉంటుంది. పాలసీ ద్వారా అందే కవరేజ్‌ని పొందాలంటే కచ్చితంగా గడువు తీరకముందే దాన్ని పునరుద్ధరించుకోవాలి. గడువు ముగిసినట్లయితే పాలసీ పనికిరాదు. అంటే క్లెయిం పొందడానికి అర్హత ఉండదన్నమాట.

**వెయిటింగ్ పీరియడ్**
బీమా సంస్థలు కొన్ని వ్యాధులకు వెయిటింగ్ పీరియడ్ నిర్ణయిస్తాయి. వెయిటింగ్ పీరియడ్ ముందే చికిత్స కోసం క్లెయిం చేసుకుంటే దాన్ని బీమా సంస్థ ఆమోదించకపోవచ్చు. ఉదాహరణకు మెటర్నటీ సంబంధిత కవరేజ్ పొందాలంటే సంస్థ నిర్దేశించిన సమయం వరకు ఆగాల్సిందే. బీమా సంస్థలను బట్టి, ఈ వెయిటింగ్ పీరియడ్‌లో వ్యత్యాసం ఉంటుంది. పాలసీ తీసుకునేటప్పుడే ఈ నిబంధన గురించి స్పష్టంగా తెలుసుకోవాలి.

**వ్యాధుల జాబితా**
కొన్ని వ్యాధుల చికిత్సకు పరిహారం లభించదని బీమా సంస్థ ముందుగానే తెలియజేస్తుంది. ఈ జాబితాలో ఉన్న వ్యాధుల చికిత్స కోసం వెళ్లినప్పుడు బీమా సంస్థ పరిహారం ఇవ్వదు. ఈ విషయాన్ని పాలసీ కొనుగోలు సమయంలోనే స్పష్టంగా పేర్కొంటాయి.



### పంట నష్టం.. ప్రతి ఎకరాకు రూ.10 - 15 వేల పరిహారం మంత్రి జూపల్లి

**భిక్కనూరు మార్చి 21 (జనం సాక్షి):**
వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం అంతంపల్లి, జంగంపల్లి, దోమకొండ మండలం లింగుపల్లి గ్రామాల్లో పొలాలను మంత్రి పరిశీలించారు. వర్షం కారణంగా పంట నష్టం జరిగిన ప్రతి ఎకరాకు రూ.10వేల నుంచి 15వేల వరకు పరిహారం ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతి రైతును ఆదుకుంటాం.. అధైర్య పడొద్దని భరోసా కల్పించారు. ఇప్పటికే 58.6 లక్షల మంది రైతులకు రైతు భరోసా సొమ్ము అందిందని, వచ్చే వారం రోజుల్లో మిగిలిన రైతులకు కూడా అందుతుందన్నారు. పదేళ్లు పాలించిన భారాస.. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### విజయవాడలో పాస్‌పోర్టు సేవలకు అంతరాయం

**విజయవాడ మార్చి 21 (జనం సాక్షి):**
నగరంలోని పాస్‌పోర్టు సేవా కేంద్రంలో సేవలకు అంతరాయం కలిగింది. సుమారు గంటన్నరపాటు సేవలు నిలిచిపోయాయి. సాంకేతిక కారణాలతో సర్వర్ పనిచేయలేదని అధికారులు చెబుతున్నారు. దేశ వ్యాప్తంగా పలు చోట్ల సాంకేతిక సమస్య తలెత్తినట్టు తెలిపారు. విజయవాడ పాస్‌పోర్టు కేంద్రంలో రోజుకు 550 నుంచి 600 స్లాట్లు ఇస్తున్నారు. సాంకేతికలోపం కారణంగా పలువురు అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. సాధ్యమైనంత వరకు ఈరోజు స్లాట్లు పూర్తి చేస్తామని పాస్‌పోర్టు ప్రాంతీయ అధికారి తెలిపారు. మిగిలిన వారికి మరో రోజు స్లాట్లు ఇస్తామని, అభ్యర్థులు ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు.

# డీప్‌ఫేక్‌తో ఇటలీ ప్రధానిపై అసభ్య వీడియోలు

### రూ.90 లక్షల పరువు నష్టం దావా



**దిల్లీ మార్చి 21 (జనం సాక్షి):**
డీప్‌ఫేక్ వీడియోల బాధితులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. సామాన్యుల దగ్గర నుంచి సినీ, రాజకీయ ప్రముఖులు, దేశాధినేతల వరకు దీని బారిన పడుతున్నారు. తాజాగా ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనికి సైతం దీని ముప్పు తప్పలేదు. వీటిపై పోరాడేందుకు ఆమె ముందుకొచ్చారు. నిందితులపై పరువు నష్టం దావా వేసి న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. డీప్‌ఫేక్ టెక్నాలజీ సాయంతో ఓ అసభ్య వీడియోను మెలోని ముఖంతో మార్ఫ్ చేశారు. ఇది ఆమె దృష్టికి రావటంతో దాదాపు రూ.90 లక్షల పరువు నష్టం దావా వేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు వీడియోను 2022లో అమెరికా నుంచి ఓ అశ్లీల సైట్‌లోకి అప్‌లోడ్ చేసినట్లు గుర్తించారు. అప్పటికీ ఆమె ప్రధానిగా బాధ్యతలు స్వీకరించలేదు. వీడియో అప్‌లోడ్ చేయడానికి ఉపయోగించిన స్మార్ట్‌ఫోన్‌ను ట్రాక్ చేసి నిందితులను గుర్తించారు. 40 ఏళ్ల వ్యక్తితో పాటు, 73 ఏళ్ల అతడి తండ్రి ఈ దుశ్చర్యకు పాల్పడ్డట్లు తేల్చారు. పరువు నష్టం కింద కోరిన మొత్తాన్ని హింసకు గురవుతున్న బాధిత మహిళల సంక్షేమం కోసం విరాళంగా ఇస్తామని మెలోని తరఫున న్యాయవాది వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ నిమిత్తం మెలోని స్వయంగా జులైలో కోర్టుకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఇలాంటి దావాలను ఇటలీలో తీవ్ర నేరాలుగా పరిగణిస్తారు. జరిమానాతో పాటు ఏడేళ్ల వరకు జైలు శిక్ష సైతం పడే అవకాశం ఉంది.

**అసలేమిటీ డీప్‌ఫేక్?**
ఒకప్పుడు ఫొటోలను మార్ఫింగ్ చేసి నకిలీవి తయారుచేసేవారు. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి కృత్రిమమేధ సాయంతో అచ్చంగా ఒరిజినల్ అన్పించేలా నకిలీ వాటిని తయారు చేస్తున్నారు. దీనికి అవసరమైన టెక్నాలజీ, దాని ఫలితంగా వెలువడే బోగస్ కంటెంట్.. రెండూ స్ఫురించేలా దీన్ని 'డీప్‌ఫేక్' అంటున్నారు. దీంతో ఫొటోలు, వీడియోలు, ఆడియోలు.. నకిలీవి తయారుచేయొచ్చు. కొన్ని అసలు వాటిని మరిపిస్తే, మరికొన్ని కొత్త కంటెంట్‌ని సృష్టిస్తున్నాయి. ఫలితంగా ఒక వ్యక్తి లేనిచోట ఉన్నట్లు, చేయని పని చేసినట్లు, అనని మాటలు అన్నట్లు.. కంటెంట్ బయటకు వచ్చి, సదరు వ్యక్తికి తెలియకుండానే వ్యాపిస్తుంది. దాంతో ఆ సమాచారంలోని అంశానికి అతడు బాధ్యత వహించాల్సి వస్తుంది.

# అకౌంట్ ఫ్రీజ్ చేస్తే ఇబ్బందేంటి..?

### 'స్కామ్' డబ్బు ఉందిగా!: నడ్డా



**దిల్లీ మార్చి 21 (జనం సాక్షి):**
కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధాని మోదీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారంటూ ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్, ఖర్గే చేసిన ఆరోపణలను భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తిప్పికొట్టారు. వాళ్ల ఆర్థిక అసమర్థతను కప్పి పుచ్చుకొనేందుకే హస్తం పార్టీ నేతలు కొత్త స్వరాన్ని అందుకున్నారని విమర్శించారు. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేసినా.. గతంలో వివిధ స్కామ్‌ల ద్వారా సంపాదించిన మొత్తాన్ని ఎన్నికల కోసం వినియోగించుకోవచ్చని ఎద్దేవా చేశారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాను ఫ్రీజ్ చేయడంతో ఎలాంటి లావాదేవీలు చేయడం కుదరడం లేదని, ఎన్నికల సమయంలో ప్రచారం కోసం ప్రకటనలు ఇవ్వడం సాధ్యపడటం లేదని ఆందోళన వ్యక్తం చేస్తూ.. వెంటనే ఖాతాని అన్‌ఫ్రీజ్ చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నడ్డా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'కాంగ్రెస్ ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయి. వాళ్ల ఆర్థిక అసమర్థతను చాలా సులువుగా పక్కవారిపై నెట్టేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి వారు నైతికంగా దివాలా తీశారే తప్ప, ఆర్థికంగా కాదు" అని నడ్డా వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు పూర్తిగా విస్మరిస్తారని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆ పార్టీ ఘోర పరాభవాన్ని మూట కట్టుకుంటుందన్నారు. తమ తప్పులను సరిదిద్దుకోకుండా, అధికారులను, వ్యవస్థలను నిందించడం సరికాదని హితవు పలికారు. నిబంధనల ప్రకారం పన్ను చెల్లించకుండా తాత్సారం చేస్తుంటే అధికారులు చర్యలు తీసుకోరా? అని ప్రశ్నించారు. భారత్‌లో ప్రజాస్వామ్య స్ఫూర్తి కొరవడిందంటూ కొందరు కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారన్న నడ్డా... స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1975 నుంచి 1977 మధ్య మాత్రమే దేశంలో ప్రజాస్వామ్య పాలన లేదని, ఆ సమయంలో కాంగ్రెస్‌కు చెందిన ఇందిరాగాంధీయే ప్రధానిగా ఉన్నారని నడ్డా విమర్శించారు.

## జాతీయం అంతర్జాతీయం

### రూ.4 లక్షల నగదు, బంగారం చోరీ

**షాపూర్ నగర్ మార్చి 21 (జనం సాక్షి):**
ఇంటితాలం పగలగొట్టి రూ.4 లక్షల నగదు, 18 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసిన ఘటన జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లమ్మ బండ జన్మభూమి కాలనీకి చెందిన మక్సుద్ కుటుంబంతో సహా ఈనెల 17న ఉప్పల్‌లో బంధువుల వివాహానికి వెళ్లారు. తిరిగి బుధవారం రాత్రి 9.30 గంటలకు వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్ళి చూడగా బీరువాలో ఉన్న రూ.4 లక్షల నగదు, 18 తులాల బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయి. ఈ మేరకు బాధితుడు జగద్గిరిగట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



### రజాకార్ సినిమా నిర్మాతకు భద్రత కల్పించిన కేంద్ర హెూంశాఖ

**హైదరాబాద్ మార్చి 21 (జనం సాక్షి)**
రజాకార్ సినిమా నిర్మాత గూడూరు నారాయణరెడ్డికి గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బెదిరించారు. తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఆయన కేంద్ర హెూంశాఖకు ఫిర్యాదు చేశారు. దీంతో నిఘా వర్గాల నివేదిక ఆధారంగా నారాయణరెడ్డికి భద్రతగా 1o1 సీఆర్పీఎఫ్ సిబ్బందిని కేటాయిస్తూ హెూంశాఖ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ విముక్తి పోరాటం నేపథ్యంలో సాగే చారిత్రక కథాంశంతో రూపొందిన సినిమా రజాకార్. రాజకీయంగా ఎన్నో వివాదాలకు కేంద్రంగా నిలిచిన ఈ చిత్రం అనేక అడ్డంకుల్ని దాటుకొని మార్చి 15న ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే.

# ఆర్మూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ హస్తగతం





- మున్సిపల్ చైర్మన్ గా వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్
- చక్రం తిప్పిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్ రెడ్డి

**ఆర్మూర్, మార్చి 21 (జనం సాక్షి):** ఆర్మూర్ నుతన మున్సిపల్ చైర్మన్ ఉత్కంఠకు తెరపడింది.ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల ప్రత్యేక అధికారి,మున్సిపల్ కమిషనర్ రాజు గురువారం ఎన్నిక కోసం నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి 30 మంది కౌన్సిలర్లు హాజరు కాగా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా నూతనంగా చైర్మన్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్డీవో రాజా గౌడ్ తెలిపారు.నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ను ఛాంబర్ లో కుర్చీలో కూర్చోబెట్టి ఎన్నికల అధికారి ఆర్డీవో, కమిషనర్ బాధ్యతలు అప్పజెప్పారు.

**ఒక్క ఓటుతో మారిన మున్సిపల్ రాజకీయం..**

తాజా మాజీ చైర్మన్ పండిత్ వినీత పవన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంతో మొదలైన రాజకీయ అలజడి ఎట్టకేలకు దాదాపు నాలుగు నెలల తర్వాత ముగిసింది. గురువారం ఏసిపి బాస్వా రెడ్డి, సిఐ రవికుమార్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.మున్సిపల్ ప్రత్యేక సమావేశానికి 30 మంది హాజరు కౌన్సిలర్ హాజరు కాగా తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్,ఐదుగురు బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ అయ్యారు.మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కైవసనికి నియోజకవర్గం ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర కో-ఆపరేటర్ సొసైటీ చైర్మన్ సమక్షంలో మున్సిపల్ కౌన్సిలర్ల నిర్ణయం తీసుకునేందుకు సంగీత శ్రీనివాస్,లావణ్య శ్రీనివాస్ ల మధ్య ఓటింగ్ నిర్వహించి ఆ ఫలితాన్ని మున్సిపల్ కౌన్సిల్ కు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ ఓటింగ్ పై కాంగ్రెస్ పెద్దలు తెలిపిన కౌన్సిలర్ అంగీకార నిర్ణయాన్ని వివరించారు.పార్టీ నిర్ణయం అందరికీ ఓటింగ్ ఇద్దరి మధ్య నిర్వహించి ఒక్క ఓటుతో నూతన చైర్ పర్సన్ గా వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాసులు మున్సిపల్ కౌన్సిలర్లు మద్దతు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాంగ్రెస్ పార్టీ రాజకీయ చతురతో, సుమారు 9 సంవత్సరాలు సుదీర్ఘం తర్వాత మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసింది. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ లావణ్య శ్రీనివాస్ మున్సిపల్ పట్టణాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దుతానని,వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించడమే బాధ్యతగా ముందుకు నడుస్తానని,ఆర్మూర్ అభివృద్ధి అహర్నిశలు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. తనకు చైర్ పర్సన్ పదవి దక్కేందుకు సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కౌన్సిలర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కిరణ్ మృతి పేదలకు తీరని లోటు

- నివాళులర్పించిన ప్రజాసంఘులు, ప్రజాప్రతినిధులు, ఆటో యూనియన్ నాయకులు



**జవహర్ నగర్, మార్చి 21 (జనంసాక్షి) :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ లో అనారోగ్యంతో కన్నుమూసిన కామ్రేడ్ కిరణ్ కు నివాళులర్పించిన ప్రజా సంఘులు, ప్రజా ప్రతినిధులు, ఆటో కార్మికులు నాయకులు తమ సంతాపం సందేశంలో సిపిఐ(ఎం.ఎల్)మాస్ లైన్, ఇఫ్టూ కార్మికోద్యమ సీనియర్ నేత కామ్రేడ్ కిరణ్ మృతి కి ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి, ఐపీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపకుడు మహ్మద్ రషీద్ గురువారం రోజు పంపిన ఒక సంయుక్త ప్రకటనలో తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మేడ్చల్ జిల్లా, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల ప్రగతినగర్ లో నివాసం ఉంటున్న కామ్రేడ్ కిరణ్ మధ్యాహ్నం 3.30 నిమిషాలకు ఆయన మరణవార్త తెలిసీ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని తెలియజేశారు. ఆయన మరణం జవహర్ నగర్ ప్రజలకే కాక, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ కు, రాష్ట్ర కార్మికోద్యమానికి తీరనిలోటని అన్నారు. గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాదపడుతున్నప్పటికి, ఎక్కడ అది కానబడకుండా ప్రజా ఉద్యమాల్లో క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా ముందుండి ఉద్యమించాడని కొనియాడారు. జవహర్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పడే వరకు జవహర్ నగర్ ప్రజల మౌళిక సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేశాడని అన్నారు. జవహర్ నగర్ ప్రజా హక్కుల పరిరక్షణ పోరాట కమిటీ, ప్రజా సమస్యల సాధన కమిటీ, అఖిలపక్ష రాజకీయ కమిటీలలో ఎన్నో తప్పుడు కేసులకు గురికాబడి, జైలు గోడలను చవిచూశాడని వెల్లడించారు. ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాడని, ఇలాంటి వ్యక్తి మరణం తీవ్రంగా కలిచివేసిందని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ విభజన ఉద్యమంలో కిరణ్ చూపిన తెగువ ఎందరికో మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు.

**తెలంగాణ ఉద్యమకారుడు ఆటో కిరణ్ ఇకలేరు**

ఆటో కిరణ్ గా అందరికీ పరిచయం. ఐఎఫ్ టియు అనుబంధ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ కు ఆయన నేత. 1996-97 ప్రాంతంలో నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ కి ఆయన ఎనలేని సేవలు అందించారు. నగరంలో ఆటో సమస్యలపై పలు ఉద్యమాలు చేసి ఆటో కిరణ్ గా అందరికీ సుపరిచితుడు అయ్యాడు. ఎప్పుడు దూకుడుగా ఉండే కిరణ్ ఉద్యమాలలో అగ్రగామిగా ఉంటూ ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ వంటి తదితర కార్యక్రమాలలో అగ్రభాగాన నిలిచేవాడు. అలాంటి ఆటో కిరణ్ ఇక లేరని తెలియజేయడానికి చింతిస్తున్నామన్నారు. నగరంలో ఏ ర్యాలీ జరిగిన అగ్రభాగంలో ముందు ట్రాఫిక్ ను నియంత్రిస్తూ ర్యాలీ సజావుగా సాగేందుకు ఆయన కృషి చేసేవాడన్నారు.

**మిలియన్ మార్చ్ లో అగ్రగన్యుడు**

ఉవ్వెత్తిన సాగిన తెలంగాణ ఉద్యమంలో మార్చి 10, 2011 సంవత్సరం అత్యంత కీలకమైన రోజు. తెలంగాణ జేఏసీ మిలియన్ మార్చుకు పిలుపునివ్వడంతో న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పెళ్లి నాటకం అనంతరం, ట్యాంకుబండుపై కాలుమోపిన మొదటి ముగ్గురిలో ఆటో కిరణ్ ఒకరు. ట్యాంక్ బండ్ పై సికింద్రాబాద్ నుంచి వచ్చిన ఉద్యమకారులను పోలీసులు అడ్డుకోవడంతో ముళ్ళ కంచెలను భారీ గేట్లను చేదించి ట్యాంక్ బండ్ పై చేరుకున్న ఉద్యమకారులలో కిరణ్ ఉండటం విశేషం. ధైర్యంతో ముందుకు వెళ్లే ఉద్యమకారుడు కిరణ్ అకాల మరణం అత్యంత బాధాకరం. ఆయనకు ఘనంగా జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

# ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటాలన్నదే లక్ష్యం

- అదే లక్ష్యంతో పనిచేస్తున్నాం: కిషన్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 21 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలోని బాగ్ అంబర్‌పేట్ డివిజన్ లో కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో లోక్ సభ ఎన్నికలకు నగారా మోగింది అని తెలిపారు. వచ్చే ఎన్నికలు దేశం కోసం జరిగే ఎన్నికలు.. నరేంద్రమోడీకి ఎంత మెజారిటీ వస్తదో నిర్దేశించే ఎన్నికలు.. ప్రస్తుతం దేశంలో భారతీయ జనతా పార్టీకి 302 స్థానాలు ఉన్నాయి.. వచ్చే ఎన్నికల్లో 370 సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు అని ఆయన చెప్పారు. ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం.. దేశంలో గతంలో ఎన్నడూ లేని మెజారిటీని దేశ ప్రజలు నరేంద్రమోడీకి కట్టబెట్టపోతున్నారు.. దేశంలో శాంతి భద్రతలు కాపాడటం కోసం.. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం నరేంద్రమోడీ నాయకత్వంలో నీతివంతమైన ప్రభుత్వం మళ్లీ రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.దేశ గౌరవాన్ని పెంచాలంటే.. పేద ప్రజలకు సంక్షేమం అందాలంటే.. దేశంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలంటే మోడీనే మళ్లీ రావాలని 140 కోట్ల మంది ప్రజలు ఆకాంక్షిస్తున్నారు అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రపంచ దేశాల ముందు దేశ గౌరవాన్ని పెంచిన వ్యక్తి నరేంద్రమోడీనే.. నరేంద్ర మోడీ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఒక్క రోజు సెలవు తీసుకోకుండా దేశం కోసం ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి 17కు 17 సీట్లు గెలిపించి.. దేశంలో మూడవసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ నాయకత్వంలో ఏర్పడబోయే ప్రభుత్వంలో భాగస్వామ్యులు చేయాలని కోరుతున్నాను అని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి తెలిపారు.

# చెన్నై సౌత్ నుంచి తమిళిసై పోటీ




**చెన్నై, మార్చి21 (జనంసాక్షి) :** లోక్‌సభ ఎన్నికల కోసం తమిళనాడులో తొమ్మిది మంది అభ్యర్థులతో కూడిన మూడో జాబితాను బీజేపీ గురువారం విడుదల చేసింది. తమిళనాడు బీజేపీ చీఫ్ కె.అన్నామలై కోయంబత్తూరు నుంచి, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చెన్నై (సౌత్), కేంద్రమంత్రి ఎల్.మురుగన్ నీలగిరి నుంచి, నైనార్ నాగేంద్రన్ తిరునల్వేలి నుంచి పోటీ చేయనున్నారు. ఈ జాబితాలో రాధాకృష్ణన్, టీఆర్ పరివేందర్, నరసింహన్, ఏసీ షణ్ముగం కూడా ఉన్నారు. ఇక రాధాకృష్ణన్ కన్యాకుమారి నుంచి, నాగేంద్రన్ తూత్తుకుడి నుంచి, టీఆర్ పరివేందర్ పెరంబళూర్ నుంచి, కృష్ణగిరి నుంచి సి. నరసింహన్ పోటీ చేయనున్నారు. వెల్లూరు బరిలో ఏసీ షణ్ముగం ఉన్నారు. ఇటీవలే తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్ పదవికి రాజీనామా చేసిన అనంతరం తమిళిసై సౌందర రాజన్ సొంత గూటికి చేరుకున్నారు. ముందుగా అనుకున్నట్లే చెన్నై సౌత్ నుంచి ఆమె లోక్ సభ ఎన్నికల బరిలో ఉండనున్నారు.

## బౌన్సర్ రూల్‌తో సహా
# ఐపీఎల్‌లో కొత్త నిబంధనలు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 17 నేటి నుంచి ప్రారంభమవుతుంది. చెన్నై వేదికగా జరగనున్న ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లో ఆర్‌సీబీ జట్టు డిఫెండింగ్ చాంపియన్ సీఎస్‌కేతో తలపడనుంది. ఈ మ్యాచ్‌తో ఐపీఎల్‌లో రెండు కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈ నిబంధనలతో అంపైర్లు, బౌలర్లు కాస్త రిలాక్స్ అవుతారు. డెసిషెన్ రివ్యూ సిస్టమ్‌లో లోపాలను సరిచేయడానికి ఈ సంవత్సరం ఐపీఎల్‌లో స్మార్ట్ రీప్లే సిస్టమ్ ప్రవేశపెట్టారు. ఎస్‌ఆర్‌ఎస్ నిబంధన అమలుతో ఈ ఐపీఎల్‌లో థర్డ్ అంపైర్ నిర్ణయం మరింత కచ్చితం కానుంది. ఎందుకంటే దీని కోసం ఫీల్డ్‌లో మొత్తం 8 హాక్-ఐ కెమెరాలను ఉంచుతారు. వాటి ద్వారా ఫీల్డ్‌లోని అన్ని దృశ్యాలను చిత్రీకరిస్తారు. అలాగే, స్పష్టమైన చిత్రంతో హాక్-ఐ ఉపకరణాల సహాయంతో థర్డ్ అంపైర్ వెంటనే నిర్ణయాన్ని ప్రకటిస్తాడు. స్మార్ట్ రీప్లే సిస్టమ్‌ను ఉపయోగించడంతో, థర్డ్ అంపైర్ వీడియోను విభిన్న కోణాల నుంచి సమీక్షించవచ్చు. హాకీ ఆపరేటర్లు ఇక్కడ స్ప్లిట్ స్క్రీన్‌లను ఉపయోగిస్తారని దీని అర్థం. దీని నుండి, తక్షణ తీర్పు కోసం సంబంధిత సిట్యువేషన్ స్క్రీన్ సహాయం తీసుకోవచ్చు. ఉదాహరణకు, ఒక ఫీల్డర్ బౌండరీ లైన్‌లో క్యాచ్ తీసుకున్నాడనుకుందాం. ఈ సందర్భంలో, ఫీల్డర్ కాలు బౌండరీ లైన్‌ను తాకిందో లేదో తెలుసుకోవడానికి, కాలు భాగం వీడియోను వెంటనే స్ప్లిట్ స్క్రీన్‌లో తనిఖీ చేయవచ్చు. అలాగే, పాదంలో ఏ భాగం బౌండరీ లైన్‌ను తాకింది అనేది కూడా స్పష్టంగా కనిపిస్తుంది. ఐపీఎల్‌లో ఒకే ఓవర్‌లో 2 బౌన్సర్లు విసిరే అవకాశం ఉంటుంది. ఇంతకు ముందు ఒక ఓవర్‌లో 1 బౌన్సర్ మాత్రమే వేసేందుకు అనుమతి ఉండేది. ఇప్పుడు ఒకే ఓవర్‌లో రెండు బౌన్సర్లు వేసేందుకు బౌలర్లకు అనుమతి ఉంది. రెండు బౌన్సర్ల నిబంధనను అమలు చేయడం వల్ల బౌలర్లు మరింత ప్రయోజనం పొందుతారు. గతంలో ఒక ఓవర్‌లో ఒక బౌన్సర్‌ను మాత్రమే అనుమతించేవారు. 2వ బౌన్సర్‌ను అంపైర్ నో బాల్‌గా పరిగణించారు. ఇప్పుడు ఒక ఓవర్‌లో 2 బౌన్సర్లు ఉండటంతో బ్యాటర్లకు దబిడిదిబిడే. ఎందుకంటే గతంలో ఒక బౌన్సర్ ముగిసిన తర్వాత మరో బౌన్సర్ వేయరని బ్యాటర్లకు తెలుసు. కానీ ఈసారి 6 బంతుల్లో 2 బౌన్సర్లు ఉండటంతో బౌలర్లు పరిస్థితిని బట్టి బౌన్సర్‌ను ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా ఉత్కంఠ భరిత మ్యాచుల్లో ఈ నియమం బౌలర్లకు ప్రయోజనకరంగా ఉంటుంది.ఇదిలా ఉంటే ఇటీవల ఐసీసీ తీసుకొచ్చిన స్టాప్ క్లాక్ రూల్ ను ఐపీఎల్ లో అమలు చేయడం లేదు. ఈ నిబంధన ప్రకారం ఓవర్ పూర్తికాగానే థర్డ్ అంపైర్ టైమర్ ఆన్ చేస్తాడు. 60 సెకన్ల లోపు బౌలింగ్ జట్టు మరొక ఓవర్ ప్రారంభించాలి. ఒకవేళ అలా చేయలేకపోతే ఫీల్డ్ అంపైర్ రెండు సార్లు వార్నింగ్ ఇస్తాడు. అయినా సరే సమయంలోపు ఓవర్ వేయకుంటే ఆఖరికి ఐదు పరుగుల పెనాల్టీ విధిస్తాడు. టీ20 ప్రపంచకప్ నుంచి ఈ రూల్ అమల్లోకి రావొచ్చు.

# ముంబై జట్టులోకి నయా బుమ్రా




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ ఎడిషన్ ప్రారంభం కానున్న తరుణంలో కొన్ని జట్లలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. గాయం లేదా ఇతర కారణాలతో లీగ్‌కు దూరమైన ఆటగాళ్లను వీలైనంత త్వరగా ఇతరులతో భర్తీ చేయాలని ఫ్రాంచైజీలు భావిస్తున్నాయి. ఇందులో భాగంగా ముంబై ఇండియన్స్ తమ జట్టులోకి కొత్త ఆటగాడిని తీసుకుంది. గాయం కారణంగా ఐపీఎల్ 2024 నుంచి వైదొలిగిన శ్రీలంక పేసర్ దిల్షాన్ మధుశంక స్థానంలో దక్షిణాఫ్రికా పేసర్ క్వేనా మపాకను ముంబై ఇండియన్స్ ఎంపిక చేసింది. ఆశ్చర్యకరంగా అతని వయసు 17 ఏళ్లు మాత్రమే. ఇటీవల జరిగిన యు-19 ప్రపంచకప్‌లో, మపాక బొంబట్ 6 మ్యాచ్‌ల్లో 21 వికెట్లు పడగొట్టాడు. క్వేనా మపాకా కూడా జస్ప్రీత్ బుమ్రా వంటి అద్భుతమైన యార్కర్ బౌలర్. అలాగే బంతిని మంచి వేగంతో స్వింగ్ చేస్తాడు. మాపాక వయస్సు 17 సంవత్సరాలు. ప్రస్తుతం 12వ తరగతి విద్యార్థి. కానీ అతనికి చాలా ప్రతిభ ఉంది. కాబట్టి ముంబై మొదటి మ్యాచ్‌లోనే మపాక బరిలోకి దిగే అవకాశం ఉంది. గుజరాత్ టైటాన్స్ కూడా మహ్మద్ షమీ స్థానంలో ఫాస్ట్ బౌలర్ సందీప్ వారియర్‌ను ఎంపిక చేసింది. అతను గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకే204ఆర్) తరపున ఆడాడు. 2019లో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టిన సందీప్ ఇప్పటివరకు కేవలం 5 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 2 వికెట్లు తీశాడు.షమీ పాదాల గాయంతో బాధపడుతున్నాడు. అతను ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఈ కారణంగా జూన్‌లో జరిగే టీ20 ప్రపంచ కప్‌లో ఆడలేడు. గుజరాత్ ఫ్రాంచైజీ రూ.50 లక్షలకు సందీప్‌ను తీసుకుంది. ఇక ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు కేకేఆర్ సందీప్‌ని విడుదల చేసింది.

**ముంబై ఇండియన్స్ జట్టు:** హార్దిక్ పాండ్యా (కెప్టెన్), రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), డెవాల్డ్ బ్రీవిస్, టిమ్ డేవిడ్, తిలక్ వర్మ, అర్జున్ టెండూల్కర్, కుమార్ కార్తికేయ, ఆకాష్ మధ్వల్, నెహాల్ వధేరా, షామ్స్ ములానీ, విష్ణు వినోద్, పీయూష్ చావ్లా, రొమారియో షెఫర్డ్, గెరాల్డ్ కోయెట్జీ, దిల్షన్ మధుశంక, శ్రేయాస్ గోపాల్, నువాన్ తుషార, అన్షుల్ కాంబోజ్, నమన్ ధీర్, మహ్మద్ నబీ, శివాలిక్ శర్మ, ల్యూక్ వుడ్.

# ముంబై ఇండియన్స్ కసితో ఆడుతున్నారు

**అశ్విన్**



హార్దిక్ పాండ్యా నాయకత్వంలో ముంబై ఇండియన్స్ జట్టు ఆరో టైటిల్‌పై కన్నేసిందని టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తెలిపాడు. భారీ మొత్తం వెచ్చించి పాండ్యాను కొనుగోలు చేయడం చూస్తే.. టైటిల్ కోసం ముంబై ఎంతటి కసితో ఉందో అర్థమవుతోందన్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధికసార్లు విజేతగా నిలిచిన మొదటి జట్టు ముంబై అన్న విషయం తెలిసిందే. ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబైని గతేడాది చెన్నై సూపర్ కింగ్స్ సమం చేసింది. ఆరోసారి టైటిల్ నెగ్గాలనే లక్ష్యంతో ఈసారి ముంబై బరిలోకి దిగుతోంది. ఆర్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. 'ముంబై ఇండియన్స్ జట్టు ఆరో టైటిల్‌పై కన్నేసింది. చాలా మంది కెప్టెన్సీ గురించి మాట్లాడుతున్నారు. అక్కని నేను మాత్రం ఆ విషయంపై స్పందించను. భారీ మొత్తం వెచ్చించి హార్దిక్ పాండ్యాను కొనుగోలు చేయడం చూస్తే.. టైటిల్ కోసం ముంబై ఎంతటి కసితో ఉందో అర్థమవుతోంది. ఒకవేళ హార్దిక్ బదులు రషీద్ ఖాన్‌ను తీసుకుంటే.. ఎవరూ ఇంతలా చర్చించరు' అని అన్నాడు.హార్దిక్ పాండ్యా తన ఐపీఎల్ కెరీర్‌ను ముంబై ఇండియన్స్‌తో ప్రారంభించాడు. 2015లో ముంబై తరఫున ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేసి.. మంచి ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు. ముంబై తరఫున 7 సీజన్లు ఆడిన హార్దిక్.. 2022 వేలంలో కొత్త ఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లాడు. తన అద్భుత సారథ్యంతో గుజరాత్ జట్టుకు తొలి ప్రయత్నంలోనే టైటిల్ అందించాడు. 2023లో రన్నరప్‌గా నిలిపాడు. ఐపీఎల్ 2024కు ముందు ముంబై జట్టులోకి తిరిగి వచ్చాడు. రోహిత్ శర్మ స్థానంలో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఈ సీజన్‌లో ముంబైకి కప్ అందించాలని హార్దిక్ చూస్తున్నాడు. ఐపీఎల్ 2024లో ముంబై తన తొలి మ్యాచ్‌లో మార్చి 23న గుజరాత్‌తోనే తలపడనుంది.

# బెంగళూరు అభిమానుల ప్రేమను ఫీల్ అయ్యాం



ఇటీవల అటు ఆర్సిబి అన్ బాక్స్ ఈవెంట్ నిర్వహించగా.. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో టైటిల్ గెలిచిన ఆర్సిబి ఉమెన్స్ జట్టుకి ఘన స్వాగతం పలికింది మెన్స్ టీం. అయితే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో టైటిల్ గెలిచిన ఆర్సిబి ఇక ఈసారి ఐపీఎల్ లో కూడా ఇది రిపీట్ చేస్తుందని అందరూ అనుకుంటున్నారు. కాగా ఇటీవల ఆర్సిబి అన్ బాక్స్ ఈవెంట్ లో మాట్లాడిన విరాట్ కోహ్లీ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కప్ గెలిచినప్పుడు మేము మ్యాచ్ చూస్తూనే ఉన్నాం. అప్పుడు బెంగళూరు అభిమానుల ప్రేమను ఫీల్ అయ్యాం. 11 మంది మాత్రమే కాదు బెంగుళూరు మొత్తం కప్పు గెలిచింది అన్నట్లుగా అందరూ సంబరాలు చేసుకున్నారు. ఇక ఇప్పుడు ఈ సంబరాలను డబుల్ చేసేందుకు మేము సిద్ధమవుతున్నాం అటు విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు.గత పదహారేళ్ళలో తాము ఎప్పుడూ ఇక్కడికి వచ్చిన టైటిల్ గెలవాలని దృఢ సంకల్పంతోనే బరిలోకి దిగాం. అందుకోసం ప్రతిసారి కూడా శాయ శక్తుల కృషి చేస్తూనే ఉన్నాం అంటూ కోహ్లీ తెలిపాడు. ఐపీఎల్ టైటిల్ తొలిసారి గెలిచిన ఆర్సిబి జట్టులో ఉండాలన్నది తన కోరిక. అభిమానులు ఫ్రాంచైజీ అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేను. టైటిల్ గెలిచి వీరి రుణాన్ని తీర్చుకుంటా అంటూ విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు.



# జర్నలిస్టులను ప్రోత్సహించడం గర్వించదగ్గ విషయం

**జహీరుద్దీన్ అలీఖాన్ స్మారక పురస్కారాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్, మార్చి 21 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) ఆధ్వర్యంలో జహీరుద్దీన్ అలీఖాన్ స్మారక పురస్కారాలు అందించడం గర్వించదగ్గ విషయమని రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రజలను కదిలించే మానవీయ కథనాలు అందించి రాష్ట్రస్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలో జహీరుద్దీన్ అలీఖాన్ స్మారక రాష్ట్రస్థాయి పురస్కారం 2023-24 పోస్టర్‌ను గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. సోషల్ మీడియాలో కల్పిత సమాచారాలు, వదంతులు వ్యాపిస్తున్న తరుణంలో తెలంగాణలోని తెలుగు, ఉర్దూ ప్రింట్ మీడియా జర్నలిస్టులను ప్రోత్సహించడం అవసరమేనని చెప్పారు. భారీ నగదు బహుమతి ప్రకటించిన టీయూజేఎస్ కార్యక్రమాలకు తమవంతు సహకారం కూడా అందిస్తామన్నారు. పాత్రికేయుల ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు ఇలాంటి పురస్కారాలు ఎంతగానో దోహదపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని టీయూజేఎస్ అధ్యక్షులు ఎంఎం రహమాన్, సంఘం ప్రధాన సలహాదారులు ఎండి మునీర్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖదీర్, గోపి, సుభాన్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



# గరిబోళ్ల పెండ్లిళ్లకు ఉప్పల ఫౌండేషన్ అండ



- ఇద్దరు అనాద అమ్మాయిలకు, ఇద్దరు వికలాంగుల కూతుళ్ల వివాహానికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

గరీబోళ్ల కూతుర్ల వివాహాలకు ఉప్పల ఫౌండేషన్ అండగా నిలుస్తోంది. ఇద్దరు అనాథ అమ్మాయిలకు, ఇద్దరు వికలాంగుల వివాహాలకు ఉప్పల ఫౌండేషన్ చేయూతనందించింది. హైదరాబాద్ లోని సికింద్రాబాద్ నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి రుచికా పెళ్లికి, నల్లగొండ జిల్లా అంతంపేటకు చెందిన మల్లేశ్వరికి, హైదరాబాద్, నాగోల్ బండ్లగూడకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి శ్రావణి పెళ్లి కోసం, వరంగల్, జనగాంకు మౌనిక వివాహం కోసం గురువారం చేయూత అందించారు. హైదరాబాద్ నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త నివాసానికి వచ్చి కలిసిన సందర్భంగా వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి తెలుసుకొని, వారికి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా మంగళసూత్రం, మెట్టెలు,చీర, గాజులు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా టూరిజం పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో..గత 26 సంవత్సరాలు గా నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయిల పెళ్లిళ్లకు మంగళసూత్రం,మెట్టెలు,చీరె, గాజులు విరాళంగా ఇస్తున్నామన్నారు. ఈ విరాళం ఒక్క పేద ఆర్యవైశ్యులకు మాత్రమే కాకుండా అన్ని కులాలకు చెందిన వారికి,అన్ని ప్రాంతాల నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డ ల పెళ్లి కోసం పుస్తె, మెట్టెలు, చీర, గాజులు సహాయం చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో.. నలుగురు పెళ్లి కూతుర్లు, వారి కుటుంబ సభ్యులు, మరియు కోటగిరి చంద్ర శేఖర్, సునీత, యాదయ్య, స్వరూప, మల్లేష్, వెంకటేష్, మరియు చంద్రశేఖర్ గుప్తా జర్నలిస్ట్, ఎం శంకర్ గుప్తా, చంద్రశేఖర రావు,మల్లేష్ ఉన్నారు.

# అనుమానాస్పద లావాదేవీలను బ్యాంకర్లు గుర్తించాలి

- లక్ష రూపాయలకు పైగా లావాదేవీలు జరిగితే కచ్చితంగా వివరాలు తెలియజేయాలి
- జిల్లాలో ఏటీఎంలో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటీ వ్యాన్‌లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక




**ఇబ్రహీంపట్నం, మార్చ్21(జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 16న వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని, జూన్ 6వ తేదీ వరకు ఇది అమలులో ఉంటుందని, అనుమానాస్పద లావాదేవీలను బ్యాంకర్లు గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక జిల్లా స్థాయి బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష రూపాయలకు పైగా డబ్బుల లావాదేవీలు జరిపితే ఖచ్చితంగా వివరాలు తెలియజేయాలని అన్నారు. జిల్లాలో ఏటీఎంల్లో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటీ వ్యాన్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఏజెన్సీలు పెద్ద మొత్తంలో డబ్బులు తరలించాలంటే తెలంగాణ సీఈఓ నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలని అన్నారు. లాకర్స్ లో గోల్డ్ ను పర్యవేక్షించి, క్యాష్ జనరేట్ చేయడానికి క్యూఆర్ కోడ్ ను ఉపయోగించాలని, వెహికిల్ నంబర్ లను తనిఖీ చేయాలని వివరించారు. అలాగే ప్రతి రోజూ క్యాష్ డిపాజిట్ వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థి ఎన్నికల ఖర్చుల వివరులు కొత్త ఖాతాను తెరవలసీ ఉంటుందని సూచించారు. ఎన్నికలలో విధులు నిర్వహించుటకు బ్యాంకులలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు ఎపిక్ కార్డు వివరాలతో పూర్తి సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఎల్డీఎం కుసుమ, వివిధ బబ్యాంక్లు ప్రతినిధులు, ఎలక్షన్ సూపర్డెంట్ సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎంఐఎస్ పోర్టల్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి అవగాహన ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మర్చి 21 (జనంసాక్షి) :** హెచ్ఐవి సూచికలకు సంబంధించిన కచ్చితమైన డేటా సేకరణ, రిపోర్టింగ్‌లో స్థిరత్వం కోసం ఈ శిక్షణ నిర్వహిస్తున్నామని డిఎంహెచ్ ఓ డాక్టర్ టి.రఘునాథ్ స్వామి తెలిపారు. హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ లో హెచ్ ఐ వి సూచికల గురించి సమగ్ర పరిజ్ఞానంతో రిపోర్టింగ్ సూపర్‌వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లందరికీ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ ఎమ్ ఐ ఎస్ పోర్టల్, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌లో ప్రత్యేకించి హెచ్ఐవి సంబంధిత డేటాను ట్రాక్ చేయడం నిర్వహించడంలో దాని ప్రాముఖ్యత గురించి స్పష్టమైన అవగాహన కల్పించారు..మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తూ..హెచ్ ఐ వి సంబంధిత డేటాను హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో ఖచ్చితంగా సమర్థవంతంగా నమోదు చేయడంలో సిబ్బంది అందరూ నైపుణ్యం కలిగి ఉంటారు. హెచ్ఎంఐఎస్ పోర్టల్ ద్వారా రూపొందించబడిన డేటాను వివరించడంలో శిక్షణా సెషన్‌లు పరీక్షల సంఖ్య, పాజిటివిటీ రేటు, సిడి4, కౌంట్ టెస్టింగ్, ఆర్ట్ (యాంటీరెట్రోవైరల్ థెరపీ) ఇనిషియేషన్ రేట్ , వైరల్ లోడ్ టెస్టింగ్, టీబీ (ట్యూబర్క్యులోసిస్ ) స్క్రీనింగ్ మధ్య తో జీవిస్తున్న వ్యక్తులు, తల్లి నుండి బిడ్డకు సంక్రమించే నివారణ సేవలు, సెషన్ ల్యాబ్ టెక్నీషియన్లు, రిపోర్టింగ్ సూపర్‌వైజర్లు మరియు హెచ్ఐవి సంబంధిత డేటాను సమర్థవంతంగా నిర్వహించడంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తద్వారా జిల్లాలో మెరుగైన హెచ్ఐవి నివారణ, చికిత్స సంరక్షణ సేవలకు దోహదపడతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదారుక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోయం బాపూరావుకు బుజ్జగింపులు

- నామినేటెడ్ పదవిపై ఆశలు

**ఆదిలాబాద్, మార్చి 21 (జనంసాక్షి) :** ఆదిలాబాద్ ఎంపీ, బీజేపీ నేత సోయం బాబురావుకు జాతీయ స్థాయిలో నామినేటెడ్ పోస్ట్ ను బీజేపీ హైకమాండ్ ఆఫర్ చేసినట్లు తెలిసింది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ సీటును బాబురావుకు కాకుండ బీజేపీలో చేరిన నగేశ్ కు ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో సోయం తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరే ప్రయత్నాలు చేసినట్లుగా వార్తలు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ లోకి వెళ్లకుండా ఎంపీ సోయంను బీజేపీ పెద్దలు బుజ్జగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నామినేటెడ్ పోస్ట్ ను ఆఫర్ చేశారు. త్వరలోనే కిషన్ రెడ్డి తో కలిసి ఢిల్లీకి బాబు రావు వెళ్లనున్నారు. బీజేపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డ , నేషనల్ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ బీఎల్ సంతోష్ లను సోయం బాబు రావుకు కల్పిస్తానని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి నగేశ్ కు సహకరించాలని బీజేపీ పెద్దలు సూచించారు. దీంతో పార్టీ మారే ఆలోచనను సోయం విరమించుకున్నట్లు తెలుస్తోంది.



# బెల్టుషాపులపై దాడులు

- అక్రమంగా అమ్ముతున్న మద్యం సీసాలు స్వాధీనం

**హైదరాబాద్, మార్చి21 (జనంసాక్షి) :** ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో బెల్ట్ షాపులపై ఎస్‌ఓటీ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేపట్టారు. 8 పీఎస్‌ల పరిధిల్లో రూ.7.47 లక్షల విలువైన 796 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఎనిమిది మద్యం షాపులపై పోలీసులు దాడి చేశారు. లైసెన్స్ లేకుండా అధిక ధరలకు లిక్కర్ అమ్ముతున్నారు. లైసెన్స్ ఉన్న షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని అధికారులు తెలిపారు. షాపులపై కేసులు నమోదు చేశారు.

# అడవులతోనే మానవ మనుగడ

- వాటిని కాపాడుకోవాలి: మంత్రి సురేఖ



**హైదరాబాద్, మార్చి 21 (జనంసాక్షి) :** అడవులను సంరక్షించుకునే దిశగా అడుగులు వేయాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. అడవులు తగ్గి పర్యావణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతున్నామని చెప్పారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మంత్రి స్పందించారు. తెలంగాణలో 24.05 శాతం ఉన్న అడవుల విస్తీర్ణాన్ని జాతీయ అటవీ విధానం ప్రకారం 33 శాతానికి పెంచే దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రకృతి మాత్రమే శాశ్వతమైనదనే సత్యాన్ని గుర్తిస్తే బాగుంటుందని మంత్రి అన్నారు. మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేలా ఉద్యమించాలని కోరారు. ప్రకృతిని సంరక్షిస్తూ, ప్రకృతితో మమేకమై జీవించడమే అర్థవంతమైన జీవితమని తెలిపారు. అడవులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని చెప్పారు. 'అడవులు, ఆవిష్కరణలు : మెరుగైన ప్రపంచం కోసం కొత్త పరిష్కారాలు' థీమ్ తో ప్రపంచవ్యాప్తంగా అటవీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని మంత్రి సురేఖ తెలిపారు.

# ఓట్లడిగే బిజెపి నేతలను నిలదీయండి

- 15 లక్షలు ఖాతాల్లో ఎందుకు పడలేదో అడగండి
- రెండుకోట్ల ఉద్యోగాలపై నిలదీయాల్సిందే
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచన



**జగిత్యాల, మార్చి21 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ డబుల్ డిజిట్ ఎంపీ సీట్లు గెలవబోతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని అన్నారు. అయితే తమ తప్పులు కప్పి పుచ్చుకునేందుకు బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తలచుకుంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో నేతలు ఎవరూ ఉండరని అన్నారు. ఓట్లడగానికి వచ్చిన బిజెపి నేతలను ఉద్యోగాల గురించి నిలదీయాలన్నారు. అలాగే రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయో అడగాలన్నారు. అలాగే కాతాల్లో 15 లక్షల సంగతి ఏమైందో చెప్పాలని అన్నారు. 15 లక్షలు ఖాతాల్లో పడితే బిజెపికి, పడనివారు కాంగ్రెస్‌కు ఓటేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి రమ్మని తాము ఎవరిని అడగటం లేదని.. స్వచ్ఛందంగా నేతలే తమ పార్టీలో చేరుతామని వస్తున్నారని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొంతమంది నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి చర్యలకు పాల్పడదని.. అధికారం ఎక్కడ కోల్పోతామని కేసీఆర్ భయపడి ఇష్టారీతీగా ఫోన్లను ట్యాప్ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ మీద తాము కక్ష పూరితంగా కేసులు పెట్టలేదన్నారు. జలాశయాల్లో నీరు లేకపోవడం, పంటలు ఎండిపోయిన ఫొటోలు, వీడియోలను చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తమ ప్రభుత్వం ఏర్పడింది డిసెంబర్‌లోనని.. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు గుర్తించి సమస్యలు లేకుండా ప్రబుత్వం చూస్తున్నదని అన్నారు. కానీ కేసీఆర్ చేయాల్సిన పనులు చేయకుండా బాధ్యత విస్మరించి తమపై రాళ్లేయడం తగదన్నారు. కాళేశ్వరం ఫలితం ఎవరికి దక్కిందో అందరికీ తెలిసిందేనని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్కసీటు గెలిస్తే గొప్పని చెప్పారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని... అన్నారు. తాము చెప్పిందే చేస్తున్నామని.. గత పాలకుల అవినీతి మీద పోరాడుతున్నామన్నారు. కేసీఆర్ వల్ల దెబ్బతిన్న వ్యవస్థను ప్రభుత్వం దారిలో పెడుతున్నదని చెప్పారు. 5 ఎకరాలకు రైతుబంధు ఇస్తామని మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పామని.. చెప్పినట్లే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని అన్నారు. రాళ్లురప్పలు, కొండలు గుట్టలకు రైతుబంధు రాదన్నారు.



# చర్చలు సఫలం...

- సమ్మె విరమణ
- కార్మిక హక్కులు ఏఐటీయూసీతోనే సాధ్యం

(ప్రత్యేక ప్రతినిధి - జనం సాక్షి)

గురువారం సింగరేణి కాలరీస్ కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ మరియు ,మందమర్రి ఏరియా కోల్ ట్రాన్స్పోర్ట్ యాజమాన్యం వారికి మందమర్రిలో చర్చలు జరిగాయి ఈ చర్చలు సఫలం కావడంతో సమ్మెను విరమిస్తున్నట్టు ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షులు బోగే ఉపేందర్,ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి పౌలు తెలిపారు. ఈ చర్చలలో సింగరేణి యాజమాన్యం తరపున మందమర్రి ఎస్ ఓ టూ జిఎమ్ రాజేశ్వర్ రెడ్డి ,ప్రాజెక్టు ఆఫీసర్లు రమేష్ ,గోవిందరావు మరియు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవిలు పాల్గొన్నారు. కోల్ ట్రాన్స్పోర్ట్ యాజమాన్యం తరుపున ప్రవీణ్ రావు , శ్రీనివాసు గౌడ్ ,జనార్ధన్, లింగయ్య ,సాగర్ లు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105